


సీఎం చంద్రబాబునాయుడుపై
సోషల్ మీడియా వేదికగా వైసీపీ వ్యూహకర్త ప్రశాంతకిశోర్
దుష్ప్రచారంపై టీడీపీ నేతల నిరసన...వార్త మెయిన్ ఎడిషన్ 14లో..

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY




విశాఖ సిటీ

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16

అక్రమార్జనలో రత్నం

- చేతికి మట్టి అంటకుండా లంచాలు
- అనుకున్నంత ఇవ్వకపోతే పనిచేయడు
- స్టాంపు వెండర్ సత్యనారాయణే బినామీ
- ఏ పనైనా మినిమం రూ.30 వేలు
- ఇదీ జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్ తీరు



బదిలీలకు రంగం సిద్ధం • కమిషనర్‌కు లేఖ రాసిన ఉన్నతాధికారులు

రిజిస్ట్రేషన్‌కు లంచాలు ఇవ్వొద్దు



డాక్యుమెంట్ రైటర్‌కు రూ.500 చాలు

అంతకుమించి అడిగితే ఫిర్యాదు చేయండి

ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్

-వార్త 11వ పేజీలో..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జాయింట్ -1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్ మామూలోడు కాదు.. మాయగాడు. చేతికి మట్టి అంటకుండా అవతల పార్టీ నుంచి ఎంత లాగాలో అంతా లాగేస్తాడు. తను అనుకున్న మొత్తం ఇచ్చేవరకు ఏ పనీ చేయడు. తన పరిధిలో ఎలాంటి పనైనా రూ.30వేలకు తక్కువైతే తీసుకోడు. ఇది మినిమం లంచం. అది కూడా తన వాటా మాత్రమే. సిబ్బందికి మళ్లీ ఇవ్వాలంటాడు. ఫ్లాట్లు, భూముల రిజిస్ట్రేషన్లు అయితే వాటి విలువ మీద కచ్చితంగా 1శాతం లంచం కింద ఇవ్వాల్సిందే. ఈ డబ్బులు వసూలు చేయడానికి స్టాంపు వెండర్ టి.ఎన్.సత్యనారాయణను బినామీగా ...మిగతా 6వ పేజీలో



జాయింట్-1 సబ్ రిజిస్ట్రార్ రత్నకుమార్

స్టాంప్ వెండర్ (రత్నకుమార్ బినామీ) సత్యనారాయణ

పల్లె నిద్ర

వారంలో ఒక రోజు గ్రామాల్లో రాత్రి బస

- పథకాల అమలు తీరుపై పరిశీలన
- ఆకస్మికంగానే గ్రామ సందర్శన
- ఫిర్యాదుల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్
- సీఎం దత్తత పంచాయతీ పెదలబుడులో చురుగ్గా అభివృద్ధి పనులు
- కొత్త సిలిండర్ల కొరతతో 'దీపం' జాప్యం
- సిట్ జాబితాలో ఉన్న రెవెన్యూ ఉద్యోగులకు త్వరలో నోటీసులు


జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

-వార్త 3వ పేజీలో..



ఆ మూడు శాఖల..లోగుట్టుపై

సిట్ ఆరా!



రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూసర్వే శాఖలపై ప్రత్యేక దృష్టి

వివరాల సేకరణలో దర్యాప్తు బృందాలు

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

విశాఖ భూ కుంభకోణంలో సిట్ అక్రమాల గుట్టు రట్టు అవుతున్నది. ప్రధానంగా భూ సంబంధిత వ్యవహారాలతో లింకులు ఉన్న రెవెన్యూ, భూ సర్వే విభాగం, భూముల రిజిస్ట్రేషన్ల శాఖలపై 'సిట్' దృష్టి కేంద్రీకరించింది. ఈ మూడు శాఖల మధ్య సమన్వయం లోపం కారణంగా జిల్లాలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు భూమాయగాళ్ల కధంబ హస్తాల్లోకి చేరాయని 'సిట్' ప్రాథమిక అంచనాకు వచ్చింది.

ప్రభుత్వ భూముల రక్షణలో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ, భూసర్వే శాఖల ఉద్యోగుల వ్యవహారం, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనే కుంటిసాకుతో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లకు తలాడించిన ఆ శాఖలోని కొందరు ...మిగతా 14వ పేజీలో

రకమోడిన రహదారి

అనకాపల్లి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్న ఆటోలు • అక్కడికక్కడే ఒక యువకుని దుర్మరణం

- కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి
- ఏడుగురికి తీవ్ర గాయాలు..నుజ్జునుజ్జయిన ఆటోలు
- మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమంటున్న ప్రత్యక్ష సాక్షులు

-వార్త 14లో..





మృతులు సత్యనారాయణ, స్వరాజ్యలక్ష్మి (ఫైల్ ఫొటో)



ఘటనా స్థలి..



గంభీరం..వెలవెల

- నీరు లేక పంపింగ్ నిలిపివేత
- ఆయకట్టుకు నీరు విడుదల అనుమానమే!
- ఆందోళన చెందుతున్న అధికారులు

-వార్త 11వ పేజీలో..

విశాఖ-రాయపూర్ పాసింజర్ పునరుద్ధరణ

నేటి నుంచి అందుబాటులోకి..

విశాఖపట్నం: ఒడిశాలో గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిన రైల్వే వంతెన పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో రద్దు చేసిన విశాఖ-రాయపూర్-విశాఖ పాసింజర్ సర్వీసులను (58528/58527) తిరిగి పట్టాలెక్కించారు. 58528 నంబరుతో నడిచే విశాఖ-రాయపూర్ పాసింజర్ గురువారం నుంచి, 58527 నంబరుతో నడిచే రాయపూర్-విశాఖ పాసింజర్ శుక్రవారం నుంచి రాకపోకలు సాగిస్తాయని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహననావు తెలిపారు. కొన్ని రైళ్ల రద్దు, దారి మళ్లింపు, గమ్యం కుదింపు ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

రద్దయిన రైళ్లు..

దుర్గ్-విశాఖ-దుర్గ్ (58529/58530), సంబల్‌పూర్-కోరాపుట్-సంబల్‌పూర్ ((58301/58302), రూర్‌కేలా-కోరాపుట్-రూర్‌కేలా (18107/18108), దుర్గ్-జగదల్‌పూర్-దుర్గ్ (18211/18212) పాసింజర్ రైళ్లను ఆగస్టు 31వ తేదీ వరకు రద్దు చేశారు.

దారి మళ్లింపు రైళ్లు..

హటియా-యశ్వంతపూర్-హటియా (12835/12836), అసన్సోల్-చెన్నై-అసన్సోల్ (12376/12375), టాటా-యశ్వంత్‌పూర్-టాటా (12889/12890), హటియా-యశ్వంత్‌పూర్-హటియా (18637/18638), హటియా-ఎర్నాకులం-హటియా (22837/22838), టాటా-యశ్వంత్‌పూర్-టాటా (18111/18112) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31వ తేదీ వరకు వయా బిలాస్‌పూర్, రాయపూర్, నాగపూర్, బల్లార్ష మీదుగా మళ్లించారు. కాగా బిలాస్‌పూర్-తిరుపతి-బిలాస్‌పూర్ (17481/17482) ఎక్స్‌ప్రెస్‌ను వయా రాయపూర్, గోండియా, బల్లార్ష, విజయవాడ మీదుగా మళ్లింపు మార్గంలో నడిపిస్తున్నారు.

ముగిసిన క్రీడా అకాడమీ ప్రవేశ ఎంపికలు



ఆర్చరీ ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు

విశాఖపట్నం (స్పోర్ట్సు): స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) విశాఖలో రెండు రోజులుపాటు నిర్వహించిన అర్చరీ, బాక్సింగ్, రైఫిల్ షూటింగ్, జూడో అకాడమీ ప్రవేశ ఎంపికలు గురువారం ముగిశాయి. విశాఖలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఏర్పాటు చేయనున్న అర్చరీ, షూటింగ్ అకాడమీలతోపాటు అనంతపురంలో ఏర్పాటు చేస్తున్న బాక్సింగ్, జూడో క్రీడా అకాడమీల ప్రవేశాలకు సంబంధించి శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీ రమణ పర్యవేక్షణలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపికల్లో క్రీడాకారులు వివిధ అంశాల్లో ప్రతిభను ప్రదర్శించారు. గురువారం స్వర్ణభారతి స్టేడియంలో బాక్సింగ్, వైఎంసీఏలో జూడో, పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్లో అర్చరీ, రైఫిల్ షూటింగ్ క్రీడాంశాల నైపుణ్య పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు ఒలింపియన్ ఎంవీ మాణిక్యాలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్, అంతర్జాతీయ అర్చర్ నవీన్‌కుమార్, అంతర్జాతీయ బాక్సర్ ఎన్.ఉష, రాష్ట్ర అర్చరీ సంఘం కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, రాష్ట్ర బాక్సింగ్ సంఘం కార్యదర్శి జీవీ రవిరాజుతోపాటు క్రీడా సంఘాల ప్రతినిధులు, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కోచ్‌లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ఆశీల్‌మెట్ట: జీవీఎంసీ పరిధిలో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతంగా దోమల నియంత్రణ చర్యలు చేపట్టినట్టు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎ.హేమంత్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని 845 దోమల ల్వారా ప్రాంతాలను గుర్తించి వాటిని నాశనం చేశామన్నారు. నీరు నిల్వ ఉన్న 26 ప్రాంతాల్లోని కాలువలల్లో దోమల స్ప్రిక్లింగ్ చేశామన్నారు. మలేరియా, డెంగీ జ్వరపీడితుల గృహాలు, వారి చుట్టుపక్కల 541 గృహాల్లో స్ప్రేయింగ్ చేశామన్నారు. 39.5 మీటర్ల పరిధిలో చైతన్యనగర్, ఎంవీపీ సెక్టార్-9 ఫిషర్‌మన్ కాలనీ, అల్లిపురం, మసీదు ఏరియా తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ చేశామని హేమంత్ తెలిపారు. 5480 కరపత్రాలు పంపిణీ చేశామని, 1236 డోర్ స్టిక్కర్లు అతికించామని వివరించారు.

లుక్ అదుర్స్

ఆధునిక యువతికి అధునాతన జాకెట్లు



తరుణి

వినూత్న డిజైన్లు రూపొందిస్తున్న లేడీస్ టైలర్లు

ఖరీదెంతైనా వెనుకాడని మహిళలు









(భీమునిపట్నం-రూరల్)

చీర అందం రెట్టింపు అవ్వాలంటే బ్లౌజ్ డిజైన్ ఆకర్షణీయంగా ఉండాలి. అందుకే అతివలు ఆధునిక డిజైన్ల వైపే మొగ్గు చూపిస్తున్నారు. రౌండ్ నెక్, లో నెక్, బోట్ నెక్, స్క్వేర్ నెక్.. ఇలా వివిధ మోడళ్లను ఎంపిక చేసుకుంటున్నారు. వీటిని కుట్టించుకోవడానికి ఎంత ధర చెల్లించడానికైనా వెనుకాడడం లేదు. వినూత్న రీతిలో జాకెట్‌ను కుట్టడానికే రూ.రెండు వేలు చార్జి చేస్తున్న లేడీస్ టైలర్లు ఎంతోమంది ఉన్నారు. మహిళల్లో ఈ ఆసక్తి కారణంగా ఎంతోమంది లేడీస్ టైలరింగ్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఎక్కువ ఆదాయాన్ని సంపాదిస్తూ ఉపాధి పొందుతున్నారు.

2 గంటల సమయం

సాధారణంగా బ్లౌజ్ కుట్టడానికి రెండు గంటల సమయం పడుతుంది. వివిధ రకాల డిజైన్లను అమర్చి ఆధునిక జాకెట్ కుట్టడానికి వారం పది రోజులు పడుతుంది.

విభిన్న రకాలు..

- మెడ వెనుకవైపు రకరకాల డిజైన్లతో రూపొందించే బ్లౌజుల పట్ల ఎక్కువ మంది మహిళలు మొగ్గు చూపిస్తున్నారు. దీనిని వెనుక డిజైన్ జాకెట్‌గా పిలుస్తారు.
- నడుం వెనుక భాగంలో తాళ్లతో బిగించినట్టుండే జాకెట్‌ను లేస్ జాకెట్‌గా పిలుస్తారు.
- జలతారు, ఇతర ముఖమల్ వస్త్రాన్ని కత్తిరించి జాకెట్లకు చేతులు తదితర భాగాల్లో అతికించి రూపొందిస్తే రుబియా ఫేషన్ జాకెట్లుగా పిలుస్తారు.
- జాకెట్లకు చిన్నచిన్న అద్దాలు అమర్చి ప్రత్యేక డిజైన్లతో తయారుచేస్తే మినీ మిర్రర్ బ్లౌజెస్ అని అంటారు.
- ఖరీదైన జాకెట్లకు రెండు మూడు రకాల విధానాలను అమలు చేసి కుడతారు. అవే ఫ్యాషన్ డిజైనర్ జాకెట్లు.



ఒక బ్లౌజ్‌కు 10 మంది

ఖరీదైన జాకెట్లు కుట్టడానికి ఒక్కరే పనిచేయడం కుదరదు. కటింగ్ మాస్టర్ కటింగ్ చేసి అందిస్తే మహిళలు అతికిస్తారు. ఒక జాకెట్ కోసం కనీసం పది..పదిహేను రంగుల దారాలు ఉపయోగిస్తారు. చేతులు అతికించడం ఒకరు, కఫ్స్ డిజైన్లు మరొకరు చేస్తారు. వెనుకవైపు ఉన్న డిజైన్లను వేరొకరు చేస్తుంటారు. వెనుకవైపు పూసలు, ఇతర ముఖమల్ మరికొందరు అందిస్తారు. గుండీలు, కాజాలు వంటివి మరికొందరు చేస్తారు. కనీసం నలుగురైదుగురు కలిసి పనిచేస్తే ఖరీదైన జాకెట్ తయారవుతుంది. ప్రస్తుతం ఖరీదైన జాకెట్ల వినియోగం పెరగడం వల్ల చాలామంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. కాస్త పెట్టుబడి పెట్టగలిగితే మంచి సెంటర్‌లో షాప్ ఏర్పాటు చేయగలిగినవారికి ఆదాయం బాగానే వస్తుంది. అలాగే.. రోజుకు గంటా, రెండు గంటలు పని చేసే మహిళలు కూడా ఉపాధి పొందుతున్నారు. ఈ జాకెట్లకు అవసరమైన గుండీలు, దారాలు, డిజైనింగ్ సామగ్రి విక్రయాల ద్వారా మరికొంతమంది ఉపాధి పొందుతున్నారు.



పెరిగిన లేడీస్ టైలర్లు

నగరంలోని ఎంవీపీ కాలనీ, టీపీటీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార వంటి ప్రాంతాల్లో 20 మంది వరకు ఫ్యాషన్ డిజైన్డ్ జాకెట్లు కుడుతూ ఉపాధి పొందుతున్నారు. ఒక్కో షాపు వల్ల కనీసం పది మంది వరకు ఆదాయం పొందుతున్నారు. జిల్లాలో అనకాపల్లి, చోడవరం ఎలమంచిలి, భీమిలి, తగరపువలస, పెందుర్తి వంటి ప్రాంతాలలో కూడా ఎంతోమంది వివిధ రకాల ఆధునిక జాకెట్లును కుడుతూ ఉపాధి పొందుతున్నారు.

ఉపాధి పొందుతున్నాం



ఆధునిక పద్ధతిలో జాకెట్లు కుట్టడం ద్వారా చాలామంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. రకరకాల డిజైన్ జాకెట్టు ధరించడానికి మహిళలు ఉత్సాహం చూపిస్తున్నారు. భీమిలి, తగరపువలస, మధురవాడ ప్రాంతాల్లో కూడా చాలామంది జాకెట్లు కుట్టించుకోవడానికి ముందుకు వస్తున్నారు.

పెంటపల్లి శ్రీదేవి, భీమిలి

ఆధునిక జాకెట్లపై ఆసక్తి



ఆధునిక డిజైన్ల జాకెట్లు కుట్టించుకోడానికి యువతులు చాలామంది ముందుకు వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంతోమంది అనుబంధ పనులు చేసి ఉపాధి పొందుతున్నారు. ప్రభుత్వపరంగా రుణసహాయాన్ని అందించాలి. **బంక దుర్గ, దుక్కవానిపాలెం**

ధరలు ఎక్కువైనా ఓకే..



చీర ఖరీదు కంటే జాకెట్టు ధర ఎక్కువ అవుతున్నా చాలామంది వెనుకాడడం లేదు. జాకెట్టు వల్ల చీరకు అందం వస్తుందని ముందుకు వస్తున్నారు. బ్లౌజు కుటించడానికి అనేకమంది రూ.రెండు వేలు వెచ్చిస్తున్నారు. **చిన్నమ్మలు, మెట్టమీదపాలెం**

కోస్టుగార్డులో క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్



చందన ప్రసాద్‌కు ట్రోఫీని అందజేస్తున్న డీఐజీ

విశాఖపట్నం, : కోస్టుగార్డు ఆధ్వర్యంలో గురువారం క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. కోస్తాలో పలుచోట్ల వున్న కోస్టుగార్డు అధికారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 12 కిలోమీటర్ల ఈవెంట్‌లో నౌకల్లో అధికారులు పలు సాహసాలు చేపట్టారు. పోటీల్లో ప్రథముడిగా నిలిచిన చందన ప్రసాద్‌కు ట్రోఫీని డీఐజీ కైలాస్‌నేగి అందజేశారు. కాగా రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి కోస్టుగార్డు రెండురోజుల శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది. విపత్తు సమయంలో బాధితులకు సాయం అందజేయడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని అధికారులు కోరారు.

పల్లె నిద్ర

- వారంలో ఒక రోజు గ్రామాల్లో రాత్రి బస
- సిట్ జాబితాలోని రెవెన్యూ ఉద్యోగులకు త్వరలో నోటీసులు
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం,(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏదో ఒక గ్రామంలో వారంలో ఒక రోజు పల్లెనిద్ర చేసి, ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పల్లెనిద్ర కార్యక్రమం ఎక్కడ వుంటుందో ఒక్క రోజు ముందుగా కూడా ప్రకటించకుండా, ఆకస్మికంగా గ్రామాన్ని సందర్శిస్తానన్నారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో ఫిర్యాదుల పర్యవేక్షణకు ఇప్పటికే తాత్కాలిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్వహిస్తున్నామని, 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాఖలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతున్నామని పేర్కొన్నారు. కమాండ్ సెంటర్‌లో సీసీ కెమెరాల ద్వారా జిల్లాలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. సీపీ సూచనలతో ముందుగా నగర పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలకు అనుసంధానం చేసి, క్రమంగా జిల్లాలో అన్ని కార్యాలయాలకు విస్తరిస్తామని తెలిపారు.

సీఎం దత్తత గ్రామం పెదలబుడులో అన్ని రకాల పనులకు పరిపాలనా పరమైన ఆమోదం ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు కొన్ని పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్న మాట వాస్తవమేనని, ఆయా పనులు కూడా వేగవంతం చేసేందుకు గడువు నిర్దేశించామని చెప్పారు. జిల్లాలో దీపం వంటగ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేశామని, గ్యాస్ సిలిండర్లు అవసరం మేరకు లేకపోవడంతో పంపిణీ పూర్తిచేయలేకపోయామని తెలిపారు. ఒకటి, రెండు వారాల్లో జిల్లాకు అవసరమైన వంటగ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఉపాధి పనులకు సంబంధించి కన్వర్జెన్సీ నిధులు విడుదలయ్యాయని, కొన్ని మండలాల్లో కూలీలకు చెల్లింపులు జరగలేదన్నారు. నిధులు విడుదల కాగానే చెల్లింపులు జరపాలని డ్వామా అధికారులను ఆదేశించామన్నారు. గ్రామీణ గృహనిర్మాణ పనులు, అంగన్‌వాడీ, పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులకు గడువు నిర్దేశించామని పేర్కొన్నారు. జిల్లాను పర్యాటక రంగంగా మరింత గుర్తింపు తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని, అరకు, విశాఖ నగర పరిధిలోని మరిన్ని పర్యాటక స్థలాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు రూ.110 కోట్ల అంచనాలతో ఐఎల్‌ఎఫ్‌ఎస్ ద్వారా డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

సిట్ సూచనలు పరిశీలిస్తున్నాం

సిట్ విచారణలో భాగంగా గుర్తించిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రెండు వేలకు పైగా ఫిర్యాదుల విషయంలో ఎక్కువగా ప్రైవేటు వ్యక్తుల ఫిర్యాదులే ఉన్నాయన్నారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగులకు సిట్ సూచన మేరకు త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు.

ఎంతమందికి నోటీసులు ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. ఎవరికి ఏ కారణంతో నోటీసులు జారీ చేశామనే వివరాలు త్వరలోనే మీడియాకు వెల్లడిస్తామన్నారు. సిట్ విచారణ పారదర్శకంగా సాగుతున్నదని, దీంతో జిల్లాలో పరాధీనంలో వున్న ప్రభుత్వ భూములు తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణకు మంత్రి లోకేష్ హామీ

వెంకోజిపాలెం: రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ అంశంపై అసెంబ్లీ, కేబినెట్ సమావేశాల్లో చర్చించి న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని లెక్చరర్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ డి.లక్ష్మునాయుడు తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రి లోకేష్‌ను కలిసి అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు ఆర్.గోపి, ఆర్.శేషగిరి, ఎస్.అప్పలనాయుడు, పి.లలితేంద్ర, బాలమురళి తదితరులు మంత్రి లోకేష్‌ను కలిసిన వారిలో ఉన్నారు.



మంత్రి లోకేష్‌తో లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు

విద్యా సంస్థల బంద్ విజయవంతం

అక్కయ్యపాలెం : ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌వో, పీడీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతమయ్యింది. నగరంలోని కొన్ని పాఠశాల యాజమన్యాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించారు. అక్కయ్యపాలెం, శ్రీనివాసనగర్, తదితర ప్రాంతాల్లోని స్కూల్స్‌ను విద్యార్థి సంఘాల నేతలు మూసివేయించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి కె.పృధ్వీరాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి రంగాలపై ప్రభుత్వ వైఖరి మారాలన్నారు. విద్యారంగాన్ని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పడం తగదన్నారు. వసతి గృహాలో మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్-2017ను ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. దీని వల్ల అందరికీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు సంవత్సరాలైనా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు.

అత్యాచార బాధితులకు 'వన్‌స్టెప్' ఆశ్రయం

మహారాణిపేట : అత్యాచార బాధితులకు వన్‌స్టెప్ పేరుతో చికిత్సతో కూడిన ఆశ్రయం ఏర్పాటు చేయనున్నట్టు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్ తెలిపారు. ఇందుకోసం ఆస్పత్రి ప్రాంగణంలోనే 3000 చదరపు అడుగల స్థలాన్ని సేకరించామని చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన వివరాలను వెల్లడించారు. యాసిడ్ దాడులు, నిర్భయ కేసుల్లో బాధితులకు చికిత్స అందిస్తూ వారికి ఆసరా అందించే విధంగా రూ.45 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. ఆస్పత్రిలోని పాథాలజీ విభాగం ఎదురుగా ఉన్న స్థలాన్ని సేకరించి ప్రతిపాదనలు పంపినట్టు డాక్టర్ అర్జున్ వెల్లడించారు.

A.P. MAHESH CO-OPERATIVE URBAN BANK LTD.

महेश बैंक ESTD. 1978

(Multi-State Scheduled Bank)
Head Office : 5-3-989, 3rd Floor, Sherza Estate, N.S. Road, Osman Gunj, Hyderabad- 95. Ph : 23437100- 103
Web : www.apmaheshbank.com E-mail : info@apmaheshbank.com

Branch Address : Leela Plaza, 30-15-41, 1st Floor, Dabagardens, Visakhapatnam-530 020. (AP)

వేలం ప్రకటన

ఎ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం బ్రాంచి వారు స్థిరమైన ఆస్థుల వేలంలో ఋణగ్రహీతచే అందుబాటులో ఉన్న ODOS లిమిట్‌కు వ్యతిరేకంగా మెసర్స్ కె.జి.ఆర్ క్రిష్ణయ్య రిప్రజెంటెడ్ బై పార్టనర్ శ్రీ కె.జి.ఆర్.క్రిష్ణయ్య & శ్రీమతి కూర్మాన మెర్సి ద్వారా సెక్యూరిటైజేషన్ అండ్ పునర్నిర్మాణంలో ఆర్థిక అస్తులు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫర్ రికవరీ ఫర్ ద సెక్యూర్డ్ డెట్ ఆఫ్ చెల్లించవలసిన మొత్తం రూ॥ 55,73,409.50, తేది. 04-08-2017 నుండి ఖర్చులు, వడ్డీ 15% + 2% పీనల్ ఇంటరెస్ట్ మరియు ఇతర ఖర్చులు 01-08-2017 నుండి

వేలం తేది & సమయం	వేలం వివరములు వేలం వేయు స్థలం :	రిజర్వుధర	ధరావత్తు
06-10-2017 మ॥ 1.30లకు	పైన చెప్పినట్లుగా విశాఖపట్నం బ్రాంచి వద్ద	రూ॥ 96.25 లక్షలు	రూ॥ 9.60 లక్షలు

స్థిరాస్తి వివరణ :
శ్రీ కె.జి.ఆర్.కృష్ణయ్య మరియు భాగస్వాములు విశాఖపట్నం జిల్లా, డోర్ నెం. 39-25-10, మాధవధార గ్రామంవద్ద సర్వే నెం. 20/4, ప్లాట్ నెం.34, మొత్తం 345 చ॥గ॥లలో గల 100 చ॥అ॥ ఆఫీస్ బిల్డింగ్‌కి **సరిహద్దులు : ఉత్తరం :** శ్రీమతి కూర్మాన మెర్సి గారి ఆస్థి, **దక్షిణం :** గోర్ల రోడ్డు, **తూర్పు :** మూల రమణమ్మ గారి ఆస్తి, **పడమర :** 30 అడుగుల వైడ్ రోడ్డు.

వేలం నిబంధనలు మరియు షరతులు

1. ఏ.పి.మహేష్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ అనుకూలంగా తీసుకున్న నగదు/డిమాండ్ డ్రాఫ్టు/ RTGS ద్వారా పైన చెప్పిన విధంగా షెడ్యూలు చేసిన అస్థులు కొనుగోలు చేయడానికి వేలంలో పాల్గొనడానికి ఆసక్తి చూపే వ్యక్తులు డిపాజిట్ చేయవలసిన సొమ్ము (ధరావత్తు) రూ॥ 9.60 లక్షలు వేలం వేయడానికి ముందు అధీకృత అధికారి పైన పేర్కొన్న రాయితీ సొమ్మును నిక్షిప్తం చేసిన వ్యక్తులను మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులు.
2. ఆస్తి అత్యధిక ధరకు అందించే వేలంపాటకు విక్రయించబడుతుంది. ఏది ఏమైన ఎటువంటి కారణం ఇవ్వకుండానే బిడ్డు ఆమోదించకుండాలేదా అమ్మకం రద్దు చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.
3. విజయవంతమైన బిడ్డరు/కొనుగోలుదారు వేలం రోజులో 25%ని వెంటనే డిపాజిట్ చేయవలసి వుంటుంది. మిగిలిన మొత్తాన్ని అధీకృత అధికారికి 15 రోజులలోపు చెల్లించవలెను.
4. బిడ్ మొత్తంలో 25% అదే రోజు చెల్లించనట్లయితే లేదా బ్యాలెన్స్ మొత్తాన్ని 15 రోజుల్లో చెల్లించకపోయినా విజయవంతమైన వేలంపాట విక్రయ నిబంధనలకు కట్టుబడి డిపాజిట్ చేసిన మొత్తాన్ని కోల్పోతారు మరియు బ్యాంకు ఏ నోటీసు లేకుండా మళ్ళీ ఆస్థిని విక్రయించడానికి బ్యాంకుకు అధికారం కలదు.
5. ఆస్థులు తనిఖీ ఉన్న ఆసక్తి గల బిడ్డర్లు బ్యాంకు కార్యాలయం ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు వైజాగ్ బ్రాంచి మేనేజర్ నుండి అనుమతి పొందండి ఫోన్ : 0891-2752323, సెల్ : 9290101077,8121875811 ను సంప్రదించగలరు.
6. ఆస్థి అమ్మకం రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం అమలు చేయాల్సిన పత్రాలపై స్థానిక పన్నులు, విధి మరియు ఇతర చట్టపరమైన బకాయిలు మరియు స్టాంపు డ్యూటీ చెల్లించడానికి కొనుగోలుదారుడు బాధ్యత వహించాలి.
7. ఆస్థి అమ్మకం ఉంటుంది. "ఎక్కడ ఉంది అదే పరిస్థితిలో"
8. ఆస్థి అమ్మకం గురించి బ్యాంకు యొక్క నిర్ణయం అంతిమ మరియు బ్యాంకుదే తుదినిర్ణయం.
9. ఏ కారణాలు తెలపకుండా వేలం రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు బ్యాంకు అధీకృత అధికారికి హక్కు కలదు.
10. అసలు అధార్ కార్డు,పాన్‌కార్డు, (కాపీలతో పాటు) & 2 పాస్‌పోర్టు సైజ్ ఫోటో తప్పనిసరి.

సం/-
అధీకృత అధికారి
ఎ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
మల్టీ స్టేట్ షెడ్యూల్డ్ బ్యాంక్

తేది. 10-08-2017
స్థలం : హైదరాబాద్

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

భీమునిపట్నం	9440608900	పద్మనాభం	9866067849
భీమిలి రూరల్	9490300587	తగరపువలస	9440527387
ఆనందపురం	9440133294	సాగర్‌నగర్	7396085775
మధురవాడ	9440326758	సింహాచలం	9397870137
ఎండాడ	7794841122	పీఎం పాలెం	9440131379
		కొమ్మాది	9441663044

తగరపువలసలో త్వరలోనే ఆర్టీసీ డిపో నిర్మాణం

మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి

తగరపువలస: తగరపువలసలో నిలిచిపోయిన ఆర్టీసీ డిపో నిర్మాణం తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపడతామని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. తగరపువలసలో గురువారం వివిధ శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. కాంప్లెక్సు డిపో ఒకే ప్రాంగణంలో నిర్మించడానికి శంకుస్థాపన జరిగి ఏడాది అయినా రోడ్డురవాణాసంస్థ ఎండీ సాంబశివరావు బదిలీ అయిపోవడంతో ఈ నిర్మాణం పెండింగులో పడిందన్నారు. దీనిని తక్షణమే చేపట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. రానున్నకాలంలో ఈ ప్రాంతంలో పెద్ద ఆర్టీసీ డిపో అవుతుందన్నారు.మూతపడిపోయిన జూట్‌మిల్లును తెరిపించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం


కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న మంత్రి గంటా

ఆయన మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో బాలికలతో స్వచ్ఛభారత్ ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో జీవీఎంసీ కమీషనర్ హరినారాయణన్, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పల రమేష్, ఎం.వి.గురుమూర్తి మండలాధ్యక్షురాలు కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యుడు అప్పారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు

తగరపువలస పరిధిలో గురువారం రూ.1.95 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను మంత్రి చేపట్టారు. 6వవార్డులో వాలీబాల్ కోర్టు వద్ద కాల్వలకు శంకుస్థాపన చేశారు. చిట్టివలస జడ్పీ హైస్కూల్‌లో బయోటాయిలెట్లను ఆయన ప్రారంభించారు. రాములమ్మ థియేటర్ వద్ద కాల్వలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో మండల పరిషత్ జోనల్ కార్యాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం(రూరల్): చిట్టివలస సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని సబ్‌స్టేషన్ ఏఈ ఎస్‌వీ రామ్మూర్తి తెలిపారు. తాటితూరు, దాకమర్రి, నగరపాలెం, మజ్జివలస లక్ష్మీపురం, సింగనబంద, నారాయణరాజుపేట బోడమిట్లపాలెం తదితర గ్రామ పంచాయతీల పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

పెద్ద బజారు ఫీడర్ పరిధిలో

భీమునిపట్నం: పట్టణంలోని పెద్దబజారు ఫీడరులో శుక్రవారం నిర్వహణ పనులు చేపడుతున్నందున విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏపీఈపీడీసీఎల్ ఏఈఈ రుషికేష్ తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ పెద్దబజారు, గొల్లవీధి, ఎగువపేట, బోయవీధి, తోటవీధి, నేరెళ్లవలస కాలనీ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా వుండదన్నారు. కరెంట్ తీగలపై వేలాడే చెట్టు కొమ్మలు తొలగించడం, పాడైన విద్యుత్తు పరికరాలు స్థానే కొత్తవి ఏర్పాటు చేయడం, తదితర పనులు జరుగుతాయన్నారు. వినియోగదారులు గమనించి, సహకరించాని కోరారు.

పంచాయతీల్లో తడి, పొడి చెత్త సేకరణ

భీమునిపట్నం(రూరల్): పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన తడి,పొడి చెత్త సేకరణ మండలం వివిధ గ్రామ పంచాయతీలలో గురువారం నుంచి ప్రారంభించారు. చెత్త సేకరణకు మినీ ట్రాక్టర్లను గ్రామ పంచాయతీలు సమకూర్చుకున్నాయి. వీటిని పంచాయతీ విస్తరణాధికారి కుమార్ గురువారం ప్రారంభించారు. చెత్త సేకరణకు ఇంటింటికి ప్లాస్టిక్ డబ్బాలు అందించామని, చెత్తను సేకరించి గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని పంచాయతీ విస్తరణాధికారి కుమార్‌తెలిపారు. మండలంలో డంపింగ్ యార్డులను ఆరు గ్రామపంచాయతీల పరిధిలో ఏర్పాటు చేశామని తెలిపారు.

నేడు సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

సింహాచలం: శ్రావణ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారు. వ్రతాల్లో పాల్గొన దలచిన మహిళలు ముందుగా సింహగిరిపై లేదా కొండదిగువ టీటీడీ సత్రంలోని దేవస్థానం విచారణ కేంద్రాలలో దరఖాస్తులు నింపి తమ పేర్లను నమోదు చేసుకోవాలని దేవాలయ అధికారులు ప్రకటించారు. వ్రతాల్లో పాల్గొనే భక్తులకు కావలసిన పూజాసామగ్రి పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, అరటి పండ్లు, విడిపువ్వులు, పత్రి, దీపారాధనకు నూనె, వత్తులు దేవస్థానం వారే ఉచితంగా సమకూరుస్తారన్నారు. ఎటువంటి ప్రవేశ రుసుము లేదన్నారు.

అప్పన్న సన్నిధిలో వాణిజ్య పన్నుల కార్యదర్శి



సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామిని రాష్ట్ర వాణిజ్య పన్నుల విభాగం కార్యదర్శి సి.నాగమణి గురువారం ఉదయం దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అధికారులు ఆమెకు స్వామి ప్రసాదం అందించారు.

అయోమయంలో యూపీ స్కూల్ టీచర్లు

భీమునిపట్నం(రూరల్): ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోనందు వల్ల వీరు అయోమయంలో ఉన్నారు. వీరు పనిచేస్తున్న పాఠశాలల నుంచి రిలీవ్ చేశారు. కొత్త పాఠశాలల్లో వీరు కోరుకోవడానికి వీలుగా వీరికి అనుమతి ఇవ్వలేదు. వీరిని కొన్ని పాఠశాలలకు కేటాయించినా, అందుకు తగిన ఉత్తర్వులు జారీ చేయనందువల్ల గత 20 రోజులుగా వీరు అయోమయంలో ఉన్నారు.

పిల్లలు తక్కువ మంది ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతులను ఎత్తివేసి సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలకు విద్యార్థులను పంపించివేశారు. ఈ నేపథ్యంలో ప్రాథమికోన్నత పాఠశాలల్లో సైన్సు, లెక్కలు, సోషల్ సబ్జెక్టులు బోధించే స్కూల్ అసిస్టెంట్లను ఉన్నత పాఠశాలలకు కేటాయించినట్టు ప్రకటించారు. కానీ ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో వీరు ప్రాథమిక పాఠశాలలుగా మారిపోయిన తమ పాత యూపీ స్కూళ్లలోనే విధులు నిర్వహిస్తున్నారు. వీరిని సమీపంలో ఉన్న హైస్కూళ్లకు కేటాయించినప్పటికీ ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎటువంటి ఉత్తర్వులు రాకపోవడంతో వారు వీరిని చేర్చుకోలేదు. దీంతో తాము ఎక్కడ పనిచేయాలో తెలియక వీరు సతమతమవుతున్నారు. ఇటువంటి వారు భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 12మంది ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

తగరపువలస: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. చిన్న పాఠశాలల్ని మూసివేయరాదని, జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్లను పర్మినెంట్ చేయాలని, విద్యార్థుల మెస్ చార్జిలను పెంచాలని వారు నినాదాలు చేశారు. తగరపువలస పరిధిలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

పద్మనాభం: తల్లిదండ్రులు 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ మిజిల్స్ రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ కె.పద్మ సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా 1,200 మంది పిల్లలకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, రేవిడి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.సమత, పలువురు ఏఎన్‌ఎంలు, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

ఇనాం భూ సమస్య పరిష్కరించాలి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం

ఆనందపురం: మండలంలో ఉన్న ఇనాం భూ సమస్య పరిష్కరించాలని కోరుతూ గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ చెన్నా వరలక్ష్మి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరూ ఎన్నో ఏళ్లుగా రైతుల ఆదీనంలో ఉన్నప్పటికీ పాసుపుస్తకాలు లేక ఎటువంటి లావాదేవీలు చేయలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు.మండలంలోని బోని, ముకుందపురం, కుసులువాడ, శిర్లపాలెం, ముచ్చర్ల గ్రామాల్లో ఇనాం భూములు ఉన్నాయని, రైతులు రుణాలు పొందడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు సభ దృష్టికి తెచ్చారు. ఇనాం భూములకు వెంటనే సర్వే జరిపి పాసుపుస్తకాలు ఇప్పించాలని బోని సర్పంచ్ సురాల సత్యవరప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యులు బోని అప్పలనాయుడు, బీఆర్‌బీ నాయుడు అధికారులను కోరారు. ఆనందపురం పంచాయతీకి బౌండరీ నిర్ధారించాలని, శొంఠ్యాం హైస్కూల్


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, దానిని నిరోధించాలని కోరుతూ సర్పంచ్ శ్రీనాధు సుశీల, ఎంపీటీసీ సభ్యురాలు బలిరెడ్డి గోవిందమ్మ అధికారుల దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఈశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా వచ్చినందున కొన్ని సమస్యలు తమ దృష్టికి రాలేదని త్వరలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మిషాసింగ్, ఎంపీడీవో బి.అరుణశ్రీ, ఆర్ఐ ప్రసన్నకుమార్, ఈవోఆర్‌డీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి'

పద్మనాభం, ఆగస్టు 10:

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రిసోర్సు పర్సన్ ఎన్.సంతోషం పిలుపునిచ్చారు. పద్మనాభంలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఘనవ్యర్థాల నిర్వహణపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుపరచడానికి ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం రూపొందించిందన్నారు.

పంచాయతీలు చిత్తశుద్ధితో ఈకార్యక్రమాన్ని అమలు చేస్తే చాలావరకు పారిశుధ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయకుండా నిరోధించడానికి జరిమానాలు విధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్.నిర్మలాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

ఆంధ్రజ్యోతి
5
భీమునిపట్నం
విశాఖ సిటీ । శుక్రవారం 11 ఆగస్టు 2017
భీమునిపట్నం । ఆనందపురం । మధురవాడ । పద్మనాభం । తగరపువలస
సాగర్‌నగర్ । సింహాచలం । పీఎం పాలెం

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

సింహాచలం: జీవీఎంసీ 72వ వార్డుకు చెందిన సాలెపు రాజు కిందట నెల 16వ తేదీన మృతిచెందారు. మృతుడు కుటుంబానికి చంద్రన్న బీమా సహాయం కింద రూ.30వేలు మంజూరయ్యాయి. ఆ మొత్తంలో రూ.5 వేల నగదును మృతుడి భార్యకు టీడీపీ వార్డు అధ్యక్షుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు పి.వి.నరసింహం గురువారం అందజేశారు. మిగిలిన మొత్తం రూ.25వేలు ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అయినట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నేత లండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు వద్ద లోయలో పడిన ద్విచక్రవాహనం

సాగర్‌నగర్: బీచ్‌రోడ్డులో జూపార్కు దాటిన తరువాత సీతకొండ మలుపు వద్ద కల్వర్టు లోయలో ద్విచక్ర వాహనం పడి వుంది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు వాహనాన్ని ఆదుర్దాగా తిలకించడం కనిపించింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. వాహనం ఎవరిది...వాహనం నడిపిన వారు ఏమయ్యారన్న వివరాలు తెలియరాలేదు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆయిల్ మిల్స్‌లో ఆదాయ పన్ను తనిఖీలు

సింహాచలం : మహావిశాఖ 72వ వార్డు పరిధి సింహాచలంలోని బవిరిశెట్టి ఈశ్వరరావు బ్రదర్స్ ఆయిల్ మిల్, బవిరిశెట్టి భీమేశ్వరరావు ఆయిల్‌మిల్‌లో గురువారం ఆదాయ పన్ను శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం పదకొండు గంటల సమయంలో ప్రారంభమైన తనిఖీలు రాత్రి పదిగంటల వరకు కొనసాగాయి. వివరాలు తెలియరాలేదు.


ఎమ్మెల్సీ మాధవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీకి అప్పన్న చిత్రపటం అందిస్తున్న దృశ్యం

సింహాచలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నగర బీజేవైఎం నేత, సింహాచల దేవస్థానం పండితుడు పేరి శ్రావణ్ శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ నివాసంలో ఆయనను కలుసుకుని వరాహలక్ష్మీనృసింహస్వామి ప్రసాదం, స్వామి చిత్రపటం అందించారు.

వలంద కల్లాల్లో చంద్రన్న రైతు క్షేత్రం



భీమునిపట్నం(రూరల్): మండలం తాటితూరు పంచాయతీ పరిధిలో వలంద కల్లాలు ప్రాంతంలో వరిపంట పండిస్తున్న పదిహేను మంది రైతులతో చంద్రన్న రైతు క్షేత్రాన్ని వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించారు. దీనిని రాష్ట్ర రాజధానికి చెందిన వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ సుధాకర రాజు గురువారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్షేత్రాలలో నమోదైన రైతులకు మేలైన వరి విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా సరఫరా చేస్తున్నామని తెలిపారు. డివిజన్ స్థాయి వ్యవసాయశాఖ సహాయ డైరెక్టరు డాక్టర్ సి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సంధ్యా రత్నప్రభ, అధికారులు పాల్గొన్నారు.



దేవస్థానం పోటులో లడ్డూలు తయారు చేస్తున్న సిబ్బంది

భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రసాదాల తయారీ

సింహాచలం : వరుస ప్రత్యేక దినాలతో సింహగిరికి భక్తుల రద్దీ పెరగనున్న దృష్ట్యా లడ్డూ ప్రసాదాల సంఖ్యను మరింత పెంచేందుకు సింహాచల ఆలయ అధికారులు నిర్ణయించారు. 11వ తేదీ శుక్రవారం సింహగిరిపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, 12వ తేదీ రెండో శనివారం, 13వ తేదీ ఆదివారం, 14వ తేదీ సోమవారం శ్రీకృష్ణాష్టమి, 15వ తేదీ మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నందున అందరికీ లడ్డూ ప్రసాదాలు అందేవిధంగా అధిక సంఖ్యలో తయారు చేస్తున్నారు. వరుస సెలవులు ఐదురోజులు ప్రసాదాల విక్రయాలకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భక్తులు అడిగినన్ని లడ్డూలు, పులిహోర ప్రసాదాలను లేదనకుండా కౌంటర్లలో విక్రయాలు జరపాలని ఆలయ ఏఈవో ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా సిబ్బంది పనిని సర్దుబాటు చేసుకోవాలని పోటు అధికారులకు సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సాగర్‌నగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి వైసీపీ కృషిచేస్తుందని పార్టీ భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల అన్నారు. గుడ్లవానిపాలెం వైసీపీ కార్యాలయంలో ఆరోవార్డు పార్టీ అధ్యక్షుడు నొడగల రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన బూత్‌స్థాయి ప్లీనరీ సమావేశంలో ఆమె మాట్లాడారు. గడపగడపకు వైఎస్‌ఆర్‌పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి ఆరోవార్డులో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడ్ల పోలిరెడ్డి, నొడగల అప్పారావు, మాజీ వార్డు మెంబర్ ఉప్పులూరి గోపీ, శివశంకర్‌రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరం ప్రారంభం

భీమునిపట్నం: భీమిలి ది సన్ స్కూల్‌లో గురువారం తాళ్లవలస ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన మీజిల్స్ రుబెల్లా (ఎంఆర్) శిబిరాన్ని ఎంపీపీ యరబాల కృష్ణవేణి గురువారం ప్రారంభించారు. శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి, ఆరోగ్య విస్తరణాధికారి అప్పలకొండ, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.అప్పారావు, టీడీపీ మండల అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ యరబాల



ఇండియా ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

చంద్రంపాలెంలో క్రీడా పోటీలు

మధురవాడ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు రోటరాక్ట్‌క్లబ్ ఆఫ్ వైజాగ్ మెట్రో సంస్థ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో విజేతలకు తమ సంస్థ తరపున 15వ తేదీన బహుమతులు అందచేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు మనోజ్ తెలిపారు. క్రీడలు అనంతరం విద్యార్థులతో దేశభక్తి చాటేవిధంగా ఇండియా ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మనోజ్ఞ, సయీద్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను తొలగిస్తే సహించం

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు మారికవలసలో ఉన్న అపర్ణా ఆర్‌ఎంసీ కంపెనీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తే పోరాటాలు చేస్తామని సీఐటీయూ మధురవాడ జోన్ ప్రధానకార్యదర్శి అప్పలరాజు హెచ్చరించారు. కంపెనీ వద్ద యాజమాన్య వర్గాలకు గురువారం ఆందోళన చేపట్టారు. ఇతర రాష్ట్రాల కార్మికులను పనిలో పెట్టుకొని, స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తున్న యాజమాన్య వైఖరి నశించాలని సీఐటీయూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

అప్పలనాయుడుకు మంత్రి గంటా పరామర్శ



గాడు అప్పలనాయుడును పరామర్శిస్తున్న మంత్రి గంటా

భీమునిపట్నం: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన టీడీపీ సీనియర్ నేత గాడు అప్పలనాయుడుని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం పరామర్శించారు. మంత్రి గాడువీధిలో నివిస్తున్న అప్పలనాయుడు స్వగృహానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మంత్రితో పాటు టీడీపీ భీమిలి జోన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, పార్టీ నాయకులు సత్య, మైలపల్లి షణ్ముఖరావు, యరబాల అనిల్ ప్రసాద్, డెక్కన్ శ్రీనివాసరావు, సంకురుబోతు సూరిబాబు తదితరులు వున్నారు.

ఆక్రమణలు తొలగింపు



తిమ్మాపురంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని తిమ్మాపురంలో విశాఖ గ్రామీణ మండలం రెవెన్యూ అధికారులు గురువారం ఆక్రమణలు తొలగించి ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.తిమ్మాపురం సర్వేనంబరు 336లో ఒక వ్యక్తి సుమారు 400 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమించి కంచెవేశాడు. దీనిపై పలువురు తహశీల్దార్‌కు ఫిర్యాదులు చేయడంతో విశాఖ గ్రామీణ మండలం తహశీల్దార్ భాస్కర రెడ్డి ఆదేశాలు మేరకు వీఆర్‌ఓ అప్పారావు సిబ్బందితో వెళ్లి ఆక్రమణలు తొలగించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

వన్‌టౌన్: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం- మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో దేవతా వృక్షాలైన రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాటిని నాటడంతో పాటు పరిరక్షణ బాధ్యతను ఆలయ సిబ్బంది చూసుకోవాలని సూచించా మన్నారు.



బీఎస్ రెడ్డికి అవార్డు అందజేస్తున్న అతిథులు

బీఎస్ రెడ్డికి ఐబీఎం అవార్డు

అక్కయ్యపాలెం : ఇటీవల మెర్లిన్ అవార్డు పొందిన విశాఖవాసి బీఎస్ రెడ్డికి మరో అరుదైన పురస్కారం లభించింది. ఇండియన్ బ్రదర్ హుడ్ ఆఫ్ మెజీషియన్స్ (ఐబీఎం) అవార్డు ఆయనకు దక్కింది. న్యూ ఢిల్లీ పార్లమెంటు రోడ్డులో ఉన్న ఎన్‌డీఎంసీ ఆడిటోరియంలో ఈ నెల ఆరో తేదీన జరిగిన కార్యక్రమంలో న్యూ ఢిల్లీ ఛీఫ్ ప్యాటర్న్ అశోక్ కర్బందా, ప్రఖ్యాత మెజీషియన్ సామ్రాట్ శంకర్ ఈ అవార్డును బీఎస్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మ్యాజిక్ అకాడమీ ప్రతినిధులు విజయ్‌కుమార్, అన్వర్‌భాషా, సుదర్శన్ రాజ్, రవితేజ, రమణ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఎల్ఐ నగదు విడుదల

ఉక్కుటౌన్‌షిప్: సర్వీసులో ఉండగా మృతి చెందిన విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల కుటుంబాలకు గ్రూప్ సేవింగ్ లింకడ్ ఇన్సూరెన్స్ నగదును ఎల్ఐసీ విడుదల చేసిందని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, పీఎఫ్ ట్రస్టీ సభ్యులు పీవీ రమణమూర్తి, మంత్రి గోపినారాయణ తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో మృతి చెందిన కార్మికులకు సంబంధించి రూ.34,85,747ను ఎల్ఐసీ విడుదల చేసిందని తెలిపారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని గతంలో పలుమార్లు విన్నవించిన నేపథ్యంలో ఎల్ఐసీ సంస్థ నగదు విడుదల చేసిందని పేర్కొన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యునిగా గరికిన



అక్కయ్యపాలెం : నగర పరిధి 50వ వార్డు పెదగంట్యాడ మండలం గంగవరం ప్రాంతానికి చెందిన గరికిన పైడిరాజు ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బోర్డు ప్రాంతీయ అధికారి పీవీఆర్ రాజశేఖరం ఉత్తర్వులు జారీ చేశారు. పైడిరాజు ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు. తనకు పదవి లభించేందుకు కారకులైన ప్రధాని మోదీ, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబుకు పైడిరాజు ధన్యవాదాలు తెలిపారు.

రైలు టికెట్లపై పెళ్లిళ్ల సీజన్ ఎఫెక్ట్

చాంతాడంత నిరీక్షణ జాబితా

సికింద్రాబాద్, చెన్నై, హౌరా, బెంగళూరు రైళ్లకు డిమాండ్



విశాఖపట్నం: శ్రావణ మాసంలో వరుస పెళ్లి ముహూర్తాలు ప్రభావం రైలు ప్రయాణాలపై పడింది. సికింద్రాబాద్, చెన్నై, బెంగళూరు, హౌరా వెళ్లే రైళ్లకు డిమాండ్ పెరిగింది. వివాహాలకు స్వాతంత్ర్య దినోత్సవం, వారంతపు సెలవుల తోడవడంతో రైళ్లన్నీ రద్దీగా మారాయి. విశాఖ నుంచి బయలుదేరే ఎక్స్‌ప్రెస్‌లతో పాటు విశాఖ మీదుగా దూర ప్రాంతాల వెళ్లే రైళ్లకు తాకిడి నెలకొంది. సికింద్రాబాద్‌కు ప్రతి రోజూ నడిచే గోదావరి (12727), విశాఖ (17015), గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ (12739), ఎల్‌టీటీ (18519) ఎక్స్‌ప్రెస్‌లతోపాటు విశాఖ-నాందేడ్ నాగావళి ఎక్స్‌ప్రెస్ (12755) రైళ్లకు ఈనెల 21వ తేదీ వరకు బెర్తులు నిండిపోయి 150కు పైగా నిరీక్షణ జాబితా ఏర్పడింది. 21వ తేదీ తరువాత కూడా రెండు, మూడు ఖాళీలు మినహా నెలాఖరు వరకు వెయిటింగ్ లిస్టు ఉంది. ఇక చెన్నై వెళ్లే మెయిల్ (12839), కోరమండల్ (12841), బొకారో (13351) ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 21వ తేదీ వరకు బెర్తులు నిండిపోయాయి.

హౌరా, బెంగళూరు రైళ్ల తీవ్ర డిమాండ్

విశాఖ మీదుగా బెంగుళూరు, హౌరా వెళ్లే రైళ్లకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (18463), హౌరా-యశ్వంత్‌పూర్ (12863) ఎక్స్‌ప్రెస్‌కు నెలాఖరు వరకు బెర్తులు నిండిపోయాయి. ఈ రైళ్లలో చాంతాడంత నిరీక్షణ జాబితా చూపుతోంది. ఇక హౌరా వెళ్లే ఫలక్‌నామా (12704) ఎక్స్‌ప్రెస్‌కు 16వ తేదీ వరకు రిగ్రెట్ ఆ తరువాత నెలాఖరు వరకు వెయిటింగ్ లిస్ట్ ఏర్పడడం గమనార్హం. ఫలక్‌నామాతోపాటు మెయిల్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లలో నెలాఖరు వరకు బెర్తు లభించే పరిస్థితి లేదు. కాగా విశాఖ నుంచి విజయవాడకు ప్రతిరోజు నడిచే జన్మభూమి సింహాద్రి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌లకు తాకిడి ఏర్పడింది. ఏసీ చైర్ కార్ సీట్లకు డిమాండ్ ఏర్పడింది.

కేజీహెచ్ డైట్ క్యాంటీన్‌లో తనిఖీలు

ఆహారంలో నాణ్యత లేదని గుర్తించిన అధికారులు

వంటకాల సాంపిల్స్ సేకరణ



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మహారాణి పేట: నగరంలోని కింగ్‌జార్జి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న భోజనం దారుణంగా ఉందని అధికారులు తేల్చారు. కేజీహెచ్‌లోని డైట్ క్యాంటీన్ పనితీరులో లోపాలు, అందిస్తున్న ఆహారం నాణ్యతపై 'ఇదేం భోజనం' పేరుతో బుధవారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. అయితే ఆ రోజు సీఎం పర్యటనలో ఉండిపోయిన అధికారులు గురువారం క్యాంటీన్‌లో తనిఖీలు చేశారు. ఆహార భద్రతాధికారి జీవీ అప్పారావు ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల బృందం క్యాంటీన్‌లో తయారు చేస్తున్న వంటకాలను, వంటశాలను, పరిశీలించింది. ప్రతి పదార్థాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నం సరిగ్గా ఉడకలేదని గుర్తించారు. మిగిలిన వంటకాల విషయంలో కూడా అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే బుధవారం పత్రికలో కథనం వెలువడగానే కేజీహెచ్ అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే క్యాంటీన్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వీడలేదు. సరిగ్గా ఉడకని అన్నాన్నే గురువారం రోగులకు పంపిణీ చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు ఆ అన్నాన్ని వెనక్కి తెప్పించి మళ్లీ అన్నం వండి పంపించాలని ఆదేశించారు. అనంతరం అన్నంతో పాటు సాంబారు, బెండకాయ కూర, మజ్జిగ, ఉడకబెట్టిన గుడ్లు వంటి ఆరు పదార్థాలను ల్యాబ్‌కు పంపారు. పదిరోజుల్లో రిపోర్టు వస్తుందని, దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రోగుల పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలి....



కేజీహెచ్‌కు వచ్చే రోగుల్లో నిరుపేదలే అధికం. రోగులకు ఇచ్చే ఆహారం విషయంతో జాగ్రత్తలు తీసుకోవాలి. కాని డైట్ క్యాంటీన్ నిర్వాహకులు రోగుల శ్రేయస్సు మరిచారు. భోజనంలో నాణ్యత లేదు. వంటకాలను ల్యాబ్‌కు పంపాం. డైట్ తీరు మార్చుకోవాలి. ఇదే పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవు.

- జీవీ అప్పారావు, ఆహార భద్రతా తనిఖీ అధికారి

అక్రమార్జనలో రత్నం

... మొదటి పేజీ తరువాయి

పెట్టుకున్నాడు. దసపల్లా హోటల్ ఎదురుగా వున్న కుమ్మరివీధిలో స్టాంపులు అమ్ముకునే సత్యనారాయణ జాయింట్-1గా రత్నకుమార్ వచ్చిన తరువాత ఓ వెలుగు వెలిగిపోతున్నాడు. ఆ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా పెద్ద తలకాయలన్నీ స్టాంపు వెండర్ సత్యనారాయణనే కలుస్తారు. కార్యాలయంలోని యాంటీ రూములో రత్నకుమార్‌తో రేటు మాట్లాడుకుని... ఆ మొత్తాన్ని సత్యనారాయణకు అందజేస్తే రిజిస్ట్రేషన్ పని చకచకా జరిగిపోతుంది. ఇదీ రత్నకుమార్ లంచాలు తీసుకునే విధానం.

అన్నీ స్టాంపు వెండరే

రత్నకుమార్ భార్య రాజధాని సచివాలయంలో ఉద్యోగిని. విశాఖపట్నంలో ఈయన ఒక్కరే వుంటారు. తను ఎక్కడ నివాసం వుంటున్నదీ ఎవరికీ తెలియకుండా రహస్యంగా వుంచారు. సాధారణంగా విశాఖపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే చిన్న ఉద్యోగి కూడా సొంత ఫ్లాట్‌లో వుంటారు. రోజుకు లక్ష రూపాయలకు తక్కువ లేకుండా అక్రమ సంపాదన వచ్చే రత్నకుమార్ మాత్రం మనోరమ థియేటర్ సమీపాన కారు కూడా వెళ్లని సందు(జెండా చెట్టు వీధి)లో నివాసం వుంటున్నారు. ఎవరి దృష్టి తన మీద పడకూడదని ఆయన వ్యూహం. స్టాంపు వెండర్ సత్యనారాయణే రోజూ ఉదయం 10 గంటలకు తన బైక్ తీసుకొని జెండా చెట్టు వీధికి వెళ్లి రత్నకుమార్‌ని ఎక్కించుకొని ఆఫీసుకు వస్తాడు. మధ్యాహ్నం భోజనం క్యారియర్‌ని హోటల్‌నుంచి తెచ్చి ఇస్తాడు. రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పార్టీలను తీసుకొచ్చి యాంటీ రూములో మీటింగ్‌లు పెడతాడు. సాయంత్రం పని వేళలు ముగిశాక... స్టాంపు వెండర్ లంచాల లెక్కలు చెప్పి, ఆయనకు డబ్బు మొత్తం ఇచ్చేస్తాడు. తన వాటాగా ఇచ్చిన సొమ్ము జేబులో వేసుకొని రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య తన బైక్‌పైనే రత్నకుమార్‌ను ఇంటి దగ్గర దిగబెడతాడు. ఇదీ జాయింట్-1 రత్నకుమార్ దినచర్య. ఇతడిపై ఫిర్యాదు అందిన తరువాత ఏసీబీ అధికారులు కూపీ లాగారు. స్టాంపు వెండర్ సత్యనారాయణ బినామీ అని గుర్తించి, ఆయన కూడా ఆఫీసులో వుండగానే పట్టుకున్నారు.

చేతికి మట్టి అంటకుండా చేస్తాడు

రత్నకుమార్ లంచాలు తాను తీసుకుంటూ ఆ పనుల ప్రభావం తనపై పడకుండా జాగ్రత్త వహిస్తాడు. ఆ కార్యాలయంలో జాయింట్-1గా ఆయనదే పెత్తనం. జాయింట్-2గా మరొక రిజిస్ట్రార్ వుంటారు. ఇద్దరు చెరి సగం పని విభజన చేసుకోవాలి. ఇక్కడ ఎలా లేదన్నా రోజుకు 40 నుంచి 60 వరకు డాక్యుమెంట్లు రిజిష్టర్ చేస్తారు. అంటే ఇద్దరు అధికారులు చెరో 20-30 చేయాలి. కానీ ఇక్కడ రత్నకుమార్ పని మొత్తం జాయింట్-2తో చేయిస్తూ తను మాత్రం అక్రమ లావాదేవీలు, పార్టీలతో మీటింగులతో కాలక్షేపం చేస్తాడు. ఆయన తీరుకు భయపడి ఏమైనా అయితే తాము మునిగిపోతామనే భయంతో ఇక్కడ జాయింట్-2 విధులు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. వచ్చిన వారు ఏదో కారణం చూపించి వెళ్లిపోతున్నారు. ఇపుడున్న జాయింట్-2 బసవేశ్వరరావు కూడా అత్యవసరమైన డిప్యుటేషన్‌పై వచ్చారు. వాస్తవానికి కీలకమైన డాక్యుమెంట్లను జాయింట్-1గా రత్నకుమారే ఎగ్జిక్యూట్ చేయాలి. కానీ ఆయన అసలు పనే చేయడం లేదు. ఎంత సేపు సొమ్ముల యావే. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులు కూడా గుర్తించారు. బుధవారం సాయంత్రం తనిఖీలు చేసిన సమయంలో ఏసీబీ అధికారులు కొన్ని డాక్యుమెంట్లను, వాటికి తీసుకున్న లంచాల వివరాల స్లిప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కొందరు డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకున్నారు. వారందరినీ విచారిస్తూ... ఎవరెవరు ఏ రిజిస్ట్రేషన్‌కు ఎంత చొప్పున ముట్టజెప్పారనే వివరాలు ఆరా తీసి, కేసు బలంగా వుండేందుకు సాక్ష్యాలుగా నమోదు చేస్తున్నారు.

డాక్యుమెంట్ రైటర్ కూడా సాక్షే

రత్నకుమార్ రూ.80వేలు(ముందు రూ.40వేలు, ఆ తరువాత మరో రూ.40వేలు) లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. డాక్యుమెంట్ రైటర్ హనుమంతు ద్వారా ఈ డీల్ రత్నకుమార్‌కు వచ్చింది. దళారిగా వ్యవహరించి, సొమ్ములు ఇప్పించింది హనుమంతే. ఆయన్ను కూడా ఏసీబీ అధికారులు బుధ, గురువారాల్లో విచారించారు. ఆయన సాక్ష్యం కూడా కీలకం కానుంది.

బదిలీకి రంగం సిద్ధం

ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన నేపథ్యంలో రత్నకుమార్‌ను అక్కడి నుంచి బదిలీ చేయాలని జిల్లా అధికారులు భావిస్తున్నారు. అలాగే ఆ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా చాలా కాలంగా పనిచేస్తున్న పాత్రో, జూనియర్ అసిస్టెంట్ రవిపైనా అనేక ఫిర్యాదులు, ఆరోపణలు వున్నాయి. వీరిని కూడా అక్కడి నుంచి బదిలీ చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం బదిలీలపై నిషేధం వున్నందున, ఏసీబీ కేసును దృష్టిలో వుంచుకొని వారిని బదిలీ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా అధికారులు ఆ శాఖ కమిషనర్‌కు లేఖ రాశారు. అనుమతి రాగానే జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న వారందరినీ వేరే ప్రాంతానికిబదిలీ చేస్తామని ఆ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

అక్రమ సంపాదన ఎక్కడ?

రత్నకుమార్ జాయింట్-1గా ఇక్కడ చేరాక ఈ ఏడాదిన్నర కాలంలో సుమారుగా రూ.10 కోట్ల వరకు అక్రమంగా సంపాదించాడని కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. ఆగస్టు నెలలో భూముల విలువలు పెంచుతున్నట్టు ప్రభుత్వం ప్రకటన చేయడంతో జూలై ఆఖరి వారంలో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ కార్యాలయంలో రోజుకు 100 చొప్పున డాక్యుమెంట్లను రిజిష్టర్ చేశారు. ఆ సమయంలోనే ఆయన భారీగా సొమ్ములు మూట గట్టుకున్నారని విశ్వసనీయ సమాచారం. గట్టిగా ఆరా తీస్తే ఆ వివరాలు కూడా బయటకు వస్తాయి.

రూ.8 కోట్లతో అప్పన్న మెట్లమార్గం అభివృద్ధి

● **దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ**

సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహ స్వామి మెట్లమార్గం ఆకర్షణీయంగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్టు దేవాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ వైవీ అనురాధ అన్నారు. అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతి రాజు సూచన మేరకు సింహగిరి మెట్ల మార్గాన్ని సుమారు రూ.ఎనిమిది కోట్లు వెచ్చించి అభివృద్ధి చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో గురువారం దేవాదాయశాఖ పర్యవేక్షక ఇంజనీర్ సుబ్బారావు, సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్‌తో కలిసి ఆమె మెట్లమార్గంలో కాలినడకన పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రకృతి అందాలకు ప్రాధాన్యం ఇస్తూ మెట్లమార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా జలధారల నుంచి వచ్చే నీటిని ప్లాస్టిక్ గొట్టాల ద్వారా కాకుండా మెట్లమార్గాన్ని ఆనుకుని రాతితో దోనెల్లా చేయాలని ఆమె సూచించారు. ఆ విధంగా మెట్ల పక్కగా నీటి ప్రవాహం ఉంటే అరకు, అనంతగిరిలోని ఆహ్లాదకర వాతావరణం ఇక్కడ కూడా ఆవిష్కృతం అవుతుందన్నారు. ఇంజనీర్లు ప్రతిపాదించిన డ్రెస్డ్‌గ్రానైట్ మెట్ల నిర్మాణం వల్ల వ్యయం సుమారు 30 శాతం పెరిగే అవకాశం ఉందని, అంతేగాకుండా సహజత్వం కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఎస్‌డీఆర్‌నే వాడాలని సూచించినట్టు తెలిపారు. మార్గంమధ్యలో రెస్టింగ్ ప్లేస్‌లను మరింత అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట దేవస్థానం కార్యనిర్వాహక ఇంజనీర్ కోటేశ్వరరావు, డీఈలు బి.మల్లేశ్వరరావు, సీహెచ్‌వీ రమణ, స్థపతులు డీవీఎస్ రాజు (శిల్పిరాజు), అమ్మన్‌రాజా, ఏఈ బి.రాంబాబు, ఎస్.సన్యాసిరావు తదితరులు ఉన్నారు.



సింహాచలం : మెట్లమార్గం పరిశీలిస్తున్న కమిషనర్, వన్‌టౌన్ : కనకమహాలక్ష్మికి పూజలు చేస్తున్న అనూరాధ

కనకమ్మకు ప్రత్యేక పూజలు

వన్‌టౌన్ : శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారిని దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వైవీ అనూరాధ గురువారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె ఆలయ అభివృద్ధి పనులపై దేవస్థాన ఈ వో ఎస్.జ్యోతిమాధవి, డిప్యూటీ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ చలమలశెట్టి వెంకటరమణతో చర్చించారు. ఆలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఆధునీకరించిన వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



లిఫ్ట్ నిర్మాణం కోసం జరుగుతున్న పనులు

చారిత్రక కలెక్టరేట్ భవనం సరికొత్త హంగులతో సిద్ధమవుతోంది...జిల్లా పరిపాలనా కేంద్రంగా నిత్యం వేలాది మంది సందర్శించే కలెక్టరేట్‌లో సదుపాయాలతోపాటు ఆహ్లాదకర పరిసరాలను సమకూర్చేపనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

సాగరతీరాన అలరారుతున్న కలెక్టరేట్ భవనం మన వారసత్వ సంపదలో భాగం. అందువల్ల చారిత్రక వాసనలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధునాత సౌకర్యాలు కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

కలెక్టరేట్‌కు కొత్త సొబగులు

- అదనపు హంగుల కల్పనలో అధికారులు బిజీ
- కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులు
- సౌకర్యాల కల్పనతోపాటు పచ్చదనం పెంపుపై దృష్టి
- సందర్శకుల కోసం లిఫ్ట్ సదుపాయం
- తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్
- అన్ని విభాగాలకు త్వరలో సౌర వెలుగులు
- బయో టాయిలెట్లు, మంచి నీటి కుళాయిల నిర్మాణం
- వారసత్వ భవనానికి నష్టం లేకుండా మార్పులు

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌కు అదనపు సొబగులద్దుతున్నారు. సౌకర్యాలు సమకూర్చుతున్నారు. స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందాక నగరంలోని కలెక్టర్ కార్యాలయం కూడా ప్రత్యేకత సంతరించుకుంది. దీంతో వసతి సౌకర్యాల పెంపుపై అధికారులు దృష్టిసారించడంతో పనులు చకచకా సాగుతున్నాయి. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఖాళీగా ఉన్న స్థలంలో పచ్చని ఉద్యానవనం, అందమైన వాటర్ ఫౌంటేన్లు ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా మరిన్ని హంగులు సమకూర్చేందుకు పనులు చేపడుతున్నారు. కలెక్టరేట్ భవన సముదాయానికి వారసత్వ సంపద (హెరిటేజ్ బిల్డింగ్)గా గుర్తింపు ఉంది. దీంతో చారిత్రక ప్రాభవానికి దెబ్బతగలకుండా సౌకర్యాల కల్పన కోసం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రతి వారం నిర్వహించే 'మీకోసం-ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అనేక మంది వస్తుంటారు. కలెక్టర్‌ను కలిసి వెళ్లేందుకు వచ్చీపోయే వారి సంఖ్య ఎక్కువే. వీరిలో వికలాంగులు, వృద్ధులు తమ గోడు విని పించుకొనేందుకు వచ్చి కలెక్టరేట్ మెట్లు ఎక్కేందుకు అవస్థలు పడుతుంటారు. దీన్ని గుర్తించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రూ.7 లక్షల అంచనాలతో ప్రత్యేకంగా రెండు లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నారు. పురాతన భవనానికి ఏమాత్రం నష్టం జరగకుండా భవనానికి కుడి వైపు ఖాళీ ప్రదేశంలో లిఫ్టుల ఏర్పాటుకు పనులు చేపట్టారు. నెలరోజుల గడువులో కలెక్టరేట్‌కు లిఫ్టులు సమకూరనున్నాయని అధికారులు చెబుతున్నారు. వీటితోపాటు కలెక్టర్ కార్యాలయానికి వీఐపీల తాకిడి ఉంటుంది. వీరి సందర్శన సమయంలో వారి వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు తప్పడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టరేట్ ప్రాంగణంలో అధికారులకు, వీఐపీలకు వేర్వేరుగా వాహనాల పార్కింగ్‌కు స్థలాలు కేటాయించారు.

సౌర వెలుగులు వస్తున్నాయ్..

కలెక్టరేట్‌లో ప్రతినెలా అన్ని విభాగాలకు కలిపి కనీసం రూ.1.5 లక్షల వరకు విద్యుత్ వినియోగం బిల్లు చెల్లించాల్సి వుంటుంది. సౌర విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ బిల్లుల ఖర్చు నుంచి మినహాయింపు పొందాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ భావించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో దాదాపు రూ.20 లక్షల వ్యయంతో సౌరపలకల ఏర్పాటుతో అవసరమయ్యే విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్‌శాఖ కొద్దిరోజుల్లో పనులు ప్రారంభించనుంది. పురాతన భవనం కావడంతో రెండో అంతస్తు పైకప్పు పెంకులతో ఉంది. దీనివల్ల రూఫ్‌టాప్‌లో సోలార్ ఫలకలు ఏర్పాటుకు అవకాశం లేకుండాపోయింది. అధికారులు ప్రత్యామ్నాయంగా కలెక్టరేట్ వెనుక భాగంలో చీఫ్ ప్లానింగ్ అధికారి భవనంపై కొన్ని పలకలు, కార్యాలయ భవనం పక్కన ఖాళీ ప్రదేశంలో మరిన్ని పలకలు అమర్చాలని నిర్ణయించారు. ఈ వారంలో సోలార్ విద్యుత్ పనులు ప్రారంభమవుతాయని కలెక్టరేట్ అధికారులు చెబుతున్నారు.



సందర్శకుల కోసం మంచి నీటి కుళాయిలు..



బయో టాయిలెట్లు... పక్కన మరుగుదొడ్డి అంతర భాగం

భారీ సమావేశ మందిరం

కలెక్టరేట్‌కు వెనుక భాగంలో ఖాళీ ప్రదేశంలో ఒకేసారి ఐదువందల మందితో సమావేశం నిర్వహించేందుకు వీలుగా బారీ మందిరాన్ని నిర్మించేందుకు అవసరమైన డీపీఆర్ తయారుచేసి నివేదించారు. ప్రస్తుతం ఉన్న సమావేశ మందిరంలో వంద మందితోనే సమావేశానికి వీలుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఈ మందిరం సరిపోవడం లేదు. కొత్త మందిరం సమకూరితే ఈ సమస్య తీరుతుంది. నూతన మందిరంలో డిజిటలైజ్డ్ సదుపాయాలతో అధునాతన వసతులు సమకూర్చనున్నారు.



ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు

కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.5 లక్షలతో నీటిశుద్ధి యంత్రాన్ని (ఆర్‌వో ప్లాంట్)ను ఏర్పాటు చేస్తున్నారు. ఇకముందు కలెక్టరేట్‌లో అన్ని విభాగాలకు శుద్ధిచేసిన నీటినే అందించనున్నారు. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిపోయే వారికి చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా రెండు ట్యాప్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా రూ. 30 లక్షల వ్యయంతో బయోటయ్‌లెట్లు నిర్మిస్తున్నారు. దీనికి ప్రత్యేకంగా సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేశారు. సిబ్బందితోపాటు కలెక్టరేట్‌కు వచ్చిపోయే వారికి వీటిని అందుబాటులో ఉండేలా పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశారు.

ఆర్టీసీ విశాఖ విహారం

సందర్శనీయ స్థలాలకు ప్రత్యేక సర్వీసులు

రేపటి నుంచే ప్రారంభం



ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 10: ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం 'విశాఖ విహారం' పేరుతో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు నిర్ణయించింది. పర్యాటక స్వర్గధామంగా విశాఖ నగరం మారుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల సందర్శనకు నిత్యం వందలాది మంది విశాఖ వస్తున్నారు. ముఖ్యంగా వారాంతపు సెలవు రోజులు, పర్వదినాల్లో వచ్చే వారి సంఖ్య చాలా ఎక్కువ. వీరంతా నగరంలోని దర్శనీయ స్థలాలను తిలకించేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీరిని కోరుకునే చోటుకు తీసుకువెళ్లి నగర అందాలు, ప్రఖ్యాత స్థలాలను దర్శించుకునేందుకు వీలుగా ఆర్టీసీ ఈ విశాఖ విహారం ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేసేందుకు నిర్ణయించింది. ప్రధానంగా ప్రతి శని, ఆదివారాలు, ఇతర పర్వదినాల్లో వీటిని నడిపేందుకు నిర్ణయించి అందుకు ఏర్పాట్లు చేసింది. శనివారం నుంచే ఈ ప్రత్యేక బస్సులు ఆపరేట్ చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ ప్రత్యేక సదుపాయంలోని ముఖ్యాంశాలను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ తెలిపారు.

- ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు ఈ పర్యటన ఉంటుంది. ద్వారకాబస్‌స్టేషన్, గురుద్వారా, మద్దిలపాలెం బస్‌స్టేషన్, అక్కయ్యపాలెం ప్రాంతాల నుంచి విశాఖ విహారం ప్రత్యేక బస్సులు బయల్దేరనున్నాయి.
- సింహాచలం దేవస్థానం, తొట్ల కొండ, భీమిలి గోకార్డింగ్, రుషికొండ, కైలాసగిరి, వుడా పార్కు , ఆర్‌కే బీచ్‌లను దర్శించిన తరువాత తిరిగి బయల్దేరిన స్థలానికే బస్సు చేరుకుంటుంది.
- ప్రయాణచార్జీ మనిషి ఒక్కంటికీ రూ.300లు, పిల్లలకు, సీనియర్ సిటిజెన్స్‌కు టిక్కెట్టులో రాయితీ ఉంటుంది. వాటర్ బాటిల్ కాంప్లిమెంట్‌గా ఇస్తారు.
- ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సులోని రిజర్వేషన్ కౌంటర్‌లోకాని, ఆన్‌లైన్‌లో ముందస్తుగా టిక్కెట్టు రిజర్వు చేసుకోవాలి.
- పది హేను మందికి పైగా ఒకే చోటు నుంచి టికెట్టు బుక్ చేసుకుంటే వారున్న ప్రాంతానికే ప్రత్యేక బస్సు వెళ్లి వారిని ఎక్కించుకుంటారు.

విద్యార్జనకు పూర్వం ఆశ్రమాలు ఉండేవి. బాల్యం లోనే విద్యార్థిని తల్లిదండ్రులు గురువు వద్ద విడిచిపెట్టి వచ్చేవారు. సదరు విద్యార్థి అన్ని రంగాల్లో పరిపూర్ణుడిగా తయారయ్యాడన్న నమ్మకం కలిగాక తిరిగి గురువు వారి తల్లిదండ్రులకు అప్పగించే వారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలు ఈ కోవలోకే వస్తాయి. శ్రీకృష్ణాపురంలోని ఆశ్రమ పాఠశాల, కళాశాల ఇటువంటిదే. ఐదు నుంచి ఇంటర్ వరకు బోధనా సదుపాయం ఉన్న ఈ పాఠశాలలో సమగ్ర విద్యా విధానం ప్రత్యేకం.

పచ్చదనంతో నిండిన పాఠశాల ఆవరణ



బోధనలో మేటి.. ఫలితాల్లో ఘనాపాటి

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల ఘనత ఇది


- ఐదు నుంచి ఇంటర్ వరకు ఆశ్రమ విద్య
- నిరుపేదల పాలిట విద్యా వెలుగులు
- కళాశాలలో ఈ ఏడాది 656 మంది విద్యార్థులు
- ఆంగ్ల మాధ్యమంలో బోధన
- విద్యలో వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణ
- క్రీడల్లోనూ మెరుగైన తర్ఫీదు

ఆరిలోవ, ఆగస్టు 10: ప్రభుత్వ పాఠశాల అనగానే పెదవి విరుపు సహజం. అరకొర సౌకర్యాలు, సిబ్బంది కొరత, అంతంతమాత్రం బోధన, ఫలితాలుగుర్తుకు వస్తాయి. కానీ నిరుపేద విద్యార్థుల్లో విద్యా వెలుగులు నింపుతోంది శ్రీకృష్ణాపురంలోని ఆశ్రమ పాఠశాల, కళాశాల. ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు బోధిస్తున్న కళాశాలలో ప్రస్తుతం 656 మంది విద్యార్థులు చదువుతున్నారు. కేవలం చదువే కాకుండా ఆటలు, సేవా కార్యక్రమాల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పాఠశాల ముందుంటోంది. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో చూపించిన ప్రతిభ ఇందుకు తార్కాణం. నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వంద శాతం ఉచిత విద్య, భోజన వసతి సదుపాయాలతో విద్యను అందించే లక్ష్యంతో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1991లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతులు మీదుగా ప్రారంభమైన పాఠశాల ఇది. 2001 నుంచి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఇంటర్ తరగతులు ప్రారంభించారు. ఒక్కో గ్రూపులో 40 మంది విద్యార్థులు ఉంటారు.

విశాలమైన ఆవరణ

కేంద్ర కారాగారం సమీపంలో బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని శ్రీకృష్ణాపురం వద్ద దాదాపు పదకొండు ఎకరాల సువిశాలమైన విస్తీర్ణంలో తరగతి గదులు, వసతి సౌకర్యానికి ప్రత్యేక భవనాలు నిర్మించారు. తరగతి గదులను రెండు అంతస్తుల్లో నిర్మించగా, డార్మిటరీ భవనాన్ని మాత్రం మూడుఅంతస్థుల్లో నిర్మించారు. విశాలమైన క్రీడా మైదానం, పచ్చని పరిసరాలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో చూడగానే కార్పొరేట్ కళాశాలను తలపించేలా ఉంటుంది శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాల. పాఠశాలలో మొత్తం సీట్లలో 75 శాతం సీట్లు ఎస్సీలకు, 12 శాతం క్రిష్టియన్ మైనార్టీలకు కేటాయించగా ఎస్టీలకు ఏడు శాతం, బీసీలకు ఐదు శాతం, ఓసీలకు ఒక శాతం సీట్లు ఉన్నాయి.

ఏ వర్గం విద్యార్థులైన పాఠశాలలో చేరినప్పటి నుంచి తిరిగి పాఠశాల విడిచి వెళ్లే వరకు భోజన వసతి, విద్యతోపాటు పుస్తకాలు, దుస్తులు, కాస్మటిక్స్, ఇతర అవసరాలన్నీ ప్రభుత్వమే సమకూర్చడం ఈ కళాశాల ప్రత్యేకత. ఏడుగురు టీజీటీలు, ఐదుగురు పీజీటీలు, ఆరుగురుకు అధ్యాపకులు, ఒక పీఈటీ, ఒక పీడీ, ఒక లైబ్రేరియన్, హెచ్ఎస్ ఒకరు, క్రాఫ్ట్ టీచర్ ఒకరు బోధనా సిబ్బంది. వీరికి అదనంగా ఇద్దరు నైట్ వాచర్‌లు, నలుగురు అటెండర్లు సేవలందిస్తారు.



గ్రీన్‌విచ్ మీన్ టైం తెలిపే గడియారాలు



తరగతి గదుల భవన ప్రవేశ ద్వారం... పక్కన విద్యార్థుల వసతి గృహం

ఏటా ఉత్తమ ఫలితాలు

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తుంటారు. గడచిన మూడు విద్యా సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటే 90 శాతానికి మించి ఫలితాలు సాధించారు. 2014-15 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు 95 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్ విద్యార్థులు 92 శాతం మంది పాసయి సత్తాచాటారు. అలాగే, 2015-16 సంవత్సరం పదో తరగతిలో 96 శాతం మంది, ఇంటర్‌లో వంద శాతం, 2016-17లో టెన్త్‌లో 90 శాతం, ఇంటర్‌లో 95 శాతం మంది పాసయి ప్రతిభ చాటారు.

పుస్తకాలు, దుస్తులు ఉచితం



విద్యార్థులందరికీ ఏటా నాలుగు యూనిఫారాలు, బెల్టు, టై, షూ అందిస్తారు. పుస్తకాలు, పెన్నులు సమకూర్చుతారు. కాస్మటిక్స్‌కు డబ్బులు ఇస్తారు. విద్యార్థి పాఠశాలలో చేరగానే పెట్టె, దుప్పటి, ఓ కంచం, గ్లాసు, టవల్ అందిస్తారు. విద్యార్థుల మెస్ పర్యవేక్షణలో పదిమంది విద్యార్థులను భాగస్వాములను చేస్తారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యులుంటారు. అనారోగ్యం బారిన పడితే ప్రత్యేక సిక్ రూంలో ఉంచి వైద్య సదుపాయం అందిస్తారు. 42 ల్యాప్‌టాప్‌లు, 42 టాబ్‌లు, రెండు టీవీలతో ప్రత్యేక శిక్షణ గది ఉంది. ఇక్కడ నలుగురు శిక్షకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందజేస్తారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక శిక్షణ అందజేస్తారు.

క్రమశిక్షణ ప్రధానం

ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఇక్కడి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అమలు చేయడం పాఠశాల ప్రత్యేకం.

- ఉదయం ఐదు గంటలకు విద్యార్థులను నిద్రలేపుతారు. పీఈటీ, పీడీ ఆధ్వర్యంలో కాసేపు డ్రిల్ ఉంటుంది.
- ఆరు గంటలకు విద్యార్థులు కాలకృత్యాలతోపాటు స్నానం పూర్తిచేస్తారు.
- ఏడు గంటలకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. అల్పాహారంలో ఇడ్లీ, పులిహోరా, కిచిడీ, పెరుగన్నం, గోధుమనూక ఉప్మా ఇలా రోజుకో రకాన్ని అందిస్తారు.
- 7.45 గంటల నుంచి 9 గంటల వరకు నలుగురు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్టడీ అవర్ ఉంటుంది.
- 9 నుంచి 9.15 మధ్య విద్యార్థులంతా అసెంబ్లీ అవుతారు. మొదట న్యూస్ చదివి వినిపిస్తారు. అనంతరం ప్రార్థన ఉంటుంది. అనంతరం ఎవరి తరగతి గదుల్లోకి వారు వెళ్లిపోతారు.
- మధ్యాహ్నం ఒంటి గంట వరకు తరగతులు జరుగుతాయి. రెండు గంటల వరకు భోజన విరామం.
- మధ్యాహ్న భోజనంలో పప్పు, కూర, పండు, మజ్జిగ ఇస్తారు. బుధవారం చికెట్ పెడతారు. మిగిలిన అన్ని రోజులు గుడ్డు అందిస్తారు.
- మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు ఉంటాయి. అనంతరం స్నాక్స్ అందిస్తారు.
- 4.30 గంటలకు పీఈడీ, పీడీల ఆధ్వర్యంలో క్రీడా శిక్షణ ఉంటుంది. ఓ గంటపాట ఆటలు అయ్యాక విద్యార్థులను డార్మిటరీకి పంపుతారు. రిఫ్రెష్ అయ్యాక రాత్రి 6.30 నుంచి 7.30 గంటల మధ్య భోజనం ఉంటుంది.
- రాత్రి 7.30 నుంచి 9 గంటల మధ్య స్టడీ అవర్స్ నలుగురు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సాగుతాయి.



ఉదయం ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



కంప్యూటర్‌లో శిక్షణ..


సమగ్ర బోధనా విధానం

సమగ్ర బోధనా విధానం మా కళాశాల లక్ష్యం. విద్యార్థులను పరిపూర్ణులుగా తీర్చిదిద్ది పంపేందుకు సిబ్బంది అంతా శాయిశక్తులా కృషి చేస్తారు. మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేసినట్టే, చదువులో వెనుకబడిన వారికీ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్, ఐఐటీ కోచింగ్ అందించి సహకరిస్తుంటాం. ప్రతిభ ఉన్న విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహిస్తాం. రాష్ట్ర స్థాయిలో మా విద్యార్థులు ఇప్పటికే ఎన్నో పతకాలు సొంతం చేసుకున్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన అందజేస్తున్నాం.

-కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్



ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు



వివిధ క్రీడల్లో విద్యార్థుల సాధించిన షీల్డ్స్

సినిమా గైడ్



- **లై :** లీలామహల్, వెంకటేశ్వర, మెలోడి (మార్నింగ్ షో), కామేశ్వరి (2 ఆటలు), గోకుల్, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జ్యోతి, శారద, శ్రీరామ, శ్రీకన్య, విమ్యాక్స్-2, ఊర్వశి (2 ఆటలు), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, వెంకటేశ్వర, కామేశ్వరి, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య, నరసింహ (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (2 ఆటలు) (కంచరపాలెం)
- **గౌతమ్‌నంద :** మెలోడి (3 ఆటలు), పరమేశ్వరి (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **నక్షత్రం :** విమ్యాక్స్-3 (2 ఆటలు), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **దర్శకుడు :** విమ్యాక్స్-3 (2 ఆటలు)

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	26
ఆగాకర	110	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	26
ఆనప	12	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	37
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	26	బంగాళాదుంపలు	11
బెండకాయలు	22	ఉల్లిపాయలు	30
బరబాటి	34	ఉల్లిపాయలు (దేశీవాళి)	24
బీన్స్	38	టమాటా	38
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	44
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	46
వంకాయలు (తెలుపు)	24	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	26	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	24	దేవుడు చిక్కుడు	64
క్యాబేజీ	16	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	17	వెల్లుల్లి	55
కాప్సికమ్	42	కాలీఫ్లవర్	32
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	40
దోసకాయలు	22	మిర్చి (తెలుపు)	36
కీరదోస	18	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	14

చికెన్ ధరలు



	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	91.00	90.00
విత్ స్కిన్	127.00	150.00
స్కిన్ లెస్	150.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	348
విజయనగరం	352
శ్రీకాకుళం	352

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

స్పూఫింగ్‌తో దోచేస్తారు..

సైబర్‌నేరగాళ్ల కొత్త టెక్నిక్

మెయిల్స్, ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్‌చేసి సమాచారం సేకరణ

బ్యాంకు ఖాతాలు మార్చేసి టోకరా

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

'లాటరీలు, బహుమతుల పేరుతో టోకరా వేయడం మొన్నటి స్టైల్...ఏటీఎం కార్డులు అప్‌డేట్ చేయాలంటూ సమాచారం సేకరించి ఖాతాలు కొల్లగొట్టడం నిన్నటి స్టైల్. ఇవేవీకాకుండా హ్యాకింగ్ ద్వారా సంస్థలు, బ్యాంకులు, వ్యక్తుల సమాచారం సేకరించడం (స్పూఫింగ్) ద్వారా ఏకంగా ఖాతాలనే మార్చి దోచుకోవడం సైబర్‌నేరగాళ్ల సరికొత్త టెక్నిక్.' గత కొంతకాలంగా ఈ తరహా కేసుల సంఖ్య పెరుగుతోంది. గతంలో ఒక పరిశ్రమకు చెందిన వెబ్‌సైట్, ఒక ఐటీ కంపెనీకి చెందిన వెబ్‌సైట్‌లు హ్యాక్ కాగా, తాజాగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిని ఇద్దరు విద్యార్థినుల ఫేస్‌బుక్ ఖాతాలను హ్యాక్‌చేసి వారి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను లాగేశారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుండడంతో సైబర్‌నేరగాళ్లు కూడా అందుకు అనుగుణంగా అప్‌డేట్ అవుతున్నారు. ఫిషింగ్, విషింగ్, ఆన్‌లైన్‌లాటరీలు, ఏటీఎం ఫ్రాడ్స్ వంటి కేసుల దర్యాప్తులో పోలీసులు ప్రావీణ్యం సంపాదించడంతో చాలాకేసులను ఛేదించి నిందితులను పట్టుకోగలుగుతున్నారు. దీంతో సైబర్‌నేరగాళ్లు సరికొత్త టెక్నిక్‌లను అమలు చేస్తూ పోలీసులకు దొరకకుండా సవాల్ విసురుతున్నారు. కేవలం ఈ-మెయిల్స్‌ను వీలైనంతమందికి పంపించడమే పెట్టుబడిగా ఆన్‌లైన్‌లో అందినకాడికి దండుకుంటూ 'అకౌంట్ టేకోవర్' అనే కొత్త ఎత్తుగడ అమలు చేస్తున్నారు. దీనిప్రకారం ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా జరిపే సంస్థల మెయిల్స్‌ను హ్యాక్‌చేసి వారికి సంబంధించిన బ్యాంకు ఖాతాల సమాచారాన్ని సేకరిస్తున్నారు. వారి బ్యాంకు ఖాతాలను మార్చేసి వాటి స్థానంలో తమ ఖాతాలను పెడుతున్నారు. దీనినే 'స్పూఫింగ్' అని పిలుస్తారు. కంపెనీల పేర్లను పోలిన పేర్లతో స్వల్ప అక్షరాల తేడాతో ఈ-మెయిల్స్‌ను సృష్టిస్తున్నారు. వీటి ఆధారంగా ఆయా కంపెనీలు, సంస్థలకు నగదు చెల్లించాల్సిన సంస్థలకు ఈ-మెయిల్ పెడుతున్నారు. ఆ మెయిల్‌లో ఆదాయపన్ను చెల్లింపు సమస్యనో, ఆడిటింగ్ సమస్య కారణంగానో బ్యాంకు ఖాతాను మార్చామని పేర్కొంటూ కొత్త ఖాతాను అందులో పెడుతున్నారు. 'స్పూఫింగ్' విషయాన్ని గుర్తించలేక అవతలి సంస్థలు తాము చెల్లించాల్సిన మొత్తాన్ని మెయిల్‌లోని ఖాతాకు డిపాజిట్ చేస్తుండడంతో ఆ మొత్తాన్ని సైబర్‌నేరగాళ్లు స్వాహాచేస్తున్నారు. ఎప్పటికీ చెల్లింపులు జరగలేదనే భావనతో డబ్బులు కోసం ఎదురుచూస్తున్న సంస్థలు తమకు రావాల్సిన మొత్తం కోసం తమకు చెల్లింపులు జరపాల్సివున్న సంస్థలను సంప్రదించగా, చెల్లింపులు ఎప్పుడో పూర్తయ్యాయంటూ తమ ఖాతా అక్‌నాలెడ్జ్‌మెంట్‌లను చూపించడంతో కంగుతినాల్సి పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే ఫేస్‌బుక్ ఖాతాలకు లింకులను పంపిస్తున్నారు. వాటిని ఎవరైనా క్లిక్ చేశారంటే వారి ఫేస్‌బుక్ ఖాతాలో వున్న వ్యక్తిగత వివరాలు, ఈ-మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్, ఫోన్ నంబర్‌ను కాపీ చేసేస్తున్నారు. వాటి ఆధారంగా ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరించివారి ఖాతాలను గుల్లచేసేస్తున్నారు. అక్కడితో ఆగకుండా వారిఫేస్‌బుక్ అకౌంట్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని అశ్లీల వీడియోలు, ఫొటోలు, రాజకీయ విమర్శలు, ఆరోపణలు పోస్ట్ చేస్తున్నారు.

స్పామ్, ఫిషింగ్ మెయిల్ జోలికి వెళ్లకూడదు

-గోపీనాథ్, సైబర్‌క్రైమ్ సీఐ



సైబర్‌నేరగాళ్లు స్పామ్, ఫిషింగ్‌మెయిల్స్ ద్వారానే అటాక్‌చేస్తుంటారు. అలాంటి మెయిల్‌కి వస్తే వాటిని ఓపెన్‌చేయకుండా డిలీట్ చేసేయాలి. ఏదైనా బ్యాంకులేదా సంస్థకు సంబంధించిన వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాల్సి వస్తే http కాకుండా https తోపాటు తాళం గుర్తు వున్న వెబ్‌సైట్ లోకే లాగిన్ అవ్వాలి. దీనివల్ల వెబ్‌సైట్‌కి సెక్యూరిటీ వుందని అర్థం. దీనిని జాగ్రత్తగా గమనించడం అత్యంత కీలకం. సైబర్ నేరగాళ్లు ఎదుటివారికి ఏమాత్రం అనుమానం కలుగకుండా వుండేందుకు ప్రముఖ సంస్థలు, కంపెనీల ఈ-మెయిల్స్ ఐడీలను పోలినట్టు ఫేక్ ఈ-మెయిల్ ఐడీల నుంచి మెయిల్‌ను పంపిస్తారు. వాటిని ఓపెన్ చేస్తే ఈమెయిల్ లోని సమాచారం అంతా వారికి స్కాన్ అయిపోతుంది. రివార్డ్‌పాయింట్స్ వచ్చాయని, డ్రాలో గెలుచుకున్నారంటూ వచ్చే ఈమెయిల్స్, ఎస్ఎంఎస్‌ల రూపంలో జరిగే మోసాలు పెరుగుతున్నందున అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా వుండాలి.

నగరంలో తొలి స్పూఫింగ్ కేసు

స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన ముడి సరకులలో ఒక దానిని సరఫరా చేసే డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ అనే సంస్థ ఈ మెయిల్‌ను సైబర్‌నేరగాళ్లు కొన్నాళ్ల కిందట హ్యాక్ చేశారు. అందులోని సమాచారం ఆధారంగా కొత్తగా డెక్కన్‌ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీ బ్యాంకు ఖాతా నంబర్, బ్యాంకు ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను తొలగించి వాటిస్థానంలో సైబర్‌నేరగాళ్లు తమ బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను పెట్టారు. తమ సంస్థకు రావాల్సిన రూ.1.50 కోట్లను కొత్తగా పేర్కొన్న ఖాతాలో డిపాజిట్‌చేయాలని కోరుతూ డెక్కన్ కంపెనీ కోరినట్టుగా ఒక మెయిల్‌ను స్టీల్‌ప్లాంట్‌కు పంపించారు. స్టీల్‌ప్లాంట్ అధికారులు క్రాస్‌చెకింగ్‌లో భాగంగా డెక్కన్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడడంతో వ్యవహారం బయటపడింది. అలాగే రుషికొండ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఐటీ కంపెనీకి చెందిన వెబ్‌సైట్‌ను కూడా కొంతమంది సైబర్‌నేరగాళ్లు హ్యాకింగ్ చేశారు. సంస్థకు చెందిన వెబ్‌సైట్‌లోని వివరాలను పూర్తిగా మార్చేశారు. దీనిని గుర్తించిన ఐటీ సంస్థ ప్రతినిధులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పోలీసులకు కొద్దిరోజుల కిందట ఫిర్యాదు చేశారు.

నైజీరియా కేంద్రంగా స్పూఫింగ్

డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీ కేసు దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ పోలీసులు నైజీరియా కేంద్రంగా ఈమెయిల్ స్పూఫింగ్ జరిగినట్టు గుర్తించారు. స్టీల్‌ప్లాంట్‌కు చేరిన మెయిల్‌ను పరిశీలించిన సైబర్‌క్రైమ్ పోలీసులు మెయిల్ పంపించిన ఇంటర్నెట్ సెంటర్ ఐపీ నంబర్ నైజీరియాకు చెందిందిగా గుర్తించారు. అలాగే స్పూఫింగ్ చేసిన మెయిల్‌లో పేర్కొన్న బ్యాంకు ఖాతాను పరిశీలించగా అది జంషెడ్‌పూర్‌లోని ఒక బ్యాంకులోని ఖాతాగా గుర్తించారు. అక్కడి బ్రాంచి మేనేజర్‌ను ఖాతా వివరాలు, లావాదేవీల వివరాలు సేకరించగా ఇటీవలే ఖాతాను తెరిచారని, ప్రస్తుతం రూ.500 బ్యాలెన్సు వున్నట్టు బ్యాంకు అధికారులు పోలీసులకు తెలిపారు. అయితే నైజీరియా వెళ్లినప్పటికీ నిందితుల చిరునామాలు తప్పుడివిగా తేలడంతో పోలీసులు ఏంచేయలేక వెనుదిగారిల్సిన పరిస్థితి నెలకొంది.

పోలీసుల అదుపులో వాహన చోరులు

మల్కాపురం: పోలీసుల వాహనాల తనిఖీలో ఇద్దరు మైనర్లు దొరికారు. వారిని విచారించగా...అనేక మోటర్ వాహనాల దొంగతనాల విషయాలు బయటపడ్డాయి. వివరాలిలా వున్నాయి....మల్కాపురం, గాజువాక ప్రాంతాలకు చెందిన ఇద్దరు మైనర్లు ఓ ప్రైవేటు కళశాలలో ఇంటర్ చదువుతున్నారు. వీరిద్దరూ ఈజీ మనికి అలవాటు పడి ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్నారు. విశాఖలోనే కాకుండా పక్క జిల్లాలో కూడా వీరు దొంగతనాలకు పాల్పడినట్టు అంగీకరించారు. ఈ మేరకు వారిని అరెస్టు చేశారు. మల్కాపురం సీఐ కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పి తాళలేక వివాహిత మృతి

కూర్మన్నపాలెం: కడుపు నొప్పి తాళ లేక భర్త ఇంటిలో లేని సమయంలో ఓ వివాహిత మృతి చెందింది. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి...జీవీఎంసీ 58వ వార్డు రాసాలమ్మ కాలనీలో బి.కోమలి తన భర్త శ్రీనివాసరావు, రెండున్నర సంవత్సరాల బాబు అరుణ్‌తో నివాసం ఉంటోంది. ఆమెకు తరచూ కడుపు నొప్పి వస్తుంటుంది. గురువారం నొప్పి అధికం కావడంతో తట్టుకోలేక ఆమె ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందింది. స్థానికులు 108కు సమాచారం అందించగా, వారు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

మనస్తాపంతో....

ఆశీల్‌మెట్ట: తన భర్త ఉద్యోగం చేయడం లేదని మనస్తాపంతో ఒక మహిళ ఇంట్లో ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలిలా వున్నాయి...హెచ్‌బీ కాలనీ దుర్గానగర్‌లో భీమేష్, భార్య పరిమల కుమార్తెతో నివాసం ఉంటున్నాడు. భీమేష్ పెళ్లి అయిన దగ్గర నుంచి ఎటు వంటి పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండడంతో ఆమె మనస్తాపానికి గురైంది. వారికి రెండేళ్ల కుమార్తె ఉంది. ఆమె తల్లిదండ్రులు ఆరిలోవలో ఉంటున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె తండ్రి సాంబమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సబ్‌రిజిస్ట్రార్ అవినీతిపై కొనసాగిన విచారణ

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఏసీబీ అధికారులు రెండో రోజైన గురువారం కూడా విచారణ కొనసాగించారు. బుధవారం జరిపిన సోదాల్లో లభ్యమైన నగదు, డాక్యుమెంట్లు, ఇతర పత్రాలను ఏసీబీ అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. సోదాల సమయంలో కార్యాలయంలో వున్న డాక్యుమెంట్ రైటర్లు, ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, అటెండర్లను సీతమ్మధారలోని ఏసీబీ కార్యాలయంలో గురువారం విచారించారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 రత్నకుమార్, సబ్ రిజిస్ట్రార్-2 బసవేశ్వరరావుతోపాటు అటెండర్ అప్పారావు, డాక్యుమెంట్ రైటర్లు ఎ.హనుమంతు, కె.సన్యాసినాయుడు, బి.అప్పలనాయుడు, డి.అప్పలనాయుడు, బి.సంతోష్, పీవీ రమణ, ఎం.నరేష్‌లను ఉదయం ఉంచి సాయంత్రం వరకూ విచారించారు. ఈ సందర్భంగా రత్నకుమార్ కనుసన్నల్లోనే కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలు నడుస్తున్నట్టు ఏసీబీ అధికారులు నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. అలాగే బసవేశ్వరరావు వద్ద జరిగే రిజిస్ట్రేషన్లను కూడా రత్నకుమార్ కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు డాక్యుమెంట్ రైటర్లు ఏసీబీ అధికారులకు వివరించినట్టు సమాచారం. రిజిస్ట్రేషన్ల సమయంలో తామే మామూళ్లను వసూలు చేసి కార్యాలయం నుంచి ఇంటికి వెళ్లే సమయంలో ఎవరివాటాలను వారికి అందజేస్తామని డాక్యుమెంట్‌రైటర్లు అంగీకరించినట్టు సమాచారం. అలాగే ఏసీబీ అధికారులు బుధవారం సీజ్‌చేసిన సుమారు 20 డాక్యుమెంట్ల ఒరిజనల్ పత్రాలను జిల్లా రిజిస్ట్రార్‌కు ఏసీబీ అధికారులు అందజేశారు. అక్కడ నుంచి క్రయవిక్రయదారులకు వాటిని అందజేయనున్నారు.

నకళ్లను మాత్రం ఏసీబీ అధికారులు విచారణ నిమిత్తం తమ వద్ద వుంచుకున్నట్టు తెలిసింది. అంతేకాకుండా సీజ్‌చేసిన డాక్యుమెంట్లలోని వివరాల ప్రకారం క్రయ, విక్రయదారులను ఏసీబీ కార్యాలయానికి పిలిపించి వారివద్ద నుంచి వాగ్మూలం సేకరించాలనే భావనలో ఏసీబీ అధికారులు వున్నట్టు తెలిసింది. ఇప్పటి వరకూ ఎవరిపైనా కేసులు నమోదుచేయలేదని, విచారణ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలపై దృష్టిసారిస్తామని ఏసీబీ డీఎస్పీ కె.రామకృష్ణ ప్రసాద్ తెలిపారు.

బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

మహారాణి పేట : ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు హార్బర్ జోన్ ఏసీపీ కె.ప్రవీణ్ కుమార్ తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కేసు వివరాలు వెల్లడించారు. వన్‌టౌన్ ప్రాంతం కొత్త జాలరి పేట, పెయిన్‌దొరపేటలో సూరాడ ఆదిబాబు విఘ్నేశ్వర ఎస్‌పీఎల్ కాన్వెంట్ అండ్ ట్యూషన్ సెంటర్‌ను పదేళ్లుగా నిర్వహిస్తున్నాడు. ఇతడి వద్ద నర్సరీ నుంచి 5 వ తరగతి వరకు 20 మంది బాలికలు, 40 మంది బాలురు చదువుతున్నారు. అదే ప్రాంతానికి చెందిన 3వ తరగతి చదువుతున్న 8 ఏళ్ల బాలికతో ఆదిబాబు బుధవారం అసభ్యంగా ప్రవర్తించి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక తన తల్లిదండ్రులకు తెలపడంతో గురువారం ఉదయం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఐ ఉమాకాంత్ ఆధ్వర్యంలో ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణ అనంతరం కేసు నిర్ధారణ చేసుకుని నిందితుడు ఆదిబాబును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.



పోలీసుల అదుపులో నిందితుడు


గంభీరంలో గ్రావెల్ తవ్విన దృశ్యం

వర్షాభావంతో వెలవెల

నీరు లేక పంపింగ్ నిలిపివేత

ఆయకట్టుకు నీరు విడుదల అనుమానమే!


నీళ్లులేని గంభీరం

బేర్‌మంటున్న గంభీరం

ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

విశాఖనగరం శివారులో వున్న గంభీరం రిజర్వాయర్ నీరు లేక వెలవెలబోతుంది. వర్షాకాలంలో నిండుకుండలా వుండాల్సిన రిజర్వాయర్ లోపల అధికభాగం ఖాళీగా కనిపిస్తున్నది. నైరుతి సీజన్‌లో రెండు నెలల కాలం గడిచినా క్యాష్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురవలేదు. ఇటీవల కురిసిన అడపాదడపా వర్షాలకు రిజర్వాయర్ అడుగు భాగాన కొద్దిగా నీరు చేరింది. సాధారణంగా జూలై నెలాఖరుకు రిజర్వాయర్ నిండిపోతుంది. కిందనున్న ఆయకట్టుకు నీరు సరఫరా, విశాఖ నగరానికి తాగునీరు విడుదల చేసేవారు. ఈ ఏడాది ఇప్పటి వరకు వర్షాలు ఆశాజనకంగా లేకపోవడంతో రిజర్వాయర్‌లో ఆశించినంత నీరు చేరలేదు. ఫిల్టర్ పాయింట్ వద్ద కూడా అనుకున్నంత నీరు లేకపోవడంతో తాగునీటికి సంబంధించి పంపింగ్ ప్రారంభించడంలేదు.

రిజర్వాయర్ సామర్థ్యం 0.15 టీఎంసీలు. గతంలో రిజర్వాయర్ ఆయకట్టు 640 ఎకరాలు వుండేది. అయితే కిందనున్న మాగాణి ప్రాంతంలో ఎక్కువ భాగం వాణిజ్య, నివాస అవసరాలకు బదలాయించడంతో ప్రస్తుతం 250 ఎకరాలు మాత్రమే సాగులో వుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా. అయితే ప్రస్తుతం అంత ఆయకట్టు కూడా సాగులో లేదని రైతులు చెబుతున్నారు. ఒక పక్క వ్యవసాయ భూములకు నీరు, మరోవైపు నగరానికి రోజుకు రెండు ఎంజీడీల నీరు సరఫరాకు అనుగుణంగా జీవీఎంసీ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఏటా ఖరీఫ్‌లో ఒక పంటకు సాగునీరుతో పాటు ఆరు నెలల పాటు జీవీఎంసీకి తాగునీటి సరఫరా చేసేవారు. రిజర్వాయర్‌లో పూడిక తీయడానికి గడచిన వేసవిలో నీరు-చెట్టు కార్యక్రమంలో రూ. పది లక్షలు వెచ్చించారు. నీరు చెట్టు కింద 25 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వారు. దీంతో దాదాపు రెండెకరాల విస్తీర్ణంలో పూడిక తీశారు.

ఈ ఏడాది నైరుతి సీజన్ సగం రోజులు పూర్తయినా క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు లేకపోవడంతో అడుగు భాగాన తప్ప మిగతా ప్రాంతమంతా ఖాళీగా కనిపిస్తున్నది. దీంతో కిందనున్న ఆయకట్టుకు నీరు విడుదలకు అవకాశం లేకుండాపోయింది. వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్ నిండక నీరు విడుదలకు అవకాశం లేదని ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ప్రతి ఏడాది ఈసరికి రిజర్వాయర్ నిండిపోయి ఆయకట్టుకు నీరు విడుదల చేసేవాళ్లమన్నారు. అలాగే జీవీఎంసీ అధికారులు పంపింగ్ చేపట్టేవారన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షాలు కురిస్తేనే రిజర్వాయర్ నిండుతుందని వ్యాఖ్యానించారు.


జన్ ఆహార్ ఫుడ్ కోర్టును మూసివేయిస్తున్న దృశ్యం

రైల్వే స్టేషన్‌లో జన్ ఆహార్ మూసివేత

నాణ్యత, శుభ్రత లోపంపై అధికారుల కన్నెర్ర

విశాఖపట్నం : విశాఖ రైల్వేస్టేషన్ ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై గల జన్ ఆహార్ ఫుడ్ కోర్టును రైల్వే అధికారులు గురువారం అర్ధరాత్రి మూసివేశారు. నాణ్యత, పరిశుభ్రత పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అనేక లోపాలను గుర్తించిన నేపథ్యంలో కాంట్రాక్టర్ మహదేవ్ ఏజెన్సీ ఒప్పందం రద్దు చేస్తూ యుద్ధప్రాతిపదికన మూసివేతకు చర్యలు తీసుకున్నారు. జన్ ఆహార్ కాంట్రాక్టర్ మహదేవ్ ఏజెన్సీ ప్రతినిధులు అందుబాటులో లేని కారణంగా నోటీసులు అతికించి రాత్రి 12 గంటలకు మూసి వేసి వెంటనే ఖాళీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. క్యాస్‌రోల్ నుంచి నేలపై పడిన ఆహార పదార్థాని తిరిగి యథావిధిగా ప్యాక్ చేస్తున్నట్టు ఇటీవల హల్‌చల్ చేసిన వీడియో క్లిపింగ్‌లోని సిబ్బంది జన్ ఆహార్ చెందినవారుగా అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. అంతేగాకుండా శుభ్రతతో పాటు నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్పీఎఫ్, ఇతర శాఖ నుంచి రైల్వే సెక్షన్‌ల కింద 223 కేసులు నమోదు అయ్యాయి. వీటిపై పూర్తి విచారణ చేసిన రైల్వే అధికారులు కాంట్రాక్టర్ మహదేవ్ ఏజెన్సీ రద్దు చేస్తూ జన్ ఆహార్ ఫుడ్ కోర్టును మూసివేసారు. రైల్వే స్టేషన్ డైరక్టర్ పండా, ఆర్పీఎఫ్ ఏఎస్‌సీ అమిత్ దాస్ సమక్షంలో కాంట్రాక్టర్ మహదేవ్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేస్తూ జన్ ఆహార్‌ను గురువారం రాత్రి మూసివేయడం జరిగింది.

లైసెన్స్ కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

- ఆన్‌లైన్, ఈ సేవా కేంద్రాల్లోనే జారీ
- టెస్టింగ్‌కు వాహనం తెచ్చుకునే బాధ్యత వాహనచోదకులదే..
- డీటీసీ.. ఎస్.వెంకటేశ్వరరావు



విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం వచ్చే వారు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకోవాలని రవాణా శాఖ ఉప కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆర్టీఏ కార్యాలయం, గంభీరంలోని టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్ వద్ద ఎటువంటి స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికీ అనేకమంది వాహనచోదకులు స్లాట్ బుకింగ్ చేయకుండా నేరుగా టెస్టింగ్‌కు వస్తున్నారని తెలిపారు. ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి ముందు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో లేదా ఈ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే కొందరు స్లాట్ బుకింగ్ చేసుకుని ఫీజులు కార్యాలయంలో చెల్లిస్తున్నారని, దానివల్ల సమయం వృథా అవుతుందని, స్లాట్ బుకింగ్ సమయంలోనే అవసరమైన రుసుం చెల్లించాలని సూచించారు. డ్రైవింగ్ టెస్ట్‌కు వచ్చేవాళ్లు తప్పనిసరిగా వాహనం తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం, కారుకు కలిపి దరఖాస్తు చేసుకుంటే రెండు వాహనాలు తీసుకురావాల్సిన బాధ్యత వాహనచోదకుడిపైనే వుందన్నారు. నిత్యం వాహనచోదకులు వ్యక్తం చేస్తున్న పలు సందేహాలను ఆయన 'ఆంధ్రజ్యోతి' వద్ద ప్రస్తావించారు.

నెలలో రెండో శనివారం మాత్రమే సెలవు దినమని, మిగిలిన అన్ని శనివారాలు పని దినాలేనని, నిత్యం మధ్నాహ్నం రెండు గంటల వరకు కార్యాలయం పని చేస్తుందని స్పష్టం చేశారు. మాధవధార ప్రధాన కార్యాలయం సమీపంలోని డ్రైవింగ్ ట్రాక్‌లో ఎటువంటి పరీక్షలు నిర్వహించడం లేదని, తప్పనిసరిగా గంభీరంలోని ట్రాక్‌కు వెళ్లి లైసెన్స్, ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలన్నారు. ఎల్ఎల్ఆర్ గడువు తీరిన వారు మళ్లీ దాన్ని రెన్యువల్ చేసుకోవచ్చని, రెండోసారి రెన్యువల్ చేసుకునే వాళ్లు కంప్యూటర్ టెస్ట్‌కు హాజరు కానవసరం లేదని తెలిపారు. 16-18 ఏళ్ల వారికి జారీ చేసే 50 సీసీ ఇంజన్ సామర్థ్యం వున్న వాహనాలు మార్కెట్‌లో లేనందున ఆయా లైసెన్స్‌లు జారీ చేయడం లేదని వెల్లడించారు. ఒకవేళ అలాంటి లైసెన్స్ తీసుకుని మరో వాహనం నడిపితే ప్రాసిక్యూషన్ తప్పదని స్పష్టం చేశారు. అంతేగాకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు బీమా సదుపాయం వర్తించదన్నారు.

రిజిస్ట్రేషన్‌కు లంచాలు ఇవ్వొద్దు

- డాక్యుమెంట్ రైటర్‌కు రూ.500 చాలు
- అంతకు మించి అడిగితే ఫిర్యాదు చేయండి
- ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్



(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

స్థిరాస్తుల లావాదేవీలు రిజిష్టర్ చేసుకునేటపుడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎవరికీ లంచాలు ఇవ్వవద్దని విశాఖపట్నం ఏసీబీ డీఎస్పీ కింజరాపు రామకృష్ణప్రసాద్ సూచించారు. ఆయన 'ఆంధ్రజ్యోతి 'తో గురువారం మాట్లాడారు. లంచాలు వసూలు చేయడానికి డాక్యుమెంట్ రైటర్లను దళారులుగా సబ్ రిజిస్ట్రార్లు ఉపయోగించు కుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా స్థిరాస్తిని, ఒప్పందాన్ని రిజిష్టర్ చేసుకోవాలనుకుంటే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వాటికి సంబంధిం చిన వివరాలు వున్నాయని, ఆ నమూనా ప్రకారం వివరాలు నమోదు చేసి సబ్ రిజిస్ట్రార్‌కు సమర్పించుకోవచ్చన్నారు. అవన్నీ పెద్ద తంతు అనుకుంటే... ఏ డాక్యుమెంట్ రైటర్‌తోనైనా ఆ పత్రాలు రాయించుకొని రూ. 300 నుంచి రూ.500 వరకు ఇస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు మొత్తం చలానా రూపంలో బ్యాంకులో కడతారు కాబట్టి ఆపై రూపాయి కూడా ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదన్నారు. డాక్యుమెంట్‌ను వివరాలతో సహా రిజిస్ట్రేషన్‌కు కార్యాలయంలో సమర్పిస్తే తప్పనిసరిగా దానిని సబ్ రిజిస్ట్రార్ నమోదు చేయాల్సిందేనన్నారు. అలా కాకుండా లంచం ఇవ్వనిదే రిజిస్ట్రేషన్ జరగదని చెబితే... నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు కూడా వుంటారని, వారికి లంచం డబ్బులు ఇమ్మంటారని, అటువంటి వివరాలు తెలిసినా ఏసీబీకి సమాచారం ఇవ్వాలని కోరారు. డాక్యు మెంట్ రైటర్లను అసలు కార్యాల యంలోకి రానివ్వకూడదని, కానీ ఇక్కడ వారితోనే అన్ని పనులు చేయిం చుకుంటున్నట్టు అర్థమవుతోందన్నారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేసినపుడు స్టాంపు వెండర్, డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేటు వ్యక్తులు కూడా వున్నారని, వారందరి నుంచి సమాచారం సేకరిస్తున్నా మన్నారు.

ఆ ఇద్దరు కీలకమా?

జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినపుడు ఏసీబీ అధికారులకు రూ.2.21 లక్షల నగదు లభ్యమైంది. ఒక బాక్సులో డాక్యుమెంట్లతో పాటు నగదు లభించిం ది. అలాగే అటెండర్ నారాయణప్పడు ద్విచక్రవాహనం లోను భారీగా నగదు బయటపడింది. సిబ్బందికి ఇచ్చే లంచా లను, డాక్యుమెంట్‌పై స్టాంపు (ముద్ర) వేసేటపుడు ఇచ్చే సొమ్మును నారాయణప్పడు ఎప్పటికపుడు తన వాహనం లోని డిక్కీలో దాస్తున్నట్టు ఏసీబీ అధికారులకు సమాచారం వుంది. ఆ మేరకు వారు వాహనం డిక్కీని తెరవమనినారాయణప్పడును కోరితే... తాళం లేదనిబుకాయించాడు. దాంతో వారు దాన్ని బలవంతంగా తీసి చూడ గా నగదు దొరికింది. ఈ రెండు ఆధారాలతో అటు జాయింట్-1 రత్నకు మార్‌పైనా, ఇటు అటెండర్ నారాయ ణప్పడు పైనా కేసులు పెట్టే అవకాశం వుందని తెలుస్తోంది. స్టాంపు వెండర్ సత్యనారాయణ, డాక్యుమెంట్ రైటర్ హనుమంతు ప్రైవేటు వ్యక్తులు కావడ ంతో వారిని సాక్షులుగా మాత్రమే ఉపయోగించుకుంటారని సమాచారం.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్ప్రిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

రక్తమోడిన రహదారి

అనకాపల్లి వద్ద ఆటోలు ఢీకొని ముగ్గురు మృతి


మృతి చెందిన చిన్నారి


నుజ్జయిన ఓ ఆటో

అనకాపల్లి టౌన్ : మండలంలోని తుమ్మపాల సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. తుమ్మపాల సమీపంలోని టింబర్ డిపో వద్ద అన కాపల్లి నుంచి చోడవరం వైపు వెళుతున్న ఆటో, అదే మార్గంలో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు...అనకాపల్లి మండలంలోని రామాపురం కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ కొప్పలసత్తిబాబు బుధవారం ఆయన భార్య నారాయణమ్మ,కుమార్తెలు హిమబిందు, చిన్నారితో కలిసి చోడవరంలో జరిగిన వివాహానికి వెళ్లారు. తిరిగి గురువారం ఉదయం అక్కడి నుంచి స్వగ్రామానికి వస్తుండగా అనకాపల్లి పట్టణ సమీపంలో చోడవరంలోని గాంధీగ్రామ్‌కు చెందిన వి. స్వరాజ్యలక్ష్మి, ఆమె కుమార్తె హారిక ఎక్కారు.ఆటో మార్టూరు జంక్షన్‌దాటి తుమ్మపాల వస్తుండగా టింబర్ డిపో వద్ద అనకాపల్లి నుంచి చోడవరం వైపు బియ్యం లోడుతో వెళుతున్న ఆటో వేగంగా వచ్చి ఢీ కొంది. దీంతో సత్తిబాబు ఆటోలో ప్రయాణిస్తున్న చోడవరం మండలం పీఎన్‌పేట గ్రామానికి చెందిన సత్యనారా యణ అక్కడిక్కడే మృతి చెందగా సత్తిబాబు, ఆయన భార్యనారాయణమ్మ, కుమార్తెలు హిమబిందు, చిన్నారితో పాటు స్వరాజ్యలక్ష్మి, హారిక తీవ్రంగా గాయపడ్డారు. అలాగే బియ్యం లోడుతో ఉన్న ఆటోలో డ్రైవర్ బొట్టా కుంచారావు,గజపతినగరానికి చెందిన గన్నేపల్లి ఫణీంద్ర, కె.ముత్యాలనాయుడు, దాడి నరసింగరావుకి కూడా తీవ్ర గా యాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని పట్టణంలోని ఎన్‌టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఇందులో స్వరాజ్యలక్ష్మి,హారిక,ముత్యాల నాయుడు, నరసింగరావు, కుంచారావు, చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ స్వరాజ్యలక్ష్మి, చిన్నారి మృతి చెందారు.కాగా సత్యనారాయణ స్వగ్రామం పీఎన్‌పేట. ఆయన ఎలమంచిలి మండలం లోని పులపర్తి విశాఖ డెయిరీలో ఎలక్ట్రీషిన్‌గా పని చేస్తున్నారు. ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ మూడు శాఖల.. లోగుట్టుపై 'సిట్' ఆరా!

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులపై ఇప్పటికే సిట్‌కు అందిన ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో అనేక ప్రభుత్వ శాఖలకు కేటాయించిన ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసి కళ్ల ముందే నిర్మాణాలు చేపట్టినా ఆయా శాఖల్లో కనీస చలనం లేకుండా పోయింది. వాస్తవానికి ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే నెంబర్లతో సహా పూర్తి వివరాలను ఏటా స్థానిక రిజిస్ట్రేషన్ల శాఖకు రెవెన్యూశాఖ పూర్తి వివరాలు అందజేయాల్సి వుంది. ఎవరైనా ఆయా స్థలాల రిజిస్ట్రేషన్ల కోసం వస్తే అధికారులు అభ్యంతరం చెప్పాలి. అయితే జిల్లాలో చాలా ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలు కొన్నేళ్లుగా రిజిస్ట్రేషన్ల శాఖకు ఇవ్వడం లేదని సిట్ పరిశీలనలో వెల్లడైనట్టు తెలిసింది.

విశాఖ గ్రామీణ మండలానికి వస్తే 2009 నుంచే ప్రభుత్వ భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చి, వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాల్సివుండగా అది జరగలేదు. తాజాగా అధికారులు ప్రభుత్వ భూముల వివరాలు పొందుపర్చాల్సిన 22ఏ సమగ్ర రికార్డులను తయారు చేశామని చెబుతున్నారు. అసలు ఆ రికార్డులను ఇంతవరకు ఎందుకు తయారు చేయకపోవడానికి కారణాలు ఏమిటి? అనే దారిపై సిట్ ఆరా తీస్తున్నది. ఫిర్యాదులున్న ప్రతి రిజిస్ట్రేషన్ విషయంలోనూ సిట్ అధికారులు ఇప్పటికే వివరాలు సేకరించి విచారణ జరుపుతున్నారు.

విశాఖ గ్రామీణ రెవెన్యూ మండలాల పరిధిలో అటవీ శాఖ, టూరిజం, ఇతరత్రా ప్రభుత్వ శాఖలకు కొన్నేళ్లుగా పెద్ద ఎత్తున భూముల కేటాయింపులు జరిగాయి. ఆయా భూముల విలువ అపరిమితంగా పెరిగిపోయాయి. ఎంతో విలువైన ఆయా భూముల పూర్తి వివరాలు పరిధిలోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో లేవు. పైగా కార్యాలయానికి వచ్చే రిజిస్ట్రేషన్ల విషయంలో స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే రిజిస్ట్రేషన్ చేసే విధానం లేకపోవడం, రిజిస్ట్రేషన్లు చేసుకోడానికి వచ్చే వారు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలే ఆధారంగా వ్యవహారాలు సాగించడంతోనే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సిట్ భావిస్తున్నది. రికార్డుల్లో సర్వే నెంబర్ల ఆధారంగా మార్కెట్ విలువ కట్టి స్టాంప్‌డ్యూటీ ఫీజు వసూలు చేసి రిజిస్ట్రేషన్లు కానిచ్చేస్తున్నారు. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములపై కన్నేసిన కొందరు భూమాయగాళ్లు, రెవెన్యూ శాఖతో లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకొని ఎడాపెడా క్రయవిక్రయాలు జరిపేయడం, దీనివెనుక ఆ మూడు శాఖల పాత్రపై సిట్ విచారణలో స్పష్టమైనట్టు తెలుస్తున్నది. తాజాగా విశాఖ గ్రామీణం, భీమిలి రెవెన్యూ మండలాల పరిధిలో మాన్సాస్, దేవాదాయ, అటవీ, శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను వన్‌బీ రికార్డుల్లో పదేపదే మార్పులు చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, పాసు పుస్తకాలు పొందడం వంటి అక్రమాలు చాపకింద నీరులా సాగిపోయాయి.

నగర పరిధిలో మండలాల్లోనే అధికం

విశాఖ గ్రామీణం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, గాజువాక, అనకాపల్లి మండలాల పరిధిలో భూముల విలువ అమాంతంగా పెరిగిపోవడంతో భూమాయగాళ్లు ఆయా మండలాలపైనే ప్రధానంగా కన్నేసి పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపారు. ఆయా మండలాల్లో ప్రభుత్వ శాఖలకు కేటాయించిన సుమారు ఐదు వందల ఎకరాలకు సంబంధించిన భూములకు తప్పుడు మార్గంలో హక్కు పత్రాలు పొందిన భూమాయగాళ్లు ఆ భూములు తమకే చెందుతాయంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుమారు 60కి పైగా భూ వివాదాలు ప్రైవేటు వ్యక్తులకు, రెవెన్యూ శాఖకు మధ్య కోర్టుల్లో కొనసాగుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సిట్ కోర్టు కేసుల వివాదంలో తలదూర్చకపోయినా అసలు ఆ భూముల కేటాయింపుల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూ సర్వే శాఖలు అప్పట్లో లోపాయకారిగా జరిపిన వ్యవహారాల లోగుట్టును తవ్వేపనిలో పడింది.

అక్రమ రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలపై నిఘా

నగర పరిధిలోని కొమ్మాది, మధురవాడ, భీమిలి, పెందుర్తి, ఆనందపురం, గాజువాక మండలాల్లో ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ శాఖకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు చేయించుకొని పలుచోట్ల ఇప్పటికే పక్కా నిర్మాణాలు చేపట్టారు. భీమిలి, ఆనందపురం, విశాఖ గ్రామీణ మండలాల్లో ప్రభుత్వ భూముల్లో పాగావేసిన పలువురి వివరాలు సేకరించి సిట్ విచారణ సాగిస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల రికార్డుల తారుమారు దొడ్డిదారి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించిన రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే శాఖల్లో గతంలో పనిచేసి రిటైర్డ్, ప్రస్తుతం పని చేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దారు, సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉద్యోగులు అప్పట్లో గుట్టుగా సాగించిన లోపాయకారి వ్యవహారాలపై సిట్ కూపీ లాగుతున్నది. ఇప్పటికే ఇద్దరు తహసీల్దార్లపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేసిన సిట్ మిగిలిన ఫిర్యాదులపై విచారణలో క్రిమినల్ కోణంపై పూర్తి వివరాలు సేకరించింది. జిల్లాలో 30 మందికిపై తహసీల్దార్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్‌ను సిట్ కోరడంతో ఆ మూడు శాఖల ఉద్యోగుల్లో వణుకు మొదలైంది.

ఆర్డీవో వెంకటేశ్వర్లుపై బిగుస్తున్న ఉచ్చు

- ఆయన జారీచేసిన ఉత్తర్వులపై దర్యాప్తునకు ఆదేశం
- ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల నియామకం

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): విశాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు ఎదుర్కొంటున్న ఆరోపణలపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారు.ఈనాం, సింహాచలం దేవస్థానం భూముల విషయంలో ఆర్డీవో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఉత్తర్వులు జారీ చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై ఇదే విషయమై సిట్‌కు కూడా ఫిర్యాదులు అందాయి.

దీనిపై వాస్తవాలను తెలుసుకొనేందుకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించినట్టు తెలిసింది. ఇటీవల విశాఖ ఆర్డీవో కార్యాలయం నుంచి భూముల విషయంలో జారీ అయిన అన్నిరకాల ఉతర్వులు సక్రమమా..? లేదా నిబంధనలు ఉల్లంఘన జరిగిందా? అనే దానిపై ఎస్‌డీసీలు సమగ్ర వివరాలు సేకరించి కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నారు. ఆర్డీవోపై అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ సిట్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో షోకాజ్ నోటీసులు జారీకి సిద్ధమవుతున్న తరుణంలో ఆర్డీవోపై ఇతరత్రా ఫిర్యాదులపై కలెక్టర్ ఇద్దరు ఎస్‌డీసీలను నియమించడం రెవెన్యూ ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

సిటీ డైరీ

- ఉదయం 9.30 గంటలకు వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో రక్తదాన శిబిరం
- ఉదయం 9.30 గంటలకు విశాఖ వ్యాలీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు
- ఉదయం 10.30 గంటలకు ఊర్వశి కూడలిలో హక్కుల విలువల పరిరక్షణ కోరుతూ ప్రదర్శన
- ఉదయం 11 గంటలకు ఏయూ ఫిజిక్స్ విభాగంలో ప్రెషర్స్ డే వేడుకలు
- ఉదయం 11 గంటలకు ఏయూ హిందీ విభాగంలో పుస్తకావిష్కరణ
- మధ్యాహ్నం 12.30 గంటలకు పోర్టు ప్రధాన కార్యాలయంలో మేజర్‌పోర్టు అథారిటీ బిల్లు ఉపసంహరణ కోరుతూ ధర్నా
- సాయంత్రం 5 గంటలకు ఏయూ కామర్స్ విభాగం హాలులో మళ్ల జగన్నాథం సాహిత్య పురస్కార ప్రదానం

విక్రమ్ దమీజా హత్య కేసులో నిందితుని అరెస్ట్

ఆశీల్‌మెట్ట : విక్రమ్ దమీజా హత్య కేసులో నిందితుడు జాకీ అన్వర్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల బీచ్‌రోడ్డులోని సీసర్స్ అపార్ట్‌మెంట్‌లోకి దుండగులు ప్రవేశించి విక్రమ్ దమీజాను హత్య చేసిన విషయం తెలిసిందే. హత్య చేసిన తరువాత నిందితుడు జార్ఖండ్ వెళ్లిపోయాడు. పోలీసు బృందం అక్కడ అతనిని అరెస్ట్ చేసి నగరానికి తీసుకొచ్చి రిమాండ్‌కు తరలించింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అను

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పించన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.



రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 5, 19, 23, 27, అక్టోబర్ 7 తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 10 తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.0	25.0
విమానాశ్రయం	34.8	27.0

శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30 గంటలకు 71, ఎయిర్‌పోర్టులో 76, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 81, ఎయిర్‌పోర్టులో 70 శాతంగా నమోదైంది.

ఎల్‌ఐసీ క్రీడా సంబరం

విశాఖపట్నం (స్పోర్ట్సు): భారత జీవిత బీమా సంస్థ విశాఖ డివిజన్ నిర్వహిస్తున్న ఎల్‌ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ క్యారమ్స్, చెస్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలను జీవీఎంసీ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్ బెలూన్లను గాల్లో ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక జోనల్ స్థాయి పోటీలను విశాఖలో నిర్వహించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకకు చెందిన 17 డివిజన్ల నుంచి క్రీడాకారులు పాల్గొనడం విశేషమన్నారు. ఇటువంటి టోర్నీలు వర్ధమాన, ఔత్సాహిక క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఉద్యోగాలు చేస్తూ క్రీడల్లో రాణించడం అభినందనీయమని, వారు తమ పిల్లలను కూడా చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరతారని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. అనేక ఉన్నత స్థాయి టోర్నీల నిర్వహణతో విశాఖ క్రీడారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం అంతర్జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణులు ఎస్.అపూర్వ, పి.నిర్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసీ రీజనల్ మేనేజర్ హైదరాబాద్ కె.విద్యనాథ్, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డీవీఎస్‌వై శర్మ, మేనేజర్ (పీఅండ్ఐఆర్) ఎ.నాగేంద్రకుమార్, స్పోర్ట్సు ప్రమోషనల్ బోర్డు సభ్యులు ఎంవీఎన్ కిషోర్‌కుమార్, జీఏ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.



బెలూన్లను ఎగురవేసి పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు

ఘనంగా సౌత్ సెంట్రల్ జోనల్ క్యారమ్స్, చెస్ పోటీలు ప్రారంభం

అంతర్జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణులు అపూర్వ, నిర్మలకు సత్కారం



కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శన



సన్మాన గ్రహీతలు అపూర్వ, నిర్మల




విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

క్యారమ్స్ తొలి రోజు ఫలితాలు

పురుషుల విభాగంలో ఎ.సుధాకర్, ఎస్.సత్యనారాయణ, బి.అజయ్‌కుమార్, పీవీ ప్రసాద్, డీఎన్ శివదాస్, భీమన్న, వీరలింగం. మహిళల కేటగిరీలో టి.సునంద, జీవీ పద్మావతి, అమలాదేవి, వీకే కాగిమల్లి గెలుపొందారు.

చెస్ తొలిరోజు ఫలితాలు

మహిళల విభాగంలో రాధికా దేవి, రేణుకా కుమారి, రాధాకుమారి. పురుషుల విభాగంలో కె.నారాయణ భట్, ఆర్.శ్రీధర్, ఎస్ఎం.రవిప్రకాష్ తలో రెండు పాయింట్లు సాధించారు.



ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

13 నుంచి కృష్ణాష్టమి వేడుకలు

మహారాణిపేట: ఇస్కాన్ సాగర్‌నగర్‌లో ఈ నెల 13 నుంచి 16 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభు తెలిపారు. గురువారం స్థానిక హోటల్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ ప్రార్థన మందిరం ప్రాంగణంలో 13న శ్రీకృష్ణ లీలలు, 14న శ్రీకృష్ణ దామోదరం నృత్య రూపకాలు, 15న కృష్ణాష్టమి రోజున వేకువజాము 4 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాతాజీ నితాయి సేవిని, ఎంవీ రాజశేఖర్ పాల్గొన్నారు.

13న తెలుగుతల్లి శోభాయాత్ర

జగదాంబ సెంటర్: ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలు, అంగన్‌వాడీ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం సరికాదని తెలుగుదండు సమన్వయకర్త పరవస్తు ఫణిశయన సూరి అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరును నిరసిస్తూ తెలుగుదండు ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆర్కే బీచ్‌లో కాళీమాత ఆలయం నుంచి తెలుగుతల్లి శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధి సింహాద్రి అప్పడు, వై.వి.ఎస్. శర్మ, నాగేశ్వరరావు, జగత్‌రావు, ఆచార్య విశ్వేశ్వరం, సాయికిరణ్, వేద భాస్కరం పాల్గొన్నారు.

గర్భిణులను చైతన్యవంతం చేయాలి

● వైద్య సేవలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు ● కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోనే మాతృ మరణాలు ఎక్కువగా సంభవిస్తున్న నేపథ్యంలో గర్భిణులను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం మాతా, శిశు మరణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామస్థాయిలో ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు వంటి పటిష్ఠమైన వ్యవస్థ ఉందన్నారు. గర్భిణులు అనారోగ్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో ముగ్గురు, జూన్ నెలలో ఏడు మాతృమరణాలు సంభవించాయన్నారు. కేజీహెచ్ గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సంధ్య ప్రతి కేసు గురించి కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. సీలేరు పీహెచ్‌సీ పరిధిలోని మహిళ మరణానికి కారకులైన వారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అరకు గన్నెల పీహెచ్‌సీ పరిధిలో మే నెలలో గిరిజన మహిళ మరణానికి కారకులపై, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ నాయక్, డీఐసీవో డాక్టర్ వసుంధర, జిల్లాలో వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

నివాసాలకు చేరువలో డస్ట్‌బిన్‌తో ఇబ్బంది



జీవీఎంసీ 17వార్డు పరిధి చినవాల్తేరు నేతాజీవీధిలో ఎస్‌బీఐ ఏటీఎం ఎదురుగా నివాసాల ముందు డస్ట్‌బిన్ పెట్టారు. ఇది నిండిపోయి వారాలు గడిచినా చెత్త డంపింగ్ యార్డుకు తరలించడం లేదు. దీంతో స్థానికులు దీనిపక్కనే చెత్త, ఇళ్ల వ్యర్థాలు వేస్తున్నారు. అందులోని ఆహారాన్ని వెతుకుతూ కుక్కలు, పశువులు చెత్తను విరజిమ్ముతున్నాయి. కుక్కలు, పశువులు, పందులు అక్కడే గుంపులుగా ఉంటున్నాయి. వీటి నుంచి వచ్చిన మలమూత్రాలు కూడా అక్కడే పేరుక పోతున్నాయి. దుర్గంధంతో స్థానికులు సతమతమవుతున్నారు. కొద్ది దూరంలో ఉన్న ఖాళీ స్థలంలోకి డస్ట్‌బిన్ మార్చాలని జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పందించాలి.

- వాణి, చినవాల్తేరు

కాలువలో మొక్క పడి నిలిచిన నీరు



మద్దిలపాలెం వెంకటేశ్వర అపార్టు మెంట్ వెనుక ఉన్న కాలువలో నీరు నిలిచిపోయింది. డ్రైనేజీ మధ్యలో వేప చెట్టు మొదలు పడి ఉంది. దీనివల్ల ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు దిగువకు పోయేందుకు వీలులేకుండా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యర్థాలు ఈ మెదలుకు తగిలి అక్కడే నిలిచిపోతున్నాయి. వర్షం కురిస్తే నీరు పొంగి రోడ్డుపైకి, పక్కనే ఉన్న ఇళ్లల్లోకి వచ్చేస్తోంది. సమస్య జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

- కె.కృష్ణ, మద్దిలపాలెం

జీవో 279 సీఐటీయూ పుణ్యమే

జీవీఎంసీ గుర్తింపు యూనియన్

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణ పనులను ఏజెన్సీలకు అప్పగించేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం జారీచేసిన జీవోనంబర్ 279 సీఐటీయూ నాయకుల పుణ్యమేనని జీవీఎంసీ గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు ఆరోపించారు. గుర్తింపు సంఘం కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కార్మికుల హక్కులను కాలరాసేలా వున్న జీవో నంబర్ 279ను వ్యతిరేకిస్తూ కోర్టులో తాము కేసు వేస్తే సీఐటీయూ నేతలు మాత్రం కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఆనందరావు అండ్ కో ఒక్కో పారిశుధ్య కార్మికుడి నుంచి నెలకు రూ.వెయ్యి చొప్పున రూ.30 లక్షలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అయితే సీఐటీయూ నేతలు తాము వసూలు చేస్తున్నట్టు ఆరోపించడం విచారకమన్నారు. జీవో నంబర్ 279కి నిరసనగా ఈనెల 22న సామూహిక సెలవు పెట్టి నిరసన తెలుపుతామని ప్రకటించారు. అదే డిమాండ్‌తో విజయవాడలో ఈనెల తొమ్మిది నుంచి జరుగుతున్న రాష్ట్రస్థాయి రిలే నిరాహారదీక్షల్లో జీవీఎంసీ కార్మికులు 25 మంది విజయవాడ వెళ్లి శుక్రవారం దీక్షలో కూర్చొంటున్నారని తెలిపారు.

లక్ష్యాలకు అనుగుణంగా జ్ఞానాభివృద్ధి



శ్రీనివాస సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఎంవీపీ కాలనీ: యువతరం ఉన్నత లక్ష్యాలు ఏర్పాటుచేసుకుని అందుకు అనుగుణంగా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని పూణేకు చెందిన పబ్‌మేటిక్ సంస్థ క్యూఏ డైరెక్టర్ శ్రీనివాస సుబ్రహ్మణ్యం పీసపాటి అన్నారు. గురువారం ఉదయం ఏయూ కంప్యూటర్‌సైన్స్ విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రోగ్రామింగ్, టెస్టింగ్ విభాగాల మధ్య వ్యత్యాసం తగ్గిపోతోందన్నారు. ఈ పరిస్థితుల్లో టెస్టింగ్ రంగాన్ని ఉపాధిగా మార్చుకోవడం అవసరమన్నారు. ప్రస్తుతం డెవలపర్స్‌తో సమాన వేతనాలను టెస్టింగ్ నిపుణులు అందుకోవడం జరుగుతోందన్నారు. విభిన్న నైపుణ్యాలు కలిగిన వారికోసం సంస్థలు అన్వేషిస్తున్నాయన్నారు. వీటికి అనుగుణంగా యువతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆటోమేషన్ టూల్స్‌ను వినియోగించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం శ్రీనివాస సుబ్రహ్మణ్యంను ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కళాశాల బీకాం విద్యార్థుల ఫ్రెషర్స్ డే



సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా విద్యార్థుల నృత్యం

ఎంవీపీ కాలనీ: గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం విద్యార్థుల ఫ్రెషర్స్ డే గురువారం జరిగింది. సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామమోహనరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ జాబ్ మార్కెట్‌లో బీకాం విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కంప్యూటర్ ఆధారిత ప్రతిభా పాటవాలు సాధించిన విద్యార్థులు మంచి వేతనంతో స్థిరపడతారన్నారు. ఈ కార్యక్రమంలో డి.వి.ఎస్.కామేశ్వరరావు, ఆచార్య ఎస్.కె.వి.సూర్యనారాయణరాజు, డాక్టర్ ఎం.ఎఫ్.రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

బయోటెక్నాలజీ రంగం అభివృద్ధికి ఏపీ అనుకూలం



లంక శ్రీనివాస్‌కు జ్ఞాపిక అందిస్తున్న గీతం వీసీ

సాగర్‌నగర్: బయోటెక్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో పుష్కలంగా ఉన్నాయని గీతం విశ్వవిద్యాలయం వేదికగా గురువారం ప్రారంభమైన ఏపీ బయో-2017 అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. సదస్సుకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు బయోటెక్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ లంక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ రంగానికి విశాఖ వెన్నెముకగా మారిందని, ఇదే భవిష్యత్తులో భారతీయ బయోటెక్నాలజీ రంగానికి అనుకూలిస్తుందని పేర్కొన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎమ్ఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, సెంటర్ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్ ప్రొఫెసర్ ఎంకే గంగూలీ మాట్లాడుతూ బయోటెక్నాలజీ రంగం అభివృద్ధి చెందాలంటే ఇంజనీరింగ్, మేథమెటిక్స్, నానోటెక్నాలజీ వంటి వివిధ విభాగాలను సమన్వయం చేస్తూ కళాశాలల్లో బోధన జరగాలని సూచించారు. మెడికల్, అగ్రికల్చరల్, డెయిరీ రంగాలను అనుసంధానం చేస్తూ భవిష్య అవసరాలకు తగిన విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించాలన్నారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఇండో అమెరికా సెంటర్ ఫర్ నాన్ కమ్యూనికబుల్ డిసీజస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంజయ్ వీ మల్‌హోత్రా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ గీతంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసిందని దీనికి తమ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం సహకారం అందిస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం సలహాదారు ప్రొఫెసర్ టిఎస్.రావు ప్రత్యేక ప్రసంగం చేశారు. గీతం వైస్ చాన్సలర్ ఎంఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలకు పరిష్కారం చూపగలదన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో 70 వరకు బయోటెక్నాలజీ ఆధారిత పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయన్నారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి , కో-కన్వీనర్ డాక్టర్ ఆర్.సత్యనారాయణ, సదస్సు వివరాలను అందజేసారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ఎం.గంగాధరరావు, ప్రొవైస్-చాన్సలర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సులో భాగంగా 11వ తేదిన జరిగే సీఈవోల సమావేశంలో ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈవో జె.కృష్ణకిషోర్ పాల్గొంటారు.

సీజెడ్‌ఏ సభ్యుడు సింగ్ నేడు జూకి రాక

ఆరిలోవ: సెంట్రల్ జూ అథారిటీ (సీజెడ్‌ఏ) సభ్యుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి బి.ఎన్.సింగ్ శుక్రవారం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలను సందర్శించనున్నారు. హుద్‌హుద్ తుఫాన్ అనంతరం జూకి నష్టం నేపథ్యంలో ప్రపంచ బ్యాంకు నిధులిచ్చేందుకు ముందుకు వచ్చిన సందర్భంగా ఇటీవల ఆ బ్యాంకు ప్రతినిధులు జూ అంతటినీ సందర్శించారు. అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు సింగ్ కూడా జూ పరిస్థితిని తెలుసుకునేందుకు వస్తున్నట్లు జూ వర్గాలు తెలిపాయి. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో సింగ్ జూని సందర్శించి అన్ని మోటులను పరిశీలిస్తారు.

నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి అవార్డు



అవార్డు అందుకుంటున్న నగేష్, నరసింహదాస్

ఆరిలోవ: హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అసోచం అవార్డు లభించింది. ఢిల్లీలో బుధవారం సాయంత్రం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర ప్రావీణ్యాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్‌ప్రతాప్ రూడీ చేతులు మీదుగా ఈ అవార్డును సంస్థ కార్యదర్శి కె.నగేష్, సంస్థ ఇన్‌చార్జి సి.వి.నరసింహదాస్ అందుకున్నారు. ఆరిలోవలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభించిన ఎనిమిది నెలల కాలంలోనే వివిధ కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో విజయం సాధించినందుకే ఈ అవార్డు లభించింది. సబ్జెక్టు పరంగా విభిన్న అంశాలలో సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడడం వల్ల అవార్డు వచ్చిందని తెలిపారు.

టీడీపీలోకి కాంగ్రెస్, వైసీపీ నుంచి వలసలు



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న వెంకటపట్టాభిరామ్

ఎంవీపీ కాలనీ: గ్రేటర్ ఏడో వార్డుకు చెందిన కాంగ్రెస్, వైసీపీ కార్యకర్తలు పలువురు గురువారం తెలుగుదేశం పార్టీ లో చేరారు. వార్డుకు చెందిన వాసుపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెండు పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పట్టాబిరామ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గొలగాని పోలారావు, బైరెడ్డి పోతన్నరెడ్డి, మళ్ల అప్పలరాజు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హాస్టల్ ఉద్యోగుల క్రీడా పోటీలు

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం హాస్టల్ ఉద్యోగుల క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. టగ్ ఆఫ్ వార్, క్యారమ్స్, వాలీబాల్, మహిళలకు గానం, మ్యూజికల్ ఛైర్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఏయూ హాస్టల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఒమ్మి అప్పారావు, గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డిలు తెలిపారు. విజేతలకు ఆగస్టు 15న బహుమతుల ప్రదానం చేస్తామన్నారు.

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు: 0891- 2731250, 2711725



• డ్రైనేజీపై పలకలు ఏర్పాటు చేయాలి



అల్లిపురం జంక్షన్ కారంత్స్ హోటల్ రోడ్డులో డ్రైనేజీపై పలుచోట్ల సిమెంట్ పలకలు ఏర్పాటు చేయాలి. పాదచారులు రాక పోకలకు వీలు కల్పించాలన్న ఉద్దేశంతో జీవీఎంసీ ఈ డ్రైనేజీపై పలకలు ఏర్పాటు చేసే పని చేపట్టింది. అయితే దీన్ని అసంపూర్తిగానే వదిలేసింది. దీంతో స్థానికులు ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారు. డ్రైనేజీమీద పూర్తిస్థాయిలో పలకలు ఉన్నాయని దానిమీదుగా నడిచి వెళ్తూ ఖాళీగా ఉన్న చోట డ్రైనేజీలో పడుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కువ మంది ఇలాంటి ప్రమాదాలకు గురవుతున్నారు. పూర్తి స్థాయిలో పలకలు ఏర్పాటు చేయాలని గతంలోనే జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– ఎస్‌వీ గోపాల్, అల్లిపురం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పలు పోటీల్లో విజేతలకు బహుమతులు

డాబాగార్డెన్స్, ఆగస్టు 10 : శ్రీ సాయి సరిగమప ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ మహ్మాతాగాంధీ ఉన్నత పాఠశాలలో వక్తృత్వ, పాటలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు సంస్థ ప్రతినిధులు హర్షవల్లీ, రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.లక్ష్మణ్‌లు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దేవాదాయ శాఖ డీసీ మూర్తి

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

- దేవాదాయ శాఖ డీసీ మూర్తి
- ఘనంగా టర్నర్ చౌల్ట్రీలో వనం- మనం

వన్‌టౌన్: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం- మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం- మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో దేవతా వృక్షాలైన రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాటిని నాటడంతో పాటు పరిరక్షణ బాధ్యతను ఆలయ సిబ్బంది చూసుకోవాలని సూచించామన్నారు.

ఈ కార్యక్రమంలో టర్నర్ చౌల్ట్రీ ఈవో అల్లు జగన్నాథరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్, దేవాదాయ శాఖ ఈవోలు రామాబాయి, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

జగదాంబ సెంటర్ : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని జోన్-3 ఏపీడీ నాగమణి సూచించారు. సూర్యాబాగ్‌లోని జోన్ 3 కార్యాలయంలో గురువారం సబ్సిడీ రుణాల దరఖాస్తుదారులకు బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు చేయూత నిచ్చేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నదన్నారు. విజయా బ్యాంక్ మేనేజర్ కేశవ్ మాట్లాడుతూ రుణం తీసుకున్నాక సకాలంలో చెల్లిస్తే అందరికీ మేలు జరుగుతుందన్నారు. అనంతరం పలు బ్యాంకుల మేనేజర్లు దరఖాస్తుదారులతో మాట్లాడి వారి దరఖాస్తులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు మేనేజర్లు, అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



దరఖాస్తుదారులు పరిశీలిస్తున్న బ్యాంకర్లు

కనకమహాలక్ష్మికి కుంకుమ పూజలు

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయ దాతలతో శ్రావణ లక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజ చేశారు. సుమారు 50 మంది ఉభయదాతలు ఈ ప్రత్యేక పూజ జరిపించుకున్నారు. ఆలయ మండపంలో లక్ష్మీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఘనంగా దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: స్థానిక నికోలస్, దయాస్, రాస వీధుల్లో గురువారం రాత్రి దేవమాత తేరును ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు దేవమాతను స్మరిస్తూ గీతాలను ఆలపించారు. అంతకు ముందు వీరంతా చర్చిలో జరిగిన దివ్య పూజాబలిలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానికంగా ఉన్న మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన ఉద్యమం గురువారం నాటికి 51వ రోజుకు చేరింది. రెవరెండ్ ఫాదర్ రాజకుమార్, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



ప్రతిమలు తయారు చేస్తున్న ప్రిన్సిపాల్

ఏవీఎన్‌లో మట్టి వినాయక ప్రతిమల తయారీ

పూర్ణామార్కెట్: మిసెస్ ఏవీఎన్ కళాశాలలో కళాశాలలో మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నగరంలోని వైశాఖి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.అన్నపూర్ణతోపాటు పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమల తయారీని నేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృత్రిమ రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమల్లో జిప్సం, గంధకం, మెగ్నీషియం, తగరం వంటివి ఉపయోగించడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పూజ అనంతరం ప్రతిమలను చెరువులు, నదులు, సముద్ర జలాల్లో నిమజ్జనం చేయడం వలన జలాలు కలుషితమై ప్రజలు, జంతువులు అనారోగ్యానికి గురవుతాయని చెప్పారు. అందరూ మట్టి వినాయక ప్రతిమలను వాడాలని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ రామకృష్ణ, వైశాఖి సంస్థ సభ్యులు జె.రాజేశ్వరి, జి.సుష్మా, రమాదేవి పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత



స్కాలర్‌షిప్ అందజేస్తున్న దృశ్యం

జగదాంబ సెంటర్: విద్యతోనే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని జీవీఎంసి కమిషనర్ హరినారాయణన్ అన్నారు. ఇతిహాద్ ముస్లిం కమ్యునిటీ వెల్ఫేర్ సొసైటీ (ఈఎంసీ) ఆధ్వర్యంలో గురువారం నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. స్థానిక హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. స్కాలర్‌షిప్‌లపై ఆధారపడ్డ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి మరికొందరిని చదివించాలని కోరారు. సెంట్రల్ ఎక్సైజ్ ఐఆర్‌ఎస్ జాయింట్ కమిషనర్ జనబ్ అస్లామ్ హస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ ఈఎంసీ వెల్ఫేర్ సొసైటీ సేవలు కొనియాడారు. అనంతరం ఉపకార వేతనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఎంసీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు హమీద్‌ఖాన్, ఉపాధ్యక్షుడు ఐ.హెచ్.ఫరూఖి, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

నేడు 29వ వార్డులో ప్రజా దర్బార్

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డు అచ్చియ్యమ్మపేట ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమం ఉంటుందని టీడీపీ నాయకుడు బర్రి కోదండం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు విన్నవించుకోవచ్చునని పేర్కొన్నారు.

శ్రావణ శుక్రవారం పూజలకు ఏర్పాట్లు

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలోని వివిధ ఆలయాల్లో శ్రావణమాస మూడవ శుక్రవారం పూజలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. వన్‌టౌన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, కన్యకాపరమేశ్వరి, దుర్గాలమ్మ, పోర్టు వేంకటేశ్వర స్వామి, ఆదిశక్తి నాగదేవి ఆలయాల్లో శ్రావణ మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే పూజలు ప్రారంభం కానున్నాయి. తెల్లవారుజామున ఐదు గంటలకు అమ్మవారికి విశేష పంచామృతాభిషేక సేవ నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి శ్రావణ లక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు ప్రారంభమవుతాయని ఈవో ఎస్.జ్యోతిమాధవి తెలిపారు. శ్రావణ మాస మూడవ శుక్రవారం సందర్భంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు ముత్యాల చీరలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రత్యేక కుంకుమ పూజలు జరగనున్నాయి. పూర్ణామార్కెట్ వద్ద ఉన్న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నట్టు ఈవో భానురాజా తెలిపారు.

అల్లిపురంలో..

అల్లిపురం: శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా అల్లిపురం డీబీకే కాలనీ శ్రీభవానీ శంకర ఆలయం, వైర్‌లెస్‌కాలనీ కోదండరామాలయం, రైల్వే రిజర్వేషన్‌కార్యాలయ సమీపాన ఉన్న కనకదుర్గ ఆలయం, ఎర్నిమాంబ ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

మార్కెట్లు కిటకిట

శ్రావణ మాసం మూడవ శుక్రవారం పూజల నిమిత్తం పూజా సామగ్రి కొనుగోలుకు వినియోగదారులు అధిక సంఖ్యలో రావడంతో మార్కెట్లు కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీగా ఉన్నాయి. అల్లిపురం, రామకృష్ణా కూడలి, దొండపర్తి, నెహ్రూబజారు, రైల్వేన్యూకాలనీ, కంచరపాలెం తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి.

ఆంధ్రజ్యోతి

విశాఖ ఉత్తరం

4

విశాఖ సిటీ । శుక్రవారం 11 ఆగస్టు 2017

అక్కయ్యపాలెం । కంచరపాలెం । సీతమ్మధార । మద్రిపాలెం । రైల్వే న్యూ కాలనీ । సీతంపేట । తాటిచెట్లపాలెం । మురళీనగర్ । మాధవధార



మాధవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్సీ మాధవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

మాధవధార: ఎమ్మెల్సీ మాధవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మాధవదారకు చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రమణ ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నగర కార్యదర్శి వై.వరలక్ష్మి కూడా మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ విశాఖలో ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకు కృషి చేయాలని మాధవ్‌ను కోరినట్టు చెప్పారు.



డ్రైనేజీలపై సిమెంట్‌తో ఫ్లోరింగ్ వేసిన దృశ్యం

ఇష్టానుసారంగా డ్రైనేజీల మూసివేత

అక్కయ్యపాలెం: అక్కయ్యపాలెంలోని వివిధ షాపులు, హోటళ్ల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీలను మూసి సిమెంట్‌తో ఫ్లోరింగ్ వేయడంతో వ్యర్థాలు, మురుగు నీరు ఎటూ వెళ్లకుండా వాటిలోనే నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. దీని వలన దుర్గంధం రావడంతో అటువైపుగా రాకపోకలు సాగించలేపోతున్నామని పేర్కొంటున్నారు. డ్రైనేజీలపై సిమెంట్ పలకలు వేయడం వలన మురుగు నీరు, వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది తొలగించేందుకు కూడా వీలు కుదరడం లేదు. దీంతో డ్రైనేజీలు నిండిపోయి మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోందని పాదచారులు చెబుతున్నారు. అక్కయ్యపాలెం ప్రధానరహదారిలోని అన్ని షాపుల యజమా నులు డ్రైనేజీలపై ఫ్లోరింగ్ వేశారు. అంతేకాకుండా ఆ షాపులకు వచ్చిన వారు రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేయడం వలన మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాదచారులు చెబుతున్నారు. దీనిపై జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిమెంట్‌తో వేసిన ఫ్లోరింగ్ పగలగొట్టి డ్రైనేజీల్లో వ్యర్థాలు, పూడిక తొలగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీలను మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదమని తెలిసినా...ఆగని పయనం



వేసి ఉన్న గేటు కిందనుంచి వెళుతున్న వాహనదారులు

కంచరపాలెం: రైల్వే క్రాసింగ్‌ల వద్ద తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నా వాహనదారులకు కనువిప్పు కలగడం లేదు. ఆగి ఉన్న రైళ్ల కింద నుంచి వెళ్లడం, మూసి ఉన్న గేటు నుంచి వెళ్లడానికి సాహసించి ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రమాదకరమని తెలిసినా ఇటువంటి దుస్సాహసం చేసి ప్రాణాలు కోల్పోతున్నారు. జీవీఎంసీ 43వ వార్డు రామ్మూర్తిపంతులుపేట రైల్వే క్రాసింగ్ గేటు వద్ద గురువారం రైలు వస్తుందని సంబంధిత గేటు కీపర్ గేటు వేశారు. రైలు రావడం కాస్త ఆలస్యం కావడంతో కొంతమంది వాహనదారులు ఇక ఎదురు చూడలేక వేసి ఉన్న గేటు కింద నుంచి తమ ద్విచక్ర వాహనాలను తోసుకుంటూ గేటును దాటేశారు. గేటు కీపర్ ఉన్నా ఇటువంటి దుస్సాహసం చేసే వాహనదారులను నియంత్రించడంలేదు. గతంలో ఈ విధమైన సాహసాలు చేసి చాలామంది ప్రాణాలుకోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అయినా వాహనదారులకు కనువిప్పు కలగకపోవడం గమనార్హం. వాహనదారులు నిర్లక్ష్యం వదలి బాధ్యతగా ప్రవర్తించాలని మూసిఉన్న గేటు నుంచి రాకపోకలు మానివేయాలని పలువురు కోరుతున్నారు.

రహదారిపైనే వాహనాల పార్కింగ్

● పీఅండ్‌టీ కాలనీలో స్థానికుల ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు



పీఅండ్‌టీ కాలనీలో రోడ్డుపైనే పార్క్ చేసిన వాహనాలు

సీతమ్మధార: జీవీఎంసీ 11వ వార్డు పీ అండ్‌టీ కాలనీలో గ్రామీణ వికాస్‌బ్యాంకు ఎదరుగా చాలా మంది వాహనాలను పార్క్ చేసి రోడ్డును అక్రమిస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించడానికి వీలులేకుండా పోతోంది. వాహనాలను మంచినీటి సరఫరా కార్యాలయం గోడ వద్ద పార్క్ చేసి వదిలివేయడంతో ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం కూడా సాగలేదు. ట్రాన్స్‌పోర్టు వాహనాలు, ఆటోలు సుమారు పది వరకు ఇక్కడే నిలిపివేస్తుండడంతో స్థానికులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. తమ వాహనాలు ఎక్కడ పెట్టుకోలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఎవరినైన ప్రశ్నిస్తే వారు గొడవలకు దిగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామల దీపిక దృష్టికి తీసుకువస్తే జీవీఎంసీ కమిషనర్, నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయిన సమస్య పరిష్కారం కాలేదంటూ స్థానికులు వాపోతున్నారు. వాహనాలను అక్కడి నుంచి తొలగిస్తే అటుగా వెళ్లే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని స్థానికులు, వాహదారులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై జీవీఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి పరిష్కారించాలని పలువురు కోరుతున్నారు.

మాస్టర్ ఈకే జీవితం అందరికి ఆదర్శనీయం

జగద్గురు పీఠం భౌగోళిక అధ్యక్షుడు పార్వతీకుమార్



మహిళలకు కుట్టుమెషీన్లు అందజేస్తున్న దృశ్యం

తాటిచెట్లపాలెం: మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య జీవన విధానం మార్గదర్శకం అని జగద్గురు పీఠం భౌగోళిక అధ్యక్షుడు కె.పార్వతీకుమార్ అన్నారు. మాస్టర్ ఈకే జన్మదిన ఉత్సవాల సందర్భంగా తాటిచెట్లపాలెంలో ది వరల్డ్ టీచర్స్ ట్రస్టు హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ ఇంతవరకు 1007 మంది మహిళలకు వృత్తి విద్యలో ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. బాలవికాస్ కేంద్ర చిన్నారులకు 40 మందికి నూతన దుస్తులను, వృత్తి విద్యలో శిక్షణ పొందిన 56 మంది మహిళలకు ధ్రువపత్రాలను, 11 మంది మహిళలకు కుట్టుమెషీన్లను పార్వతీకుమార్ ఆయన సతీమణి కృష్ణకుమారి అందజేశారు. ఉపాధ్యాయులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ మూర్తి, కార్యదర్శి బీఆర్‌కె.రాజు, మహిళా కేంద్రం నిర్వాహకులు బి.ఉషారాణి, బి.నాగమణి పాల్గొన్నారు.

బాలుడికి గాయాలు

తాటిచెట్లపాలెం: స్కూటర్ ఢీకొనడంతో లోకేష్ అనే బాలుడు గాయపడ్డాడు. గురువారం సంజీవయ్యకాలనీ సీసీరోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన లోకేష్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు.

డ్వాక్రా గ్రూపులకు శిక్షణ శిబిరం

తాటిచెట్లపాలెం: డ్వాక్రా గ్రూపులకు తాటిచెట్లపాలెం వెంకటేశ్వర కమ్యూనిటీ హాలులో రెండు రోజులుగా రిసోర్స్ పర్సన్స్ శిక్షణ శిబిరం నిర్వహించారు. గురువారం ముగింపు సమావేశంలో డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి సాధించాలని యూసీడీ ఏపీడీ కోరారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాధవధార: నగరపరిధి 39వ వార్డులోని మాధవధార ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు. అంబేడ్కర్‌నగర్ కాలనీలోని సామాజిక భవనం మరమ్మతులతోపాటు వుడా కాలనీ ఈస్ట్ పార్కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించనున్నట్టు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మాధవధార: ఎన్‌ఎస్‌టీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వాహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ జోన్-2 డీఈ సీతారాంబాబు తెలిపారు. మాధవధార వుడా కాలనీ, అంబేడ్కర్ కాలనీ, గాంధీనగర్, లక్ష్మీనగర్, కుంచుమాంబ దేవాలయ ప్రాంతం, కేఎస్సార్ అపార్ట్‌మెంట్స్, పార్వతినగర్, జాకీర్‌హుసేన్ నగర్, సాయినగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.



రాజశ్రీని అభినందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అలరించిన రాజశ్రీ గాత్ర కచేరి

మురళీనగర్: కప్పరాడ వైభవ వేంకటేశ్వరా స్వామి సన్నిధిలో గురువారం చిన్నారి రాజశ్రీ గాత్ర కచేరి నిర్వహించారు. చిన్నారి రాజశ్రీ అలపించిన అన్నమయ్య కీర్తనలు అలరించాయి. సంగీతం టీచర్ మాధవి కృష్ణ పర్యవేక్షణలో కీబోర్డుపై రాజేష్, తబలాపై ప్రసాద్ సంగీత సహకారం అందించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు శేషస్వామి రాజశ్రీని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు బాలచెన్నయ్య, అప్పారావు, ఉపాధ్యక్షుడు రామచంద్రరాజు, ప్రసాద్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతుల పనులు పరిశీలిస్తున్న డీఈ శేఖర్

యూజీడీకి మరమ్మతులు

అక్కయ్యపాలెం: అబీద్‌నగర్ సాయి బృందావన్ స్కూల్ సమీపంలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి జీవీఎంసీ సిబ్బంది గురువారం మరమ్మతులు చేశారు. ఇరవై రోజుల నుంచి ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ నిండిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై నడవాలంటేనే ఇబ్బందికరంగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు స్పందించి మరమ్మతులు ప్రారంభించారు. యూజీడీ డీఈ శేఖర్, బీజేపీ 32వ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు ఈ పనులను పర్యవేక్షించారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
98482 12243 ikm.krishnamurty@gmail.com

పేదల వెలుగు.. హోమియో గురువు



వైద్యునిగా, బోధకునిగా, రచయితగా, జగద్గురుపీఠం వ్యవస్థాపకునిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యక్తి మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య. హోమియోపతి వైద్యునిగా పేదలకు సేవలందించిన మాస్టర్ ఈకే 92వ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం

నేడు మాస్టర్ ఈకే జయంతి

వేపగుంట : ఎక్కిరాల కృష్ణామాచార్య 1926 ఆగస్టు 11న గుంటూరు జిల్లా బాపట్లలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం గుంటూరులో జరిగింది. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో ఎంఏ, పీహెచ్‌డీ డిగ్రీలను పొందారు. ఇక్కడే ఉపాధ్యాయునిగా పనిచేశారు. తెలుగు, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో గద్యం, పద్య, నాటక, నవల, జ్యోతిష్యం, హోమియో వైద్యం అంశాలపై వందకు పైగా రచనలు చేశారు. వివిధ దేశాల్లో ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. 1984 మార్చి 16న విశాఖపట్నంలో ఆయన మృతి చెందారు.

కుమారుడి కోసం హోమియో వైద్యం..

మాస్టర్ ఈకే రెండో కుమారుడు ఈవీఎం ఆచార్యకు ఆరోగ్యం సరిగా ఉండేది. కాదు. దీంతో ఈకే హోమియో వైద్యానికి సంబంధించిన పుస్తకాలు చదివి తన కుమారుడిని స్వయంగా చికిత్స చేశారు. చుట్టుపక్కల వారికి కూడా తనకు తెలిసిన వైద్యాన్ని ఉచితంగా అందజేశేవారు. అలా మొదలైన ఉచిత హోమియో వైద్యకేంద్రాలు నేడు ప్రపంచ వ్యాప్తంగా 150కు పైగా ఉన్నాయి. నగరంలోని చినముషిడివాడ, అక్కయ్యపాలెం, శ్రీనగర్ ప్రాంతాల్లో మాస్టర్ హోమియో భవన్ కేంద్రాలు ఉన్నాయి. ఈకే కుమారుడు శ్రీనివాస్ చినముషిడివాడలోని కేంద్రం నుంచి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

రచయితగాను గుర్తింపు

హోమియో, ఆయుర్వేద వైద్యం, భాగవతం, శ్రీకృష్ణుని గురించి ఈకే చేసిన రచనలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపుపొందాయి. వీటిలో భాగవత రహస్య ప్రకాశం, పురాణ పురుషుడు, క్రీడామయుడు, ధర్మకాయుడు, పురుషవేదం రచనలు ప్రముఖమైనవి.

నేడు ప్రత్యేక కార్యక్రమాలు

మాస్టర్ ఈకే జయంతి సందర్భంగా మాస్టర్ ఈకే ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 11న అన్నప్రాశనలు, అక్షరాభ్యాసాలు, ఉపనయనాలు నిర్వహిస్తున్నామని సంస్థ చైర్మన్ ఎక్కిరాల అనంతకృష్ణ తెలిపారు. జగద్గురు పీఠం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ అమెరికన్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాధామాధవమ్‌లో మాస్టర్ ఈకే జయంతి సందర్భంగా ఉదయం ప్రార్థన, హోమం, ప్రవచనాలు, సాయంత్రం బీచ్‌రోడ్‌లోని మాస్టర్ ఈకే సుందరవనంలో ప్రార్థన, ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

చలపతి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



పాఠశాలలో జరుగుతున్న వేడుకలు

సబ్బవరం : స్థానిక చలపతి స్కూల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్‌స్వామి మాట్లాడుతూ ఈ నెల 14న కృష్ణాష్టమి సందర్భంగా ముందుగానే పాఠశాలలో వేడుకల నిర్వహించామన్నారు. మన పండుగలు, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

విస్టమ్ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన





తివారిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ స్టీఫెన్, పాల్గొన్న విద్యార్థులు

పెందుర్తి : మండలంలోని పినగాడిలో ఉన్న విస్టమ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత జితేందర్ తివారి సదస్సుకు హాజరయే విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథి జితేందర్ తివారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విస్టం కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంపీపీ మాసవరపు

పరవాడ: ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయపు సమావేశ మందిరంలో లబ్ధిదారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువతను ఆదుకొనేందుకు ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేస్తుందన్నారు. అనంతరం రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపీడీవో కరుణకుమారి ఇంటర్వ్యూలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈవో ప్రసాద్, పంచాయతీ విస్తరణాధికారి వి.హేమసుందరరావు, వాడచీపురపల్లి, ముత్యాలమ్మపాలెం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్లు, సిండికేట్, పరవాడ, లంకెలపాలెం ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

వానొస్తే.. ఆ పాఠశాలలో తంటాలే

● ఆరుబయట తరగతులు నిర్వహణ ● తల్లిదండ్రుల ఆందోళన ● పరిశీలించిన ఎంఈవో



బయట కూర్చొన్న పాత పెందుర్తి పాఠశాల విద్యార్థులు



పరిస్థితిని సమీక్షిస్తున్న ఎంఈవో సాంబశివరావు

పెందుర్తి : వానొస్తే చాలు ఆ పాఠశాలను నీరు ముంచెత్తుతుంది. బడికి వెళ్లేదారి లేక విద్యార్థులు సెలవు పెడుతున్నారు. వర్షాకాలంలో ఆ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తిప్పలు అన్నిఇన్ని కావు ఇదేదో మారుమూల గ్రామంలోని పరిస్థితి కాదు. స్మార్ట్ విశాఖ నగర పరిధి 71వ వార్డులో ఉన్న పాత పెందుర్తిలో ఉన్న జడ్పీ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల దుస్థితి. ఈ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు మొత్తం 500 మంది విద్యార్థులు ఉంటారు. వర్షం కురిసిందంటే చాలు పాఠశాల ప్రధాన ద్వారం నుంచి తరగతి గదులు వరకు నీరు చేరుతుంది. నీటి నిల్వతో చిన్నపాటి చెరువును తలపిస్తుంది. విద్యార్థులు రాకపోకలకు తంటాలు పడుతుంటారు. చాలా మంది బడికి గైర్హాజరవుతున్నారు. పాఠశాల ఆవరణలో కురిసిన వర్షపు నీరు బయటకు పోయేందుకు మార్గం లేకపోవడమే సమస్యకు కారణం. సమస్యను ఉన్నతాధికారులకు చాలాసార్లు వివరించామని స్పందన లేదని ఉపాధ్యాయులు అంటున్నారు.

ఆరుబయట చదువులు

బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తరగతి గదుల్లో నీరు చేరడంతో గురువారం ఉదయం ఆరుబయట తరగతులు నిర్వహించారు. విషయం తెలిసి పలువురు తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆందోళన చేశారు. దీంతో స్థానిక జడ్పీటీసీ సభ్యుడు సూర్యమణి, మండల విద్యాశాఖాధికారి సాంబశివరావు పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, ఆవరణను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథక బియ్యం బస్తాలు తడిసి ఉండడాన్ని గమనించారు. పరిస్థితిని విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని ఎంఈవో చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు శాంతించారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాఠశాల విషయంలో చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పరవాడలో ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



ఆందోళన చేపడుతున్న విద్యార్థులు

పరవాడ: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు నిర్వహించిన విద్యా సంస్థల బంద్ పరవాడ ప్రాంతంలో విజయవంతమయ్యింది. మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లా జంక్షన్ వద్ద గురువారం వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఆందోళన చేపట్టారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి వరహాలు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేయాలని ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 14న రద్దు చేయాలని, ఉపకార వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో విద్యా, వైజ్ఞానిక తరగతులు

పరవాడ: ఈనెల 12, 13 తేదీల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు లంకెలపాలెంలో నిర్వహించనున్న విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ సబ్బవరం ప్రాజెక్టు అధ్యక్షురాలు వివి రమణమ్మ పిలుపునిచ్చారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి 25 ప్రాజెక్టు నుంచి సుమారు 300 మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. విద్యా, వైజ్ఞానిక విషయాలపై శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు. పరవాడ ప్రాంతంలో విద్యా, వైజ్ఞానిక తరగతులను నిర్వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల యూనియన్ ప్రతినిధులు సిహెచ్ దేవి, ఎం.రమనమ్మ, సీహెచ్ పద్మావతి, బి.రమణమ్మ, జి.అన్నలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

● దేవాదాయ శాఖ డీసీ మూర్తి

వన్‌టౌన్: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టర్నర్ చౌల్ట్రీ ఈవో అల్లు జగన్నాథరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్, దేవాదాయ శాఖ ఈవోలు రామాబాయి, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
విశాఖ పశ్చిమ
విశాఖ సిటీ । శుక్రవారం 11 ఆగస్టు 2017
గోపాలపట్నం । ఎన్ఏడీ జంక్షన్ । మర్రిపాలెం । మల్కాపురం । సింధియా । శ్రీహరిపురం

రేషన్ డిపో మంజూరైనా తప్పని కష్టాలు

కొత్త రేషన్ డిపోకు తక్కువ మొత్తంలో సరుకుల పంపిణీ

మూడు నెలలుగా లబ్ధిదారులకు తప్పని అవస్థలు

రెండు నెలల తరువాత చూద్దామంటున్న సివిల్ సప్లయిస్ అధికారులు

అధికారుల తీరుపై లబ్ధిదారుల ఆగ్రహం


నాగేంద్రకాలనీలోని రేషన్ డిపో

గోపాలపట్నం: నగరంలో పెరిగిన రేషన్‌కార్డులకు అనుగుణంగా ఇటీవల కొత్త రేషన్ డిపోలను మంజూరు చేసినా సివిల్ సప్లయిస్ అధికారుల తీరుతో లబ్ధిదారులకు ఇబ్బంది తప్పడం లేదు. 66వ వార్డు కొత్తపాలెంలో మూడునెలల కిందట కొత్త రేషన్ డిపో ప్రారంభించినా సరుకుల లేమితో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. కొత్తపాలెం గ్రామంలో సుమారు 5 దశాబ్ధాల నుంచి ఒకే రేషన్ డిపో ఉండడంతో సుమారు రెండువేలకు పైగా కార్డుదారులు ఈ డిపోలో రేషన్ తీసుకునేందుకు అవస్థలు పడేవారు. ఈక్రమంలో ఇటీవల మంజూరైన రేషన్ డిపోల్లో గ్రామంలోని నాగేంద్రకాలనీలో ఒక డిపో ఏర్పాటు చేశారు. దీంతో తమ కష్టాలు తీరుతాయని స్థానికులు భావించారు. అయితే సివిల్ సప్లయిస్ అధికారుల తీరుతో వీరికి రేషన్ కోసం తిప్పలు తప్పడం లేదు. ప్రతి నెలా సుమారు 25 నుంచి 30 టన్నుల బియ్యం గ్రామంలోని రేషన్‌డిపోలకు పంపిణీ అయ్యేది. రెండునెలల కిందట నాగేంద్రకాలనీలో మంజూరైన రేషన్ డిపోలకు 5 టన్నుల బియ్యం మాత్రమే అధికారులు పంపిణీ చేయడంతో ఈ ప్రాంతంలోని కార్డుదారుల అవసరాలకు ఇది సరిపోవడం లేదు. కార్డులు వందల సంఖ్యలో ఉన్నప్పటికీ కేవలం 5 టన్నుల బియ్యంమాత్రమే పంపిణీ చేయడంతో డిపోను నెల ప్రారంభంలో తెరిస్తే కేవలం ఐదురోజులు గడవక ముందే బియ్యం ఖాళీ అయిపోతున్నాయి. దీంతో లబ్ధిదారులందరూ కొత్తపాలెంలోని రేషన్‌డిపోకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. దీని వలన కొత్త రేషన్‌డిపో ఏర్పాటు చేసినా సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. గతంలో మాదిరిగానే రేషన్ డిపో వద్ద సరుకుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు నెలలుగా ఇదే పరిస్థితితో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై సివిల్ సప్లయిస్ అధి కారులు స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై డిపో డీలర్ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకువెళ్లగా సివిల్ సప్లయిస్ అధికారులు దీనిపై రెండు నెలల తరువాత చర్యలు తీసుకుంటామని చెప్పడంతో అప్పటివరకూ ఇబ్బందులు తప్పదంటూ స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



● ఫుట్‌పాత్‌ల ఆక్రమణ

శ్రీహరిపురం నుంచి సింధియా వరకు రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌ను వ్యాపారులు ఆక్రమించారు. జీవీఎంసీ ఇటీవల ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించి వాటిని విస్తరించి ఆధునీకరించింది. లక్షల రూపాయలు ఖర్చు చేసి పాదచారుల రాకపోకలకు అనువుగా ఫుట్‌పాత్‌ను తీర్చిదిద్దారు. అయితే వ్యాపారులు మళ్లీ దీనిని ఆక్రమించి బడ్డీలు, షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ప్రచార బోర్డులు, ఇలా ఎవరిఇష్టానుసారం వారు ఫుట్‌పాత్‌ను వినియోగించుకుంటున్నారు. దీనిమీదుగా పాదచారులు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. జీవీఎంసీ అధికారులు ఫుట్‌పాత్‌లను ఆధునికీకరించింది వ్యాపారులకోసమా, పాదచారుల కోసమా అన్నది తెలియడంలేదు. జీవీఎంసీ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నాం.

ఎం.మోహన్‌కృష్ణ, శ్రీహరిపురం

సెయింట్ ఆంథోని పాఠశాలలో మీజిల్స్, రూబెల్లా టీకాలు

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఏడీ జంక్షన్‌లోని సెయింట్ ఆంథోని పాఠశాలలో గురువారం విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. జీవీఎంసీ ఏఎన్ఎం మణి పర్యవేక్షణలో సిబ్బంది విద్యార్థులకు ఈ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేయడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతిఒక్కరు తమ ఇంట్లోని చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. సుమారు 250 మంది విద్యార్థులకు ఈ టీకాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీకుమార్, టీడీపీ నాయకుడు బొమ్మిడి రమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎన్ఏడీ జంక్షన్: ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్‌లో మెయిన్‌టెనెన్స్ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. మర్రిపాలెం వుడా లేఅవుట్, జర్నలిస్టు కాలనీ, శాంతినగర్, సంజీవయ్యనగర్, శివనగర్, పాత కరాస, న్యూకరాస, ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

దేవాదాయ శాఖ డీసీ మూర్తి

ఘనంగా టర్నర్ చౌల్ట్రీలో వనం- మనం


మొక్క నాటుతున్న దేవాదాయ శాఖ డీసీ మూర్తి

విశాఖపట్నం: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో దేవతా వృక్షాలైన రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాటిని నాటడంతో పాటు పరిరక్షణ బాధ్యతను ఆలయ సిబ్బంది చూసుకోవాలని సూచించామన్నారు. కార్యక్రమంలో టర్నర్ చౌల్ట్రీ ఈవో అల్లు జగన్నాధరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్, దేవాదాయ శాఖ ఈవోలు రామాబాయి, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గోవింద్‌ను అభినందిస్తున్న మళ్ల విజయప్రసాద్, శ్రీధర్

దుర్గాపురం గ్రామ అధ్యక్షుడిగా డి గోవింద్

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 42వ వార్డు దుర్గాపురం గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన వైసీపీ అభ్యర్థి డి.గోవింద్‌ను మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ అభినందించారు. గురువారం ఉదయం మళ్ల క్యాంపు కార్యాలయంలో ఆయనను గోవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బాకి శ్యామ్‌కుమార్‌రెడ్డి, బొడ్డేటి హేమలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న గేరా హానోక్

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

ఏఐసీసీ అధ్యక్షుడు గేరా హానోక్

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు జయప్రకాష్‌నగర్ యెరుషలేము చర్చిలో గురువారం ఏఐసీసీ (అసోసియేషన్ ఇంటిగ్రిటి క్రిస్టియన్ కౌన్సిల్) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు గేరా హానోక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 25 ప్రకారం ఉన్న మత స్వేచ్ఛను కొందరు మతోన్మాదులు కాలరాసి క్రైస్తవులు, ఇతర మైనార్టీలపై దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతమార్పిడులు చేస్తున్నారనే నేపంతో పాస్టర్లు, క్రైస్తవులపై దాడులు చేస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే అందరూ నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై సమావేశం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆర్చిబిషప్, రాజుబాబు, జాన్ సమర్పణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలుడికి గాయాలు

విశాఖపట్నం: స్కూటర్ ఢీకొనడంతో లోకేష్ అనే బాలుడు గాయపడ్డాడు. గురువారం సంజీవయ్యకాలనీ సీసీరోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన లోకేష్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు.

డ్వాక్రా గ్రూపులకు శిక్షణ శిబిరం



విశాఖపట్నం: డ్వాక్రా గ్రూపులకు తాటిచెట్లపాలెం వెంకటేశ్వర కమ్యూనిటీ హాలులో రెండు రోజులుగా రిసోర్స్ పర్సన్స్ శిక్షణ శిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు సమావేశంలో డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి సాధించాలని యూసీడీ ఏపీడీ ఈ సందర్భంగా కోరారు.

బస్‌షెల్టర్ లేక అవస్థలు

పెదగంట్యాడ: 62వవార్డు దయాళ్‌నగర్ ప్రధాన రహదారిపై బస్ షెల్టర్ లేకపోవడంతో ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నిత్యం పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లేవారు ఈ ప్రాంతంలో అధికంగా ఉన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఐటీఐ వుండడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతానికి వచ్చే బస్సులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడంతో గంటలకొద్దీ బస్ షెల్టర్‌లో వేచి చూడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



రోడ్డుపై వేచి ఉన్న విద్యార్థులు

దేశ ఆర్థిక వ్యవస్థకు పరిశ్రమలు కీలకం

ఆటోనగర్: దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వెన్నెముక వంటివని అలహాబాద్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ వికాశ్ కుమార్ అన్నారు. అలహాబాద్ బ్యాంక్ గాజువాక బ్రాంచ్ ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వాసివా కార్యాలయంలో గురువారం పరిశ్రమల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో ఇండస్ట్రీస్ మొదలుకుని అన్ని రకాల పరిశ్రమలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు అలహాబాద్ బ్యాంకు ముందుంటుంద న్నారు. వాసివా అధ్యక్షుడు కృష్ణ బాలాజీ మాట్లాడుతూ ఎమ్ఎస్ఎమ్ఈ లకు తోడ్పాటు అందించేందుకు అలహా బాద్ బ్యాంకు ముందుకురావడం ఆనందదాయ కమన్నారు. కేంద్ర సూక్ష్మ, చిన్న పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఆటోనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ, ఐలా చైర్మన్ పి.ప్రేమ్‌చంద్, ఎమ్ఎస్ఎమ్ఈ డైరెక్టర్ జీవీఆర్ నాయుడు, వాసివా జనరల్ సెక్రటరీ వినోద్, అలహాబాద్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ బీకె సారంగి, చీఫ్ జనరల్ మేనేజర్ టి.కేశవరావు, రాజేష్, ఎన్.శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జనరల్ మేనేజర్ వికాస్ కుమార్

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



టీకాలు వేస్తున్న దృశ్యం

కూర్మన్నపాలెం: వడ్లపూడి ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో కూర్మన్నపాలెంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో గురు వారం చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ ఎంఆర్ టీకాలను 1228 మంది చిన్నా రులకు వేశామన్నారు. సెప్టెంబరు 8 వరకూ కణితి పీహెచ్‌సీ పరిధిలో 19860 మంది చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను అందించ వలసి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కె.వి.ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెంలో..

అక్కిరెడ్డిపాలెం: విశాఖ డైరీ పాఠశాల, చుక్క వానిపాలెం తదితర ప్రైవేటు పాఠశాలల్లో గురు వారం గాజువాక పీహెచ్‌సీ వైద్యులు అనూరాధ పర్యవేక్షణలో 2316 మంది చిన్నారులకు ఎంఆర్ వాక్సిన్ వేశారు.

విరబూసిన బ్రహ్మకమలాలు



కూర్మన్నపాలెం: వుడా ఫేజ్-1లోని యలమంచిలి శ్రీహరి రావు ఇంటి ప్రాంగ ణంలో బుధవారం అర్ధరాత్రి బ్రహ్మకమలాలు విర బూశాయి. హిమాలయ పర్వతాలలో అరుదుగా పూసే బ్రహ్మకమలాలను ఐదేళ్ల క్రితం బదరీనాథ్ నుంచి తీసుకువచ్చి ఇంటి ఆవరణలో నాటానని శ్రీహరిరావు చెప్పారు. ఆ నోటా, ఈ నోటా ఈ పుష్పాలు పూసిన విషయం తెలియడంతో పరిసర వాసులు అంతా వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

గ్యాస్ సబ్సిడీ కొనసాగించాలి



నిరసన తెలియజేస్తున్న వైసీపీ నేతలు

గాజువాక టౌన్: గ్యాస్ సబ్సిడీని కొనగించాలంటూ వైసీపీ నేతలు గురువారం గాజువాక తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా నిలిపివేయడం అన్యాయమన్నారు. మార్దపూడి పర దేశి, ఎన్నేటి రమణ, రోజారాణి, మస్తానప్ప, రాజాన వెంకటరావు, నర్సింహమూర్తి, పల్లా చినతల్లి, సంపంగి ఈశ్వరరావు, మొల్లి చిన్న, గౌరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని పరిశ్రమలు సీజ్

ఆటోనగర్: తోకాడలో నిబంధనలకు విరుద్ధంగా వర్క్ షాపులు నిర్వహిస్తున్న వారిపై జీవీఎంసీ జోన్-5 అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలోని సుమారు పది పరిశ్రమలను గుర్తించి గురువారం వాటికి నోటీ సులు అంటించడంతోపాటు సీళ్లు వేశారు. కార్యాలయం నుంచి అనుమతులు పొందవలసి ఉన్నా అటువంటి ప్రయత్నం ఏదీ చెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనే కారణంగా పరిశ్రమలను మూయిస్తున్నట్టు సిబ్బంది తెలియజేశారు. కాగా.. పలువురు వర్క్ షాపు యజమా నులకు జీవీఎంసీ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముందస్తు సమాచారం అందించకుండా ఇటువంటి చర్యలు తీసుకోవడం అన్యాయమని, ఇప్పటికిప్పుడు మూసివేస్తే ఇబ్బందులు పడతామని పరిశ్రమల యజమానులు వాపోయారు. వర్తక వాణి జ్యాలు సాగించేందుకు జీవీఎంసీ అనుమతులే ప్రధాన కారణమైతే లైసెన్సులు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం నిర్వహించారు.



పరిశ్రమకు సీజ్ చేస్తున్న దృశ్యం

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

జోనల్ కమిషనర్ సోమన్నారాయణ



వ్యాపారులతో మాట్లాడుతున్న జడ్సీ

గాజువాక టౌన్: ట్రాఫిక్ సమస్యను పరిష్క రించేందుకు కొత్త గాజువాక పెట్రోల్‌బంక్ ప్రధాన రహదారిని జడ్సీ సోమన్నారాయణ గురువారం పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రోడ్డుపై ఉన్న దుకాణాలను తొలగించాలని సూచించారు. తమకు వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని కమిషనర్‌ను వ్యాపారులు కోరారు. దీంతో పక్కనే వున్న జింక్ ప్రాంగణాన్ని పరిశీలించి స్థలం కేటాయించి సదుపాయాలు ఏర్పాటుచేయాలని సిబ్బందికి సూచించారు.

సీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్య సేవలు

అగనంపూడి: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం సత్యారావు సూచించారు. గురువారం స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలతోపాటు ప్రభుత్వం ప్రవే శపెడుతున్న ఆరోగ్య సంక్షేమ పథకాల గురించి వివ రించాలన్నారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ సమస్య లపై వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ బీకే నాయక్‌తో చర్చించారు. ఈకార్యక్రమంలో సూపరింటెం డెంట్ అశోక్‌కుమార్, కమిటీ ప్రతినిధులు డొక్కా రమేశ్, వెంకటరమణ, శంకరమ్మ, వైద్యులు అప్పారావు, భారతి, సౌజన్య యడీసీ సింహాచలం, హెడ్ నర్స్ రత్నం సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలపై చర్చిస్తున్న కమిటీ సభ్యులు

సెన్సార్ బోర్డు సభ్యుడిగా పైడిరాజు



పెదగంట్యాడ: 50వ వార్డు అధ్యక్షుడు గరికిన పైడిరాజు కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈమేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్స్ ఉత్తర్వులు జారీ చేసింది. సహకరించిన ఎంపీ హరిబాబుకు పైడిరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసీ లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్క్రీన్3:** లై

ఏయూలో విద్యార్థి సంఘాల బంద్ ప్రశాంతం





బంద్ సందర్భంగా ర్యాలీలు నిర్వహిస్తున్న వివిధ సంఘాల విద్యార్థులు

ఎంవీపీ కాలనీ: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌లో భాగంగా గురువారం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు విద్యను అప్పజెప్పడం కోసం ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమహాస్టళ్లను మూసివేస్తూ మౌలిక సమస్యలు పరిష్కరించకుండా ఏపీ ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్-2017ను తీసుకువచ్చిందని దీనిని రద్దు చేయాలని బంద్ నిర్వాహకులు డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను రూ.3వేలకు పెంచాలని, సబ్సిడీతో కూడిన విద్యుత్, గ్యాస్, నిత్యావసర సరుకులను హాస్టళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌కు ఆధార్, బయోమెట్రిక్ లింక్‌లను తొలగించాలని కోరారు. విద్యా సంస్థల్లో మంచినీరు, మరుగుదొడ్లు, బోధన, బోధనేతర సిబ్బంది, భవనాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీసీ హాస్టళ్లకు స్వంతభవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌వో, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైందని నిర్వాహక సంస్థలు ప్రకటించాయి.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జీవ ఇంధన సభలో ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్

ఆరిలోవ: పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచే బాధ్యత మన అందరిదని, అప్పుడే మనల్ని మనం రక్షించుకోగలమని ఎమ్మెల్యే పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం సందర్భంగా ఆరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం (స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్)లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో మనం వేస్తున్న అడుగులు మన అస్తిత్వానికి ముప్పుగా మారుతున్నాయని గుర్తించలేకపోతున్నామని అన్నారు. అభివృద్ధి అవసరమే అయినా తద్వారా జరుగుతున్న నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత కూడా మనదే అని చెప్పారు. ఇందుకోసం పర్యావరణ హితమైన చర్యలు మనం తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వారం అవుతామన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, హెచ్‌పీసీఎల్ డీజీఎం పరమేశ్వరరావు, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి శశిభూషణ్, సురేంద్రమోహన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆరిలోవ: విశాలాక్షినగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పి.ఎస్.ఎస్.వి.మూర్తి, విశాలాక్షినగర్ ఏఈ పావని తెలిపారు. విద్యుత్ స్తంభాలకు పెయింటింగ్ పనులు చేపట్టనున్న దృష్ట్యా సరఫరా నిలిపివేయన్నున్నట్లు చెప్పారు. ఈ కారణంగా సంజీవ్ నగర్, ఎస్సీ ఎస్టీ కాలనీలు, శ్రీరాం నగర్, రామాలయం వీధి, పోలీసు బెటాలియన్ ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచాలి

గ్రేటర్ కమిషనర్ హరినారాయణన్ ఆదేశం

ఆశీల్‌మెట్ట: జీవీఎంసీ జోన్-2 పాండురంగాపురం పరిధిలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచాలని జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం పాండురంగాపురం, ఆఫీసర్స్ క్లబ్, క్లబ్ పక్క ఖాళీ స్థలం, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయం పరిధిలోని ఖాళీ స్థలాలను కమిషనర్ పరిశీలించారు. స్మార్ట్‌సిటీలో భాగంగా నగరంలోని అన్ని ప్రాంతాలను సక్రమంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డ్రైయిన్స్ బాగులేని చోట మరమ్మతులు నిర్వహించి మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలని సూచించారు. జీవీఎంసీ ఖాళీ స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి మొక్కల పెంపకం, పార్కుల అభివృద్ధి చేపట్టాలన్నారు.. పాండురంగాపురం పరిధిలోని రహదారులపై వినియోగించని విద్యుత్, టెలిఫోన్ స్తంభాలనుతొలగించాలని ఆదేశించారు. డోబీ కాలనీ వాసుల గృహ సమస్యల గురించి తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని బిఎఫ్ఆర్ రోడ్లను పరిశీలించి అవసరమైన చోట ఫుట్ పాత్‌లకు మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మూడో జోన్ చెందిన సర్క్యూట్ హౌస్ దగ్గరలోని మూడు స్థలాలను పరిశీలించి వివరాలను అందజేయాలని ఏసీపీ అమ్మాజీని ఆదేశించారు. కమిషనర్ వెంట జెడ్సీ నల్లనయ్య, మూడో జోన్ కమిషనర్ వి.చక్రధరరావు, ఈఈ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రోడ్డుపై వేసిన పందిరి తొలగించాలని ఆదేశిస్తున్న కమిషనర్

ఏయూకు అబ్బూరి గోపాలకృష్ణ గ్రంథాలు అందజేత

ఎంవీపీ కాలనీ: ఏయూ రంగస్థల విభాగ పూర్వ ఆచార్యులు, రంగస్థల నటులు, చిత్రకారుడు, రచయిత, పరిశోధకులు స్వర్గీయ అబ్బూరి గోపాలకృష్ణ వ్యక్తిగత గ్రంథాలయానికి చెందిన వెయ్యి పుస్తకాలను ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి గురువారం సాయంత్రం అందచేశారు. అబ్బూరి గోపాలకృష్ణ సతీమణి అబ్బూరి ప్రమీల వర్సిటీ వీసీ జి.నాగేశ్వరరావు సమక్షంలో ఏయూ హెచ్ఆర్‌డీసీ కేంద్రానికి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంచాలకుడు కె.శ్రీరాములు, సహ సంచాలకుడు ఎన్.ఎ.డి.పాల్, ఆచార్య తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలు చూపుతున్న వీసీ తదితరులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఆరిలోవ: మోటారు సైకిల్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో మధురవాడకు చెందిన శ్రీరంగం శేషు (35) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు శేషు తన ద్విచక్రవాహనంపై సింహాచలం వెళ్లి బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో తిరిగి మధురవాడ వస్తున్నాడు. బీఆర్‌టీఎస్ రోడ్డుపై విమ్స్ వైద్యశాల గేటు వద్ద బండి అదుపు తప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శేషు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు క్షతగాత్రుడిని హెల్త్ సిటీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని, చికిత్స జరుగుతోందని ఆరిలోవ పోలీసులు తెలిపారు.

రెండో వార్డులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపులకు రుణమేళా



రుణమేళా దరఖాస్తులు పరిశీలిస్తున్న స్క్రీనింగ్ కమిటీ సభ్యులు

ఆరిలోవ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు ఫైనార్టీలకు రుణ మంజూరు కోసం గురువారం రెండో వార్డుని కల్యాణ మండపంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రేటర్ ఒకటి, రెండు, మూడు వార్డులకు చెందిన వారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు విడతలుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఔత్సాహికులంతా హాజరయ్యారు. స్క్రీనింగ్ కమిటీ, సెలెక్షన్ కమిటీ సమావేశానికి జోనల్ కమిషనర్ సత్యవేణి, యూసీడీ పీడీ శ్రీనివాసరావు, వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లు పాల్గొన్నారు. రుణం కోసం వచ్చిన వారి దరఖాస్తులు పరిశీలించారు. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 31 మంది, బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 84 మంది, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి 31 మంది, మైనార్టీలు 26 మంది హాజరయ్యారు. వీరికి సంబంధించిన ఆధార్, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. అర్హులైన వారికి రుణ మంజూరు ఎప్పుడు జరిగేది త్వరలో తెలియజేస్తామని చెప్పారు.

సెల్ టవర్ ఏర్పాటుపై రగడ

పంజా జంక్షన్‌లో స్థానికుల ఆందోళన

మద్దతు పలికిన టీడీపీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు

పోలీసులు, జీవీఎంసీ అధికారులు నచ్చజెప్పడంతో శాంతించిన ఆందోళనకారులు





వన్‌టౌన్: వన్‌టౌన్ పంజా జంక్షన్ వద్ద సెల్ టవర్ ఏర్పాటు వివాదాస్పదమైంది. ఈ టవర్ ఏర్పాటును స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు, జీవీఎంసీ అధికారులు రంగప్రవేశం చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. వాస్తవానికి సెల్ టవర్‌ను పంజా జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడానికి గత కొన్ని నెలలుగా ప్రముఖ సెల్ కంపెనీ సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ జంక్షన్ సమీపంలో ఉన్న ఒక ఇంటి యజమానితో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో సదరు సంస్థ సిబ్బంది టవర్ ఏర్పాటు చేయడానికి గతంలో పలుమార్లు ప్రయత్నాలు చేశారు. అయితే స్థానికులు అడ్డుపడడంతో వారు వెనుదిరిగారు. కొన్ని రోజులుగా టవర్ ఏర్పాటుకు సంబంధించిన కొన్ని పనులను రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా ఆ సంస్థ ప్రతినిధులు ఇంటి యజమానితో చేయించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో మూడు రోజుల క్రితం స్థానిక టీడీపీ వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి ఆధ్వర్యంలో 150 మంది స్థానికులు సెల్ టవర్ ఏర్పాటుకు వ్యతిరేకంగా సంతకాలు చేసి కలెక్టర్‌కు, జీవీఎంసీ కమిషనర్‌కు అందజేశారు. అలాగే సెల్ టవర్ నిర్మించబోయే భవనం పైఅంతస్తు నిర్మాణానికి ఎటువంటి అనుమతి లేదని, దీనిపై సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఎలా ఇచ్చారో పరిశీలించాలని గోడి నర్సింహాచారి బృందం కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌ను కోరింది. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందించడంతో టవర్ ఏర్పాటుకు బ్రేక్ పడిందని అంతా భావించారు. అయితే తాజాగా గురువారం ఉదయం సెల్ కంపెనీకి చెందిన ప్రతినిధులు టవర్ ఏర్పాటుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు టవర్ ఏర్పాటును అడ్డుకుని ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా వార్డులోని టీడీపీ శ్రేణులు నిలిచాయి. స్థానికులతో కలిసి టవర్ ఏర్పాటును వారు అడ్డుకున్నారు. ఈ క్రమంలో సెల్ టవర్ నిర్వాహకులు, స్థానికుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రెండు గంటల సేపు స్థానికులతో కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు నిరసన ప్రదర్శన చేపట్టారు. నివాస ప్రాంతాల్లో సెల్ టవర్ ఏర్పాటు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వచ్చి ఆందోళకారులకు నచ్చజెప్పడంతో వారు శాంతించారు. స్థానిక నాయకుల ఫిర్యాదు మేరకు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వచ్చి సెల్ టవర్ ఏర్పాటు చేసే భవనాన్ని పరిశీలించారు. అనుమతి లేకుండా భవనాన్ని నిర్మించడమే కాకుండా సెల్ టవర్ ఏర్పాటు చేయిస్తున్న భవన యజమానిపై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరారు.

సెల్ టవర్‌ను అడ్డుకుంటాం



సెల్ టవర్ ఏర్పాటు చేస్తే రేడియేషన్ కారణంగా వచ్చే వ్యాధుల దృష్ట్యా స్థానికులతో కలిసి ఆందోళన చేస్తున్నాం. సెల్ టవర్ ఏర్పాటు చేసే చోట ఆస్పత్రులు, పాఠశాలలు ఉన్నాయి. సెల్ టవర్ ఏర్పాటు చేస్తే ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. వెంటనే సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలి.

- సీహెచ్ వెంకట అప్పారావు, స్థానిక నాయకుడు

మొండిగా వ్యవహరిస్తున్నారు



సెల్ టవర్ ఏర్పాటును గతంలో పలుమార్లు అడ్డుకున్నప్పటికీ ఆ కంపెనీ నిర్వాహకులు మొండిగా వ్యవహరిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా టవర్ ఏర్పాటుకు సంబంధించిన పనులు చేస్తున్నారు. టవర్ నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ తరుణంలో సెల్ టవర్‌ను నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవడం మంచిది.

- శెట్టి ధనరాజ్, స్థానిక నాయకుడు

సెల్ టవర్ ఏర్పాటు చేస్తే ఉద్యమం



మా ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తే సహించేది లేదు. నిర్మాణ పనులు మళ్లీ మొదలుపెడితే అంతా కలిసి ఉద్యమబాట పడతాం. ఇప్పటికే పోర్టు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దీనికి తోడుగా సెల్ టవర్ రేడియేషన్ వల్ల కూడా ఇబ్బంది పడే అవకాశం ఉంది. ప్రజారోగ్యానికి హాని కలిగించే సెల్ టవర్లను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలి.

- కాటికోట రమణమ్మ, స్థానికురాలు

సెల్ టవర్ ఏర్పాటుకు వ్యతిరేకం



ప్రజారోగ్యంపై ప్రభావం చూపే సెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం. గతంలో టౌన్‌హాల్‌లో సెల్ టవర్ ఏర్పాటు చేస్తుండగా అడ్డుకోవడంతో మధ్యలోనే వారు వెనుతిరిగారు. పంజా జంక్షన్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అదనపు అంతస్తుపై సెల్ టవర్ ఏర్పాటుకు అధికారులు ఏ విధంగా అనుమతి ఇస్తారో చూస్తాం. దీనిపై కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశాం.

- గోడి నర్సింహాచారి, టీడీపీ 24వ వార్డు అధ్యక్షుడు

తప్పుదోవ పట్టించారు



సెల్ టవర్ ఏర్పాటుకు సంబంధించి నిర్వాహకులు, ఆ గృహ యజమాని స్థానికులను తప్పుదోవ పట్టించారు. గత కొన్ని నెలలుగా సెల్ టవర్ వేస్తామంటూ నిర్వాహకులు ఇక్కడకు రావడం, మేం వారిని అడ్డుకోవడం మామూలైపోయింది. అయితే సెల్ టవర్‌కు అవసరమైన కొన్ని పనులు భవనం వద్ద చేయించారు. కానీ ఆయా పనులు సెల్ టవర్‌కు సంబంధించినవి కావని మమ్మల్ని తప్పుదోవ పట్టించారు.

- పద్మావతి, స్థానికురాలు

ఎస్సీ హోదా కోరుతూ క్రైస్తవుల పాదయాత్ర

మహారాణిపేట: దళిత క్రైస్తవులను అణిచివేతను అరికట్టి తమకు ఎస్సీ హోదాను కల్పించాలని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనిల్ పాల్ డిమాండ్ చేశారు. తమకు ఎస్సీ హోదా కల్పించాలని, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జీవీఎంసీ నుంచి కలెక్టరేట్ వరకు క్రిస్టియన్ మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో క్రైస్తవులు పాదయాత్ర చేశారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాలకు అనుమతి లేకపోవడంతో వారిని జిల్లా పరిషత్ రోడ్డులోనే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు పరిస్థితిని వారికి వివరించి కలెక్టర్ వద్దకు కొంత మంది నాయకులను అనుమతించడంతో శాంతించారు. కలెక్టర్‌ను అనిల్ పాల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ పాల్ మాట్లాడుతూ దేశంలో క్రైస్తవులు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న క్రైస్తవులు

నీలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



డాబాగార్డెన్స్, ఆగస్టు 10 : దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోని శ్రీనీలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస ప్రత్యేక పూజల్లో భాగంగా గురువారం 500 మంగళసూత్రాలు, గాజుల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాల్లో భాగంగా పసుపు, కుంకుమార్చనలు చేశారు. ఆలయ ఈవో శ్రీహరిరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పురోహితుడు జోగారావు శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎర్నిమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు

జ్ఞానాపురం: దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అ మ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు, విద్యార్థులు

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

మహారాణిపేట: బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మహారాణిపేటలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో జిల్లా పరిషత్ జంక్షన్ కృష్ణమందిర్ సమీపంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో బీజేవైఎం నాయకుడు ఆడారి కిషోర్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, బీజేపీ 20వ వార్డు అధ్యక్షుడు పల్లా చలపతిరావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



శిథిలావస్థకు చేరిన గృహ సముదాయాలు

అస్తవ్యస్తంగా మెట్ల మార్గం

అధ్వానంగా మారిన రహదారి

పొంగిపొర్లుతున్న మురుగునీరు

డ్రైనేజీ నీటితో చెమ్మబారుతున్న గోడలు


దుర్గంధంతో స్థానికుల అవస్థలు



వాంబే కాలనీ సాయినగర్‌లో

సమస్యల తిష్ఠ

మాధవధార: జీవీఎంసీ 39వ వార్డు అంబేడ్కర్ నగర్ వాంబే కాలనీ సాయినగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. 10 ఏళ్ల కిందట వాంబే పథకంలో పేదల కోసం ఇక్కడ గృహ సముదాయాన్ని నిర్మించి దీనికి వాంబే కాలనీ సాయినగర్ అని నామకరణం చేశారు. ఈ గృహాల్లో 85 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గృహాలు కేటాయించిన అనంతరం వీటి నిర్వాహణ, పర్యవేక్షణ బాధ్యతలను అధికారులు గాలి కొదిలేశారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. ఈ గృహ సముదాయం నిర్మించిన 10 పదేళ్లకే ప్రతి చోట గోడలు బీటలిచ్చి శిథిలావస్థకు చేరాయి. అస్తవ్యస్తంగా తయారైన మెట్ల మార్గంలో కనీసం విద్యుత్ దీపాలను కూడా ఏర్పాటు చేయకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శిథిలావస్థలో మెట్ల మార్గం...

నిర్మాణంలో నాణ్యతా ప్రమాణం పాటించకపోవడంతో నిర్మించిన పదేళ్లలోనే గృహ సముదాయంలోని మెట్ల మార్గం పూర్తిగా దెబ్బతిని ఎక్కడానికి, దిగడానికి ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ మార్గంలో వెలుతురు కూడా లేకపోవడంతో పిల్లలతో సహా పెద్దవాళ్లు కూడా ప్రమాదాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలు బీటలిచ్చి పగిలిపోయి ముక్కలుగా కిందకు పడుతున్నాయని, వర్షాకాలంలో ఈ సమస్య తీవ్ర తరం కావడంతో ఎక్కడ తమ నెత్తి మీద పడతాయోనని బయటికి రావాలంటేనే భయం వేస్తోందని కాలనీ వాసులు చెబుతున్నారు. ఉన్న ఒకే ఒక్క రోడ్డు కూడా అస్తవ్యస్థంగా తయారయిందని, ఈ రోడ్డు వల్ల ద్విచక్రవాహన చోదకులు పలు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వీటికి చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైనేజీ నీటితో సహజీవనం

అప్పట్లో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైపులు అస్తవ్యస్థంగా తయారవడమేగాక సెప్టిక్ ట్యాంకులు సైతం నిండిపోయి కాలనీలో ఎక్కడ చూసినా మురుగునీరు పొంగి పొర్లుతోంది. దీంతో కాలనీ అంతా తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. ఇళ్లల్లోని గోడల్లోకి మురుగునీటి చెమ్మ చేరడంతో ఇళ్లల్లో ఉండలేక బయటే కాలం వెళ్లదీస్తున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంత మందికి విన్నవించినా తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఎక్కడ అంటు వ్యాధుల బారిన పడతామోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

మురుగునీటితో సహజీవనం



ఇళ్లల్లోని గోడల్లో మురుగునీరు చెమ్మ చేరడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. ఇళ్లల్లో ఉండలేక బయటే కాలయాపన చేస్తున్నాం. కాలనీలో ఎక్కడ చూసినా మురుగు నీరు పొంగి పొర్లుతోంది. సెప్టిక్‌పైపులు పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇళ్లల్లోని మురుగునీరు పైపులతో ట్యాంకుల్లోకి వెళ్లకుండా కాలనీలో ప్రవహిస్తున్నది. ఈగలు, దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం.

ఎల్.అన్నపూర్ణ గృహిణి

సెప్టిక్ ట్యాంకులు నిండిపోయాయి.



సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి మురుగునీరు పొంగి పొర్లుతోంది. గోడలు బీటలిచ్చి ముక్కలుగా క్రింద పడుతున్నాయి. ఏం జరుగుతుందోనని భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాం. మెట్ల మార్గం పూర్తిగా దెబ్బతింది. అస్తవ్యస్తంగా తయారైన రోడ్డు వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఎంత మందికి విన్నవించుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

బి.వెంకటలక్ష్మి, గృహిణి



స్కేటింగ్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న జెడ్సీ రమణమూర్తి

మురళీనగర్: వైశాఖీ స్పోర్ట్సు పార్కులో గురువారం రాత్రి స్కేటింగ్ పోటీలను జోనల్‌కమిషనర్ ఎస్.రమణమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయంఅన్నారు. ఆటలు పిల్లల్లో నూతన ఉత్తేజంతోపాటు సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయని అన్నారు. ఈ స్కేటింగ్‌పోటీలో 4 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు మొత్తం 75 మంది పోటీపడ్డారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 సహాయవైద్యాధికారి డాక్టర్ మురళీమోహన్‌రావు, పార్కు కార్యదర్శి సనపల వరప్రసాద్, పర్యవేక్షులుగా పెంటకోట రామరాజు, సీతాన సత్యనారాయణ, కూర్మరావు, టీఎన్.రెడ్డి వ్యవహరించారు. పోటీల్లో విజేతలకు ఈనెల 15న బహుమతులు అందజేస్తారు.

నడకపోటీలు రేపు

ఈనెల 12న ఉదయం 6 గంటలకు నడకపోటీలు నిర్వహించనున్నట్టు పార్కు కార్యదర్శి సనపల వరప్రసాద్ తెలిపారు. ఈ పోటీలను వైశాఖీస్పోర్ట్సు పార్కులో ఉదయం 6.30 గంటలకు ప్రారంభించనున్నట్టు చెప్పారు.



స్కేటింగ్ చేస్తున్న విద్యార్థులు

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

విశాఖపట్నం: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం- మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో దేవతా వృక్షాలైన రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాటిని నాటడంతో పాటు పరిరక్షణ బాధ్యతను ఆలయ సిబ్బంది చూసుకోవాలని సూచించామన్నారు. టర్నర్ చౌల్ట్రీ ఈవో అల్లు జగన్నాథరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు బీఆర్‌వీవీ ప్రసాద్ పట్నాయక్, దేవాదాయ శాఖ ఈవోలు రామాబాయి, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న దేవాదాయ శాఖ డీసీ మూర్తి

మహిళలకు ఆటల పోటీలు

తాటిచెట్లపాలెం: స్వాత్రంత్య వేడుకలను పురస్కరించుకొని కైలాసపురం సంతోస్‌నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ తదితర పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి ఆర్‌ఎన్.మాధవి మాట్లాడుతూ మహిళందరూ మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఆటల్లో సైతం మహిళలు తమ సత్తా చాటుతున్నారని అభినందించారు. పోటీలలో పద్మ, నిషా, మాధురి, కిరణ్మయి, విజయ విజేతలుగా నిలిచారు. వీరికి ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని మాధవి తెలిపారు.



మ్యూజికల్ చైర్స్‌లో పాల్గొన్న మహిళలు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

వర్షాభావంతో ఎండుతున్న వరి ఆకు ◆ ఆందోళనలో పెందుర్తి రైతాంగం

అన్నదాత ఆశలు ఆవిరి


ఎండుతున్న వరి ఆకు మడిలో రైతు

పెందుర్తి,ఆగస్ట్;9

రైతు సంక్షేమమే ధ్యేయం అంటూ ప్రజాప్రతినిధులు తమ మాటలతో రైతుల్లో ధైర్యం నింపిన ప్రకృతి కరుణించడం లేదు. చినుకు రాలక, నేల తడవక రైతు ఆందోళనలో ఉన్నాడు. పెందుర్తి మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు హడలిపోతున్నారు. కరువు కోరల్లో చిక్కుకుంటామేమోనన్న భయంతో వణికిపోతున్నారు. ఖరీఫ్ కాలం ఆరంభంలో ప్రకృతి కరుణించి వానలు కురవడంతో రైతులు మడుల్లో విత్తనాలు జల్లారు. కొద్దిరోజులుగా వర్షాలు లేక నేల తడవడం లేదు. దీంతో ఎండిపోతున్న వరి ఆకును చూసి రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలో సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూముల్లో సాగు జరుగుతుంది. వర్షాలు లేకపోవడంతో కొందరు రైతులు ఆయిల్ పంపు సెట్లుతో చెరువులు, బావుల్లోంచి నీరు తోడి చేను తడుపుతున్నారు. కొన్ని గ్రామాల్లో చెరువులు, బావులు ఎండుతుండంతో అక్కడి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ముదపాక, గుర్రమ్మపాలెం, సరిపల్లి, నరవ, ఎస్ఆర్‌పురం, గొరపల్లి, రాంపురం, రాజయ్యపేటలోని పొలాల్లో వరి ఆకు ఎండిపోవడం అధికంగా కనిపిస్తోంది. దీంతో వ్యవసాయా నికి సాయం అందించే నాధుడే లేడని రైతులు విలపిస్తున్నారు. అప్పు చేసి మరీ సాగు మెదలుపెట్టామని ఇప్పుడు కరువు కమ్ముకొస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యూరియా, పొటాష్ పిచికారి చేయాలి



వర్షాభావ పరిస్థితులు, ఎండ తీవ్రతతో వరి నారుమడులు ఆకు ఎండుతుంది. వంద గ్రాముల యూరియా, వంద గ్రాముల పొటాష్ ఒక ట్యాంకు నీటిలో కలిపి నారుమడుల్లో పిచికారి చేస్తే వరి ఆకు నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తుంది.

-ఎం.లీలావతి, వ్యవసాయాధికారి, పెందుర్తి

మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని డిమాండ్


విలేకరులతో మాట్లాడుతున్న కొవిరి అప్పలరాజు

పరవాడ: ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధి మత్స్యకారులకు ఫార్మాసిటీలో ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు డిమాండ్ చేశారు. గతంలో రాంకీ యాజమాన్యం చేసిన ఒప్పందం ప్రకారం 500 మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించి తీరాలన్నారు. పరవాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాంకీ యాజమాన్యం మత్స్యకారులను మోసం చేస్తోందన్నారు. మత్స్యకారుల ఉపాధి విషయమై ప్రభుత్వం కమిటీ వేసిందని, అధికార పార్టీకి చెందిన మత్స్యకార నాయకుడు చెబుతున్నారని వెంటనే ఆ కమిటీని బహిర్గతం చేయాలన్నారు. మత్స్యకారుల ఉపాధి విషయంలో అధికార పార్టీ మోసం చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని మత్స్యకారులందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు అర్జిల్లి అప్పలరాజు, కొవిరి ప్రసాద్, బొంది ముత్యాలు, అర్జిల్లి ఎర్రయ్య పాల్గొన్నారు.

కరాటే విజేతలకు ఎమ్మెల్యే పీలా అభినందన


విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

పెందుర్తి : పెందుర్తి ఆదిత్యనగర్‌లోని యూనిక్ పబ్లిక్ స్కూల్ విద్యారులు ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి వడాకాయ్ పోటీల్లో ప్రతిభ కనపరిచారు. పాఠశాలకు చెందిన శేనాపతి దీప్తి, కె,గ్రీష్మవెంకట్ కుమార్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. దీంతో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం వీరికి లభించింది. ఈమేరకు గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాలొని ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోనేటి.ఆదినారాయణ, ఇన్‌చార్జి వడ్లమాని శాంతాకుమారి, కె.లక్ష్మి, పీఎసీఎస్ డైరెక్టర్ పెంటకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో ఎంఆర్ వ్యాక్సినేషన్


టీకా వేస్తున్న వైద్యాధికారులు

సబ్బవరం : సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల, ఆరిపాక జడ్పీ హైస్కూల్, సూర్యప్రకాష్ పాఠశాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి పదిహేనళ్ల లోపు వయసు ఉన్న వారందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి అన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఈ టీకా ద్వారా మీజెల్స్, రుబెల్లా వంటి వ్యాధులు బారిన పడకుండా ఉండచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్, హైస్కూల్ హెచ్ఎం ఎన్ఎస్ఎన్ మూర్తి, ఎంపీహెచ్‌వో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం


విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శాస్త్రి

సబ్బవరం,రూరల్ : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సంప్రాప్తిస్తుందని మండల ప్రత్యేకాధికారి కేఎస్ శాస్త్రి అన్నారు. మండలంలోని పైడివాడఅగ్రహారంలో గురువారం 'మన గ్రామం-మన విశాఖ'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. గర్భిణులకు ఇస్తున్న ఆహారం గురించి తెలుసుకున్నారు. రూ.40 లక్షలతో అభివృద్ధి చేసిన పెద్ద చెరువును సందర్శించారు. గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పైల రామారావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు అక్కిరెడ్డి రామలక్ష్మి, సర్పంచ్ దాసరి వెంకటరమణ, అక్కిరెడ్డి దుర్గినాయుడు, ఉప సర్పంచ్ బొబ్బరి సత్యారావు, ఎంఈవో నర్సింగరావు, సీడీపీవో శ్రీగౌరీ, ఏవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మొదలుపెట్టి పదేళ్లయ్యింది.. నేటికీ పూర్తికాలేదు

- అంతకాపల్లిలో నిలిచిపోయిన కల్యాణ మండపం పనులు
- శిథిలమవుతున్న నిర్మాణం
- పట్టించుకోని అధికారులు, నేతలు


స్లాబ్ దశలో ఆగిపోయిన కల్యాణ మండపం

సబ్బవరం,రూరల్ : మండలంలోని అంతకాపల్లిలో నిర్మాణం చేపట్టిన కల్యాణ మండపం పనులు నిలిచిపోయాయి. స్లాబ్ వరకూ పనులు నిర్వహించి అనంతరం పనులు ఆపేయడంతో గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2006, జూన్‌లో అప్పటి పరవాడ ఎమ్మెల్యే గండి బాబ్జీ ఈ కల్యాణమండపానికి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.9 లక్షలు మంజూరయ్యాయి. అయినా నేటికి పనులు పూర్తి కాలేదు. సుమారు రెండు వేల మంది జనాభా ఉన్న అంతకాపల్లిలో ఎటువంటి కార్యక్రమం చేసుకుందామన్నా వేదిక లేదు. కల్యాణ మండం అందుబాటులోకి వస్తే అందరికీ ఉపయోగకరమే. అయితే పనులు నిలిచిపోయి పదేళ్ల కావస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. అసంపూర్తి నిర్మాణం వల్ల ఎవ్వరికీ ఉపయోగం లేకపోగా రూ.9 లక్షల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే స్లాబూ బలహీనంగా మారింది. ఇనుప చువ్వలు తుప్పు పట్టిపోయాయి. ఇప్పటికైనా అధికారులు, నేతలు స్పందించి ఈ కల్యాణమండం పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణం పూర్తి చేయాలి



కల్యాణ మండపం నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. గ్రామంలో శుభ కార్యం నిర్వహించుకోవాలంటే ఇబ్బంది పడుతున్నాం. నిర్మాణం పూర్తికాకుండా భవనం శిథిలమవుతుంది. ప్రజాప్రతినిధులు స్పందించాలి.

- గొర్లి అప్పారావు, గ్రామస్థుడు

వైసీపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కార్యకర్తలకు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న అదీప్‌రాజ్

సబ్బవరం : వైసీపీ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. సబ్బవరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్టీ నియమించిన బూత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకలపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈనెల 21న పెందుర్తిలోని శాంతి కల్యాణమండపంలో ప్లీనరీ నిర్వహిస్తున్నామని సభ్యులందరూ హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొటాన రాము, తుంపాల అప్పారావు, వడ్డాది అప్పలరాజు, మళ్లకోటి, వనం అచ్చింనాయుడు, విరోది అప్పలనాయుడు, కొటాన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : లై -10.45; 5.45,

స్క్రీన్ 1 : జయజానకి నాయకా : 1.45; 8.45

స్క్రీన్ 2 : ఫిదా - 10.45; 5.45, 1.45; 8.45

ఆంధ్రజ్యోతి
5
విశాఖ పశ్చిమ
విశాఖ సిటీ • శుక్రవారం 11 ఆగస్టు 2017
గోపాలపట్నం | ఎన్ఏడీ జంక్షన్ | మర్రిపాలెం | మల్కాపురం | సింధియా | శ్రీహరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు
గోపాలపట్నం ట్రాఫిక్: 2760264
లా అండ్ ఆర్డర్: 2520933

శరవేగంగా ఆక్రమణల తొలగింపు

ఉపాధి కోల్పోతున్నామంటూ చిన్న దుకాణదారుల ఆందోళన





మల్కాపురం: జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు మల్కాపురంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోంది. సోమవారం కొన్ని ఆక్రమణలను తొలగించిన జీవీఎంసీ సిబ్బంది గురువారం తిరిగి ప్రకాశ నగర్‌లో ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఈ సందర్భంగా చిన్న చిన్న దుకాణాలను తొలగించడంతో పలువురు ఉపాధిని కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాపురం శాఖా గ్రంథాలయానికి అనుకొని ఉన్న సైకిళ్ల మరమ్మతుల షాపు తొలగించడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాపురంలో ఓ బార్‌ను కూడా తొలగించారు. కాగా ఈ తొలగింపు వలన ఎటువంటి ప్రయోజనం లేదని తొలగింపు పేరుతో తమ ఉపాధిని దూరం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.



ఓ దుకాణంపై కూలిన ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం

నేలకొరిగిన ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం

త్రుటిలో తప్పిన ముప్పు

గోపాలపట్నం: గోపాలపట్నం రైల్వేస్టేషన్ కూడలిలో చాలా కాలం కిందట ఏర్పాటు చేసిన ఓ ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం నేలకొరిగింది. ఈ స్తంభం కింది భాగం పూర్తిగా తుప్పుపట్టిపోవడంతో సమీపంలో ఉన్న ఓ దుకాణంపై స్తంభం కూలిపోయింది. అయితే ఈ స్తంభం రహదారిపై పడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈస్తంభం వద్దే నిత్యం ప్రయాణికులు ఆటోల కోసం వేచి ఉంటారు. ట్రాఫిక్ సిగ్నల్ స్తంభాలు ఏర్పాటు చేసిన ఏళ్ల గడుస్తున్నా వీటిని ఏనాడు వినియోగించిన సందర్భాలు కూడా లేవు. పదిరోజుల కిందటే బంక్ కూడలిలోని ఓ ట్రాఫిక్ సిగ్నల్ స్తంభం కూలిపోయింది. మళ్లీ ఇప్పుడు స్టేషన్ కూడలిలో మరొక స్తంభం కూలిపోవడం చర్చాంశనీయమైంది. స్తంభాల కింది భాగం తుప్పుపట్టినప్పుడూ అవి నేలకొరిగేంతవరకూ అధికారులు ఎటువంటి చర్యలు తీసు కోకుండా ఉండడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. పెద్ద ప్రమాదం సంభవించక ముందే ఇటువంటి విషయాలపై చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైనేజీలపై సిమెంట్ దిమ్మలు ఏర్పాటు

సింధియా: గ్రేటర్ విశాఖ 49వ వార్డు చింతలలోవలో ఇటీవల నిర్మించిన డ్రైనేజీలపై సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సిమెంట్ దిమ్మలను అవసరమైన సమయంలో తీసి పూడికలను తొలగించేవిధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. గతంలో ఈ డ్రైనేజీలో ఎక్కడికక్కడ చెత్త నిండిపోయి ఉండేది. దీనివలన ఇబ్బంది కలుగుతోందని స్థానికులు చేసిన విజ్ఞప్తితో ఈ డ్రైనేజీలపై సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేస్తున్నారు.



శంకుస్థాపన చేస్తున్న శరగడం రాజశేఖర్

43వార్డులో రోడ్లుకు శంకుస్థాపన

ఆర్పీ పేట: జీవీఎంసీ 43వ వార్డు దయానందనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు టీడీపీ వార్డు నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. వార్డు పరిధిలోని దయానంద నగర్ నుంచి గవరకంచరపాలెం రైల్వే గెడ్డ కింద వరకు సీసీ రోడ్డును వేయడానికి పశ్చిమ ఎమ్మెల్యే రూ.15లక్షలు నిధులను మంజూరు చేశారు. దీంతో ఈ పనులను ప్రారంభించినట్లు టీడీపీ వార్డు అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన సమయంలో స్థానికుల విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు ఈఈవేణుగోపాల్,డీఈ కొండలరావు, ఏఈ ఈశ్వర్రావు, టీడీపీ నాయకులు శంకరరావు, ఈశ్వరరావు, కాండ్రేగుల వెంకటరావు పాల్గొన్నారు.

నేడు నగరానికి ఎమ్మెల్యే గణబాబు రాక

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు నంద్యాల నుంచి శుక్రవారం నగరానికి రానున్నారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు 10 రోజులుగా నంద్యాలలోనే ఉన్న గణబాబు శుక్రవారం నగరానికి తిరిగిరానున్నారు. అదేవిధంగా గోపాలపట్నంలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ఈసందర్భంగా ఆయన పట్టాలు పంపిణీ చేయనున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శ్రీహరిపురం: జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్ విద్యుత్ శాఖ అధికారి రాంబాబు తెలిపారు. జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలోకి వచ్చే జనతాకాలనీ, ఇందిరాకాలనీ 1, 2, బర్మాకాలనీ, నెహ్రూనగర్, లేబర్ జంక్షన్, ఎంఐజీ క్వార్టర్స్ గొల్లలపాలెం, ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.

గోపాలపట్నంలో...

గోపాలపట్నం: గోపాలపట్నం 33/11కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతులు నిర్వహణలో భాగంగా ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు శుక్రవారం అంతరాయం కలుగనుంది. ఫీడర్ పరిధిలోని గోపాలపట్నం, శ్రీరామ్‌నగర్, ఆదిత్యా కళాశాల ఏరియా, బుచ్చిరాజుపాలెం, లక్ష్మీనగర్, ఇందిరానగర్, గోపాలపట్నం బీఆర్‌టీఎస్, గోపాలపట్నం మెయిన్ రోడ్, ఎన్ఏడీ జంక్షన్, బాజీ జంక్షన్ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-3 డీఈ పీఎస్ఎస్‌వి.రమణమూర్తి తెలిపారు.

పిల్లలకు విధిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలి

సింహాచలం ఆర్‌హెచ్‌సీ వైద్యుడు మురళీ

గోపాలపట్నం, ఆగస్టు 10: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు విధిగా పిల్లలకు వేయించాలని సింహాచలం ఆర్‌హెచ్‌సీ వైద్యుడు మురళీ పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మీజిల్స్ రుబెల్లా వ్యాధినిరోధక టీకాలు వేశారు. సందర్భంగా డాక్టర్ మురళీ మాట్లాడుతూ మీజిల్స్(తట్టు)వ్యాధి ప్రాణాంతకమై నదని న్యూమోనియా, అతిసారం వంటి సమస్యలతో ఇబ్బందులు పడతారని తెలిపారు. అదేవిధంగా గర్భిణులకు రుబెల్లా సోకితే పుట్టే బిడ్డలకు అంధత్వం, వినికిడిలోపం, బుద్ధిమాంద్యం, పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటువంటి వ్యాధుల బారిన పడకుండా అన్ని వ్యాక్సినేషన్ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్లు వేస్తున్నట్టు తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు విధిగా ఈ వ్యాధినిరోధక టీకాలు వేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రజనీదేవి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పకుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ముఖద్వారం వద్ద వాహనాల పార్కింగ్



ముఖద్వారానికి అడ్డంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, కార్లు

శ్రీహరిపురం: గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న జింక్ ఆంజనేయ స్వామి ఆలయం ముఖద్వారానికి అడ్డంగా దుకాణాలు, కార్లను పార్కింగ్ చేయడం స్థానికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను అడ్డంగా ఉండడంతో ఆలయానికి వచ్చిపోయే భక్తులకు ఇబ్బంది కలుగుతోందని ఆలయం కమిటీ ఛైర్‌పర్సన్ కొత్తపల్లి ప్రభావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆలయ ట్రస్టీలతో సమావేశం నిర్వహించి ముఖద్వారానికి అడ్డంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని మినిట్స్ బుక్‌లో కూడా రాసినట్టు ఆమె తెలిపారు. వాహనాలను అక్కడ పార్క్ చేసిన వ్యక్తులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని వివరించారు.

జగన్ వ్యవహార శైలి ప్రజలకు విసుగుపుట్టిస్తోంది

శ్రీహరిపురం: వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి వ్యవహార శైలి ప్రజలకు విసుగుపుట్టిస్తోందని టీడీపీ అర్బన్ జిల్లా కార్యాలయ కార్యదర్శి శీ రం పైడిరాజు విమర్శించారు. ఆయన గురువారం శ్రీహరిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఎన్నికలలో జగన్ మాట్లాడుతూ తనకు పత్రిక లేదని, టీవీ చానల్ లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా ఆయన రాజకీయ సలహాదారుడు గుజరాత్ రాష్ట్రంలో వేర్వేరు పేర్లతో చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా ఫేస్ బుక్‌లో మేసేజ్‌లు పెట్టించడం చూస్తుంటే జగన్ ఎంతటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడో అర్థమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు ప్రధాన కార్యదర్శి బెర్ర సూర్యప్రకాశ్, వార్డు మాజీ అధ్యక్షుడు వాతాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శీరం పైడిరాజు

ఎక్కడి పనులు అక్కడే!

నిలిచిపోయిన విశ్వేశ్వరాయ నగర్ రహదారి పనులు

భవన యజమానుల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతున్నారని ఆరోపణలు

వేగవంతం చేయాలని వినతి



విశ్వేశ్వరాయనగర్ రహదారిలో తేలిన రాళ్లు

ఆటోనగర్: విశ్వేశ్వరాయనగర్ కాలనీకి చేరుకునే రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుండడంతో కాలనీ వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేసినా ఆ తర్వాత ఏమాత్రం పురోగతి లేకపోవడంపై పెదవి విరుస్తున్నారు. సగరసగం నిర్మాణ పనులు ప్రజలను వెక్కిరిస్తున్నట్టు కనిపిస్తున్నాయి. రోడ్డు నిర్మాణం సగంలో నిలిపివేయడంతో కంకర రాళ్లు తేలి అస్తవ్యస్తంగా మారింది. వృద్ధులు, వికలాంగులు ఈ రోడ్డుపై నడవడానికి అవస్థలు పడుతున్నారు. వాహనదారులకు ఇక్కట్లు తప్పడంలేదు. అలాగే రహదారిని ఆక్రమించి నిలిపివేస్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని కాలనీవాసులు తెలియజేస్తున్నారు. మూడు నెలలుగా పనులు నిలిచిపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. రహదారి విస్తరణకు అడ్డంగా నిలిచిన ఆక్రమణలపై చర్యలు చేపట్టకుండా తాత్సారం చేయడం ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రహరీ గోడలను తొలగించాల్సి వస్తోందని, సంబంధిత భవన యజమానుల ఒత్తిడి మేరకు జాప్యం జరుగుతోందని విశ్వేశ్వరాయకాలనీ వాసులు పేర్కొంటున్నారు. అధికారులు వాస్తవాలను గ్రహించి తక్షణమే రహదారి నిర్మాణం పూర్తి చెయ్యాలని కోరుతున్నారు.



రోడ్డును ఆక్రమించి ఉంచిన వాహనం

ఆరాధన

షిర్డీసాయికి ప్రత్యేక అలంకరణ



ఆటోనగర్: షిర్డీ సాయి ఆలయాలలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆటోనగర్‌లోని దుర్గామల్లికార్జునస్వామి ఆలయంలో అర్చకులు ఇప్పిలి పూర్ణానంద పట్టు జోషి పర్యవేక్షణలో బాబాకు అభిషేకాలు నిర్వహించారు. చట్టివానిపాలెం వైకుంఠ నారాయణ అవతార క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగార్జునాచార్యులు, ఆలయ ధర్మకర్త చట్టిబాబుల పర్యవేక్షణలో సాయిబాబాకు పంచామృత అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో కొణతాల గోపి, తిరుపతిరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడిలో..

అగనంపూడి: షిర్డీసాయి ఆలయంలో గురువారం సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయిబాబాను ప్రత్యేక వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కొయ్య వెంకటరమణారెడ్డి, రామారావు, కె.వి.నరసింహం, గోవిందరావు, శంభుడు పాల్గొన్నారు.

శాతవాహననగర్‌లో..

కూర్మన్నపాలెం: శాతవాహననగర్‌లోని షిర్డీసాయి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రీధర్‌స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, విశేష అలంకరణ నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీ సేవ అనంతరం రొట్టెల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాట్ర గడ్డ దుర్గా ప్రసాద్, మేకా శ్రీనివాసరావు, జగపతిరాజు, కోటా రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సంకటహరచతుర్థి పూజలు

అగనంపూడి: పెదమడక సంపత్ వినాయక ఆలయంలో శుక్రవారం సంకటహరచతుర్థి వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు మెటూరి వెంకటరమణ, విందులు నారాయణరావు, మడగల నర్సింగరావు, మజ్జి శ్రీను తెలిపారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలు, నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

అగనంపూడి: తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిసరాలను పరిశుభంగా వుంచాలని జీవీఎంసీ చీఫ్ మెడికల్ అధికారి హేమంత్ సూచించారు. అగనంపూడి, గల్లావానిపాలెం, శనివాడ, అపార్ట్‌మెంట్ సముదాయాల్లో గురువారం ఆయన పర్యటించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రేనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధుల్లో చెత్త కుప్పలు లేకుండా చూడాలన్నారు. తడి, పోడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని చెప్పారు. అనంతరం సులభ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి పనితీరును శానటరీ సూపర్‌వైజర్లును అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వాహణ పనులపై ఆరా తీశారు. ఆయన వెంట గాజువాక జోనల్ ఏఎంహెచ్‌వో జయరామ్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు, సూపర్‌వైజర్లు నాయుడు, పైడిరాజు, నాగమణి పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న హెల్త్ ఆఫీసర్

13న కృష్ణాష్టమి వేడుకలు

ఉక్కుటౌన్‌షిప్: సంస్కార భారతి, వీహెచ్‌పీ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నామని సంస్కార భారతి ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 13న స్టీల్‌ప్లాంట్ డీఏవీ స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, 14న ఉక్కు జగన్నాథ స్వామి ఆలయంలో చల్లకంబాలు , 15న బాలగోకులం పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు 9949596555, 9701347752 నంబరులో సంప్రదించాలని సూచించారు.

'స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని స్టీల్‌ప్లాంట్ బీఎంఎస్ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో గురువారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. ఉక్కు ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ ఇన్‌చార్జీ వెన్నా శ్రీరామూర్తి, బీఎంఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్.రాధాకృష్ణన్, నాయకులు రాందాస్ నరేంద్ర, జానకీరాం, మల్లికార్జునరావు, శ్రీనివాస్, హరీష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న బీఎంఎస్ నాయకులు

'అధికారుల తీరు సరికాదు'

అగనంపూడి: రెవెన్యూ పరిధి సర్వే నంబర్లు 203, 204, 207 ఉక్కు గ్రీన్‌బెల్టు స్థలాల్లో అక్రమణంగా నిర్మాణం చేపట్టిన షెడ్లకు విద్యుత్ కన్‌క్షన్లు తొలగించాలని ఎస్‌డీసీ గోవిందరాజు ఆదేశించినా ఆర్‌ఈసీఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉక్కు నిర్వాసిత నాయుకులు దాసరి ఈశ్వరరావుతో పాటు పలువురు ఆరోపించారు. కబ్జాదారుల వద్ద లబ్ధిపొంది అధికారులు కనెక్షన్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఆర్‌ఈసీఎస్ అధికారులకు తీరుపై విజిలెన్స్, కో-ఆపరేటివ్ కమిషనర్ దృషికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

తాగునీటిని పరిశీలించిన జోనల్ కమిషనర్

గాజువాక టౌన్: జీవీఎంసీ 62వ వార్డులో జోనల్ కమిషనర్ సోమన్నారాయణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా నేరుగా ప్రజలను కలిసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో నీటిని పరిశీలించారు. పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీలు పరిశీలించారు. అనంతరం జీవీఎంసీ సిబ్బందికి పలు, సలహాలు సూచనలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ వెంట తాగునీటి సిబ్బంది, శానిటరీ సిబ్బంది వున్నారు.



నీటిని పరిశీలిస్తున్న జడ్సీ సోమన్నారాయణ

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: పల్లా

అగనంపూడి: గ్రామాల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పెదమడక, కొండయ్యవలసలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సామాజిక భవనం, సీసీ రోడ్లుకు పల్లా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతిలు కల్పించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. నిరుపేదలంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బలిరెడ్డి నాగేశ్వరరావు, చిత్తా కనకరాజు, నెల్లి శ్రీనివాసరావు, గల్లా రాజు, మామిడి నర్సింగరావు, కర్రి దశేంద్ర, గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, ప్రకాశ్, బంధం అప్పలరాజు, కరణం సత్యారావు, కత్తి ముత్యాలు, బేతా హనుమంతురావు, శీరందాసు చెల్లారావు, కడవల వెంకటరమణ, పలకా అచ్యుత్, డొక్కా రమేశ్, మడగల నర్సింగరావు, సింగిడి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో పరిసరాలను కలుషితం చేయవద్దు

ఉక్కుటౌన్‌షిప్: వ్యర్థాలతో పరిసరాలను కలుషితం చేయకుండా విద్యార్థులు జాగ్రత్తలు వహించాలని స్టీల్‌ప్లాంట్ డీజీఎం ప్రభుదాస్ అన్నారు. విశాఖ విమల విద్యాలయంలో నిర్వహిస్తున్న జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ వారోత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోబెల్, ప్రతినిధులు ప్రకాష్‌రావు, రవిచంద్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలో ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ

అగనంపూడి: ఫార్మాసిటీ పునరావాసకాలనీ ఇ-బోనంగిలో ఆర్‌ఈసీఎస్ సౌజన్యంతో విద్యత్ వినియోగదారులకు ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేశారు. మాజీసర్పంచ్ అట్టా సన్యాసిఅప్పారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి వీటిని అందజేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఈసీఎస్ ప్రతినిధులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.